

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

ఉత్తరాంధ్ర

విశాఖపట్నం, శ్రీకాకుళం, విజయనగరం

శనివారం 20-9-2025 పేజీలు : 27





## విశాఖను అగ్రస్థానంలో నిలపడానికి సమిష్టి కృషి

- కలెక్టర్ల కాన్ఫరెన్స్ విశేషాలను వెల్లడించిన జిల్లా కలెక్టర్
- విశాఖ అభివృద్ధికి సమ్మిళిత రంగాలకు ప్రాధాన్యత

6వ పేజీలో

## వెహికల్ రిటర్న్ మేళా



7వ పేజీలో

- 346 వాహనాల అందజేత
- మేళాల ద్వారా 818 మంది ప్రజలకు లబ్ది
- గత రెండు మేళాలు కంటే ఈసారి ఎక్కువ వాహనాలు అప్పగింత
- మూడో వ వెహికల్ రిటర్న్ మేళా విజయవంతం




## నగరంలో బెంబేలెత్తిస్తున్న

# ఆపరేషన్ లంగ్స్

- శుక్రవారం 529 తొలగించగా, రెండు రోజులకు మొత్తంగా 1053 ఆక్రమణలు తొలగింపులు

2వ పేజీలో

### కౌన్సిల్ తీర్మానం అనుగుణంగా ఫుడ్ కోర్ట్

## ఆక్రమణలు తొలగింపు

**జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్**

2023 వ సంవత్సరంలో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఫుడ్ కోర్ట్ తొలగింపు కొరకు కౌన్సిల్ తీర్మానం జరిగిందని, అలాగే 2025 ఆగస్టు 22 వ తేదీన కూడా కౌన్సిల్ సమావేశంలో అందరి కౌన్సిల్ సభ్యుల అంగీకారంతో కౌన్సిల్ తీర్మానం జరిగిందని కమిషనర్ తెలిపారు.

2వ పేజీలో



6వ పేజీలో

## జోధ్‌పూర్ లో విశాఖనగర మేయర్ బృందం

## ఘనంగా భారతీయ సముద్ర వారోత్సవం




ముంబైలో అక్టోబర్ 27 నుంచి 31వ తేదీ వరకు జరగనున్న భారతీయ సముద్ర వారోత్సవం 2005 ప్రపంచంలోని అతిపెద్ద సముద్ర సమావేశాల్లో ఒకటిగా నిలుస్తుంది.భారతీయ సముద్ర వారోత్సవం 2025 సన్నాహకంగా నగరంలోని ఒక హెూటల్లో జరిగిన వర్క్ షాప్ లో విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు ప్రసంగించారు.

7వ పేజీలో

# నగరంలో బెంబేలెత్తిస్తున్న ఆపరేషన్స్ లంగ్స్

## శుక్రవారం 529 తొలగించగా, రెండు రోజులకు మొత్తంగా 1053 ఆక్రమణలు తొలగింపులు

**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో**

మహా విశాఖ నగరపాలక సంస్థ పరిధిలో ఆపరేషన్ లంగ్స్ వాహనాల రవాణా , ప్రజా సౌకర్యార్థమై ఆక్రమణల తొలగింపు కొనసాగిస్తూ ప్రత్యేక కార్యాచరణ చేపట్టడం జరిగినదని, ఇప్పటికే నగరంలో ఖాళీ స్థలాలు, ప్రభుత్వ స్థలాలు ఆక్రమణకు గురికాకుండా రక్షణ చర్యల దిశగా ఆపరేషన్ లంగ్స్ పనిచేస్తుందని , అలాగే రోడ్లపై ,ఫుట్పాతులపై ఉన్న ఆక్రమణలను అన్ని జోన్లలో గుర్తించి తొలగించి ట్రాఫిక్కు ఇబ్బంది కలగకుండా ,ప్రజల రాకపోకులలకు, రవాణా సౌకర్యం కల్పించడమే లక్ష్యంగా జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్డ్ ఆదేశాల మేరకు ఆపరేషన్ లంగ్స్ విస్తృత కార్యాచరణ కొనసాగిస్తూ నగరంలో ఆపరేషన్స్ లంగ్స్ 2.0 స్పందన ఆధారిత ఆక్రమణలు 529 శుక్రవారం తొలగింపులు జరుగగా, రెండు రోజులకు మొత్తంగా 1053 ఆక్రమణలు తొలగింపులు కార్యక్రమాలు చేపట్టడమైనదని, చీఫ్ సిటీ ప్లానర్ ఎ.ప్రభాకర రావు పత్రికా ప్రకటన ద్వారా శుక్రవారం తెలిపారు .మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ లో ప్రతి సోమవారం నిర్వహిస్తున్న స్పందన కార్యక్రమంలో ప్రజల నుండి వస్తున్న ఫిర్యాదులులో ఎక్కువగా రోడ్లు, పుట్ పాత్ ఆక్రమణలు మరియు రోడ్ల అంచులలో వాహనాలను పార్కింగ్ చేయడం వల్ల రోడ్లు ఇరుకుగా మారడం, తరచుగా, ప్రజల రాకపోకలకు, వాహనాల రవాణాకు ట్రాఫిక్ రద్దీ ఏర్పడుతుందని, ప్రజల ఫిర్యాదులను పరిష్కరించడానికి తక్షణ చర్యలు చేపట్టే ఆవశ్యకత దృష్ట్యా జి.వి.యం.సి లో గల 8 జోన్ల ప్రధాన రహదారులలోని ఉన్న ఆక్రమణలు గుర్తించి వాటిని వెంటనే పోలీసు వారి సహకారము తో తొలగించడం అయినదని సిసిపి తెలిపారు.

**తొలగించిన ఆక్రమణలు జోన్లు వారిగా..**

జోన్ 1 లో వార్డు 1,2 ,3 లలో తగరపువలస మెయిన్ రోడ్డు 40 ఆక్రమణలు ,తగరపువలస మెయిన్ రోడ్డు నుండి భీమిలి రోడ్డు లో 35 ఆక్రమణలు .జోన్ 2 లో 7,8వ వార్డులలో– నేషనల్ హైవే 16 మిథిలాపురి ఉడా రోడ్ నుండి గాంధీ విగ్రహం వరకు 35 ఆక్రమణలు తొలగింపు , 11 ,12, 13 వ వార్డులలో శ్రీకాంత్ నగర్ జంక్షన్ నుండి అంబేద్కర్ జంక్షన్ ,తోటగరువు జంక్షన్ మీదుగా అంబేద్కర్ జంక్షన్ ,తోటగరువు జంక్షన్ మీదుగా పెదగదిలి జంక్షన్ వరకు 51 ఆక్రమణలు .జోన్ – 3 లో వార్డు 27 లో నేషనల్ హైవే 16 అక్కయ్యపాలెం నుండి దొండపర్తి వరకు 49 అలాగే దొండపర్తి నుండి డైమండ్ పార్క్ వరకు 22 ఆక్రమణలు . జోన్ – 4లో వార్డు 32 లో అంబేద్కర్ సర్కిల్ నుండి జైల్ రోడ్డు ఇందిరమ్మ విగ్రహం వరకు 11 ఆక్రమణలుజోన్ – 5 లో వార్డు 48 లో సిఐఎస్ఎఫ్ గేట్ నుండి ఎన్ జి జీవోస్ కాలనీ బస్ స్టాప్ వరకు 3 ఆక్రమణలు, 49 వ వార్డులో ఎన్ జి జీవోస్ కాలనీ బస్ స్టాప్ నుండి అయ్యప్ప నగర్ బస్ స్టాప్ వరకు 45 ఆక్రమణలు, 50వ వార్డులో అయ్యప్ప నగర్ బస్ స్టాప్ నుండి మాధవధార జంక్షన్ వరకు 10 ఆక్రమణలు అలాగే 51 వ వార్డులో మాధవధార జంక్షన్ నుండి మారియట్ హెూటల్ జంక్షన్ వరకు 8 ఆక్రమణలు. జోన్ – 6 లో 65, 66, 67 వార్డులలో పాత గాజువాక ప్రధాన రహదారి నుండి కొత్త గాజువాక ప్రధాన రహదారి వరకు , రాజీవ్ నగర్ మార్గ రెండువైపుల 98 ఆక్రమణలు, 72 ,73, 74, 76 వార్డులలో 130 అడుగుల రోడ్డు, సమతా నగర్ జంక్షన్ నుండి వంటిల్లు జంక్షన్ వరకు 12 ఆక్రమణలు అలాగే 66, 72, 73, 74 వార్డులలో కనితి రోడ్డు, జగ్గు జంక్షన్ నుండి కొత్త గాజువాక జంక్షన్ వరకు 18 ఆక్రమణలు. జోన్ – 7 లో 81 వార్డులో నెహ్రూ చౌక్ నుండి బైపాస్ జంక్షన్ వరకు 52 ఆక్రమణలు .జోన్ 8 లో వార్డు 90,92 వార్డులలో NSTL జంక్షన్ నుండి కుమారి కళ్యాణ మండపం వరకు 25 ఆక్రమణలు, అలాగే గోపాలపట్నం సింహాచలం ద్వారం జంక్షన్ నుండి ఎన్ఏడి జంక్షన్ వరకు 15 ఆక్రమణలు శుక్రవారం తొలగించడమైనదని మొత్తంగా 529 ఆక్రమణలను తొలగించి ప్రజల రాకపోకలకు రవాణా సౌకర్యానికి వీలు కలిగించేలా ట్రాఫిక్ రద్దీని అరికట్టేందుకు ఆపరేషన్ లంగ్స్ విస్తృతమైన కార్యాచరణ అన్ని జోన్లలో కొనసాగిస్తూ చేపట్టిందని సిసిపి తెలిపారు.ఈ ఆక్రమణల తొలిగింపు కార్యక్రమంలో సంబందిత జోనల్ కమీషనర్లు, సహాయ ప్రణాళికాధికారులు, ప్రణాళికా విభాగము సిబ్బంది మరియు సచివాలయ సిబ్బంది పాల్గొనడం వలన ఈ ఆక్రమణల కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం అయినదని ఆయన తెలిపారు.

# కౌన్సిల్ తీర్మానం అనుగుణంగా ఫుడ్ కోర్ట్ ఆక్రమణలు తొలగింపు

## - జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్

**– మేజర్ న్యూస్ సిటీ బ్యూరో:**

కౌన్సిల్ తీర్మానానికి అనుగుణంగా పాత జైల్ రోడ్డు వద్ద ఉన్న ఫుడ్ కోర్ట్ నందు ఆక్రమణలను తొలగించడం జరుగుతుందని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ శుక్రవారం పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ జోన్ 4 పరిధిలో సౌత్ జైల్ రోడ్ సెంట్రల్ పార్క్ ఆనుకొని సర్వీస్ రోడ్డులో ఉన్న ఫుడ్ కోర్ట్ నందు 160 దుకాణాలు అనధికారకంగా ఆక్రమణకు పాల్పడి వ్యాపారాలను నిర్వహిస్తున్నారని వాటిని జీవీఎంసీ అధికారులు శుక్రవారం తొలగించే ప్రక్రియలో 60 దుకాణాలు నిర్వహిస్తున్న వ్యాపారస్తులు స్వచ్ఛందంగా శుక్రవారం 8 గంటల సమయానికి తొలగించుకున్నారని, మిగిలిన దుకాణాలను స్వచ్ఛందంగా తొలగించుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ ఫుడ్ కోర్ట్ విషయమై,2023 వ సంవత్సరంలో మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఫుడ్ కోర్ట్ తొలగింపు కొరకు కౌన్సిల్ తీర్మానం జరిగిందని, అలాగే 2025 ఆగస్టు 22 వ తేదీన కూడా కౌన్సిల్ సమావేశంలో అందరి కౌన్సిల్ సభ్యుల అంగీకారంతో కౌన్సిల్ తీర్మానం జరిగిందని కమిషనర్ తెలిపారు .

సర్వీస్ రోడ్డును ఆక్రమించి వ్యాపారస్తులు జీవీఎంసీ నుండి ఎటువంటి అనుమతులు లేకుండా నిర్వహిస్తున్నారని , అనధికారకంగా ఫుడ్ కోర్ట్ నందు షాపులు నిర్వహించడం ద్వారా జీవీఎంసీ కి ఎటువంటి ఆదాయం సమకూరటం లేదని కమిషనర్ తెలిపారు.ఫుడ్ కోర్టు నిర్వహణపై ఇప్పటికే ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్ )లో ఫుడ్ కోర్ట్ తొలగించాలని అనేక ఫిర్యాదులు జీవీఎంసీకి అందాయని తెలిపారు. ఈ ఫుడ్ కోర్ట్ ఆక్రమణల తొలగింపులో వ్యాపారస్తులు వాళ్ళ వ్యాపారం చేసుకునేందుకు జీవీఎంసీని అర్జీలు సమర్పించుకున్నట్లయితే ...కార్పొరేషన్ యాక్ట్, స్ట్రీట్ వెండింగ్ యాక్ట్, కౌన్సిల్ నియమ నిబంధనలకు అనుగుణంగా వాటిని పరిగణలోనికి తీసుకొని పరిశీలిస్తామని కమిషనర్ పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు.

# జోన్ 8లో సర్వేయర్ మాయాజాలం

**●సర్వే నంబర్లు మార్చి సర్వే రిపోర్ట్ ఇవ్వడంలో దిట్టా**
**●కోట్ల విలువ చేసే భూములు అన్యాక్రాంతం చేయడంలో సర్వేయరే కీలకపాత్ర**



**గోపాలపట్నం సెప్టెంబర్19 మేజర్ న్యూస్ :** మహావిశాఖ నగరపాలక సంస్థ జోనల్ కార్యాలయాలలో టౌన్ ప్లానింగ్ సర్వేయర్ల చేతివాటం చూపిస్తున్నారు కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములు అన్యాక్రాంతం అవడం లో టౌన్ ప్లానింగ్ సర్వేలు కీలక పాత్ర పోషిస్తున్నారు రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమి అని రికార్డులో తెలియపరచినప్పటికిని జిరాయితీ భూములుగా సర్వే నంబర్లు మార్చి సర్వే రిపోర్ట్ లు సమర్పిస్తున్నారు సదరు సర్వేర్లు విలువైన కోట్ల విలువ చేసే ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం చేయడంలో సర్వేలు ముఖ్యపాత్ర పోషిస్తూ కోట్ల రూపాయలను అర్జిస్తూ తన సొంత ఖజానా నింపుకుంటు పనిచేస్తున్న సంస్థకే వెన్నుపోటు పొడుస్తున్నారు టౌన్ ప్లానింగ్లో కొంతమంది అవినీతి అధికారులు కుమ్మక్కై అక్రమ నిర్మాణాలు జరిగేందుకు తోడ్పడుతున్నారు. ఇందులో కీలకంగా టిపివోలు,సర్వేలు కుమ్మక్కు అయ్యి కొంతమంది దళారుల మధ్య వత్తులుగా పెట్టుకుని వాసులకు పాల్పడుతూ అక్రమ సంపాదన ధ్యేయంగా వీరి నిర్వాకం ఉంది విఎల్టి దగ్గర నుండి డ్రాయింగ్ వరకు సర్వే రిపోర్ట్ వరకు కుమారస్వామి వ్యక్తిగతంగా ఒకరిని నియమించుకొని స్వామివారి కార్యాలన్నీ వారే చూసుకుటు కలెక్షన్ తెచ్చి స్వామికి సమర్పించే విధంగా నియమించుకున్నారు ఇప్పటికే లక్ష్మీపురం దేవస్థాన భూముల్లో సర్వే రిపోర్టు మార్చి ఇచ్చిన ఘనత ఈయనకు దక్కుతుంది ఈ మధ్యకాలంలోనే ప్రభుత్వ గె డ్డను 110 దేవస్థానం భూమి గా చూపిస్తూ సర్వాయి రిపోర్ట్ ఇచ్చి లక్షల రూపాయలను వసూలు చేసినట్టు స్థానికులు అంటున్నారు మధ్యకాలంలో పాపయ్య రాజ్యపాలం సర్వే నంబరు 101లో రెవెన్యూ అధికారులు గ్రామ కంఠం గా రికార్డులో చూపిస్తుంటే సర్వేర్ స్వామి జిరాయితీగా ధ్రువేకరిస్తూ సర్వే రిపోర్ట్ ఇచ్చియున్నారు ఈ నిర్మాణానికి టౌన్ ప్లానింగ్ అధికారులు బిపి నెంబర్ 1086/4983/బి/జెడ్8/ఎల్.ఏ.ఎం/2024తో ప్లాన్ అప్రూవల్ చేశారు ఇలా ఒకటి ఏంటి కోకొల్లలుగా సర్వేరు కుమారు స్వామి పై సర్వే రిపోర్టులు మార్చేస్తున్నారు అన్న అభియోగాలు ఉన్నాయి ఈయన గతంలో ఒకసారి సస్పెండ్ అయ్యారు మరలా ఎప్పుడు విలువైన ప్రభుత్వ స్థలాలు కాజేయడంలో అక్రమార్కులకు అందించడంలో సర్వేర్ కీలకంగా మారారని ప్రజల ఆరోపిస్తున్నారు.ఎవరిని అడిగినా జోనల్ కార్యాలయంలో ఎనిమిదిలో బాహాటంగా అందరూ మాట్లాడుతున్న మాట అవినీతి అధికారులు బాబోయ్ వీరి అవినీతి ఆపే నాథుడే లేడా అని గుసగుసలాడుకుంటున్నారు సర్వేరు, టిపివోపై ఎందుకు నిలజ్జగా తప్పుడు సర్వే రిపోర్టులతో ఇన్ని అక్రమ నిర్మాణాలు జరుగుతుంటే ఎందుకు ఉన్నత అధికారులు స్పందించడం లేదు వీరిని ఎవరు వెనకేసుకొస్తున్నారు? ఏ ధైర్యంతో సర్వే రిపోర్టు మారుస్తున్నారు. సర్వే రిపోర్ట్ లో ఆధారంగా ప్లాన్ అప్రూవల్ చేస్తున్న అధికారులు తీరుపై ఉన్నతాధికారులు ఎందుకు క్షమించట్లేదు ఏసీబీ,అధికారులు సైతం ఎందుకు ఈ పరిస్థితులు మార్చే దిశగా అడుగులు వేయటం లేదు సమగ్ర దర్యాప్తు చేసే విజిలెన్స్ వ్యవస్థ ఏమైంది జోనైట్లో ఇప్పటికే అనేకమైన అవినీతి ఆరోపాలతో ఏసీబీ అధికారులు గతంలో దర్యాప్తు చేసి నివేదిక ఇప్పటికి సమర్పించలేదు జోన్8 టౌన్ ప్లానింగ్లో అధికారులు తీరు మారలేదు అవినీతి ప్రోత్సహించే దిశగానే అడుగులు వేస్తున్నారు అక్రమ సంపాదన ధ్యేయంగా వీరు బాధ్యతలు నిర్వహిస్తూ భారీగా అవినీతికి పాల్పడుతున్నారని అభియోగాలు వినిపిస్తూ ఉన్నాయి. ఇప్పటికైనా జీవీఎంసీ కమిషనర్,జిల్లా కలెక్టర్,ఏసీబీ,విజిలెన్స్ ఇన్ఫోసిమెంట్ అధికారులు జోనల్ కార్యాలయం ఎనిమిది పై సమగ్ర దర్యాప్తు జరపంచాలనీ స్థానికులు ఉన్నత అధికారులును ప్రజలు డిమాండ్ చేస్తున్నారు

# ఆరిలోవలో ఆక్రమణలు తొలగింపు

## - చిరు వ్యాపారులు రోడ్డుపై నిరసన



ఆరిలోవ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :ఆరిలోవ ప్రధాన రహదారి పెదగదిలి, ఆరిలోవ ప్రాంతాల్లో శుక్రవారం ఆక్రమణలను జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ ఆదేశాలు మేరకు జోనల్– 2 కమిషనర్ కనకమహాలక్ష్మి , జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులు తో కలిసి రోడ్డు పక్కన వెలసిన చిరు వ్యాపారుల బడ్డీలను తొలగించారు. తొలగించిన స్థానంలో దుకాణాలు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీలక్ష్మిని ఆదేశించారు. పాదచారులకు విశాలమైన రోడ్లను జీవీఎంసీ అభివృద్ధి చేస్తుందని ఫుట్ పాతలపై, రోడ్లపై వ్యాపారస్తులు అక్రమాలకు పాల్పడుతూ ట్రాఫిక్ కు , ప్రజలకు వాహనదారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని, నగర జనాభా పెరుగుదలకు అనుకూలంగా, రహదారుల ప్రజల సౌకర్యార్థం రద్దీ నియంత్రణకు రహదారులు విస్తరణ చేపట్టడం జరుగుతుందని, చాలాచోట్ల ప్రధాన రహదారుల ఆక్రమించి వ్యాపారులు నిర్వహిస్తున్నారని వాటిని తొలగించాలని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు జారీ చేశారు. ఆరిలో ప్రాంతంలో బడ్డీలు తొలగించడంతో చిరు వ్యాపారస్తులు ఒక్కసారిగా ఆందోళన చెందారు. జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మితో వ్యాపారస్తులు మేము ఎక్కడికి వెళ్లాలంటూ.... ఎలా బ్రతకాలంటూ నిలదీశారు. ఎటువంటి ఘటనలు జరగకుండా ఆరిలోవ పోలీసులు అక్కడికి చేరుకొని వ్యాపారస్తులకు సర్ది చెప్పి సానుకూలంగా వ్యవహరించారు.




## అంబేద్కర్ ఆశయ సాధన కోసం
# ఐక్యంగా ముందుకు సాగుదాం

**- మండల ఏ. ఏ. ఎస్ సంఘం పిలుపు**



**దేవరాపల్లి, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:** బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం ఎస్సీ, ఎస్టీ, బీసీలంతా ఐక్యంగా ముందుకు సాగుదామని అంబేద్కర్ ఆశయ సాధన సంఘం మండల కమిటీ పిలుపునిచ్చింది. స్థానిక రైవాడ అతిథి గృహం వద్ద శుక్రవారం మండల కమిటీ అధ్యక్షులు కాటపల్లి అప్పారావు అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సంఘ నాయకులు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ చేయడం వలన కొన్ని ఉపకులాలకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. ముఖ్యంగా మాలలు తీవ్రంగా నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. డీఎస్సీ 2025లో ఎస్సీ యువకులు వందల సంఖ్యలో ఉద్యోగ అవకాశాలు కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని రద్దు చేయాల్సిందేనని ఆ సంఘ నాయకులు డిమాండ్ చేశారు.

రాజ్యాంగ పరిరక్షణకు ప్రతి ఒక్కరు ఉద్యమించాలని కోరారు. విద్యా, వైద్యం రెండు ప్రభుత్వ రంగంలో ఉంటేనే పేదలకు మేలు జరుగుతుందని స్పష్టం చేశారు. వచ్చేనెల నవంబర్ 26న భారత రాజ్యాంగ దినోత్సవం ఘనంగా నిర్వహించేందుకు మండల కమిటీ తీర్మానించింది.

ఈ సమావేశంలో మండల కార్యవర్గ సభ్యులు కార్లి సాయిసుందరరావు, పతివాడ నాగభూషణం, సబ్బవరపు మాలిబాబు, కంచిమాల అప్పారావు, మచ్చా వీర్రాజు, రొప్పల రాజు, బల్లంకి మధుసూధనరావు, తెరపల్లి శ్రీరామ్, పోటేల దేముళ్ళు, కె. అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**: జిల్లా కలెక్టర్ విజయ్ కృష్ణన్**

**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబరు 19, మేజర్ న్యూస్:** ఉద్యోగుల యొక్క వ్యక్తిగత సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరు కార్యాలయ సమావేశ మందిరంలో శుక్రవారం నిర్వహించిన ప్రభుత్వ ఉద్యోగుల ప్రత్యేక గ్రీవెన్స్ లో జిల్లా కలెక్టరు విజయ కృష్ణన్ ఉద్యోగుల నుండి అర్జీలు స్వీకరించారు. ప్రభుత్వ ఉద్యోగుల వ్యక్తిగత సమస్యల పరిస్కారం నిమిత్తం ప్రతి నెల మూడవ శుక్రవారం నిర్వహిస్తున్న గ్రీవెన్స్ కార్యక్రమానికి పలువులు ఉద్యోగులు హాజరై వారి సమస్యలను తెలియజేస్తూ పరిష్కారం నిమిత్తం అర్జీలు అందజేసారు. ప్రతి ఒక్కరి సమస్యను కలెక్టరు అడిగి తెలుసుకున్నారు. న్యాయమైన, పరిష్కరించుటకు అవకాశం గల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సంబంధిత శాఖల అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో 13 మంది ఉద్యోగులు వారి సమస్యలపై అర్జీలు అందజేయగా అందులో రెవిన్యూకు సంబంధించి 11, గృహనిర్మాణశాఖకు సంబంధించి 1, గ్రామీణనీటిసరఫరా శాఖకు సంబంధించి 1 ఉన్నాయి.



ఈ కార్యక్రమంలో కె.ఆర్.సి. స్పెషల్ డిప్యూటీ కలెక్టరు మరియు పి.జి.ఆర్.ఎస్. నోడల్ అదికారి సుబ్బలక్ష్మి, కలెక్టరు కార్యాలయ పరిపాలనాధికారి విజయ్ కుమార్, పిజిఆర్ఎస్ సెల్ సూపరింటెండెంటు సురేష్ నాయుడు పాల్గొన్నారు.

## గొల్లపల్లి ప్రభాకర్ రావు
# ఇంటి స్థలం కబ్జా..



**సబ్బవరం, సెప్టెంబర్ 19, మేజర్సూర్య:** సబ్బవరం మండలం సబ్బవరం గ్రామం సాయి నగర్ కాలనీలో సర్వేనెంబర్ 271 , ప్లాట్ నెంబర్ 70.లో మూడు సెంట్ల స్థలం గొల్లపల్లి ప్రభాకర్ రావు కి ప్రభుత్వం ఇచ్చియున్నది. ఆ స్థలంలో రేకుల షెడ్డు వేసుకొని ఉన్నారు. ఆ ఇంటి స్థలాన్ని కబ్జా చేయాలని కొంతమంది వ్యక్తులు ప్రయత్నించారు. ఆ స్థలాన్ని కబ్జా చేసిన వారు మునంపాక సత్యనారాయణ అతని భార్య మునంపాక రాజ్యలక్ష్మి. వీరిద్దరూ కలిసి నేను కట్టిన గేటుకు తాళం వేసుకొని ఉండగా భార్యాభర్తలు ఇద్దరూ వచ్చి దౌర్జన్యంగా నా తాళం కప్పును పగలగొట్టి వారు నా స్థలాన్ని ఆక్రమించుకొని నా షెడ్డు దగ్గర ఫోటోలు తీసుకున్నారు. నేను ఏపీ హైకోర్టులోwrit petetion నంబర్:24028 of 2025 హై కోర్టులో ఉండగా భార్య భర్తలు ఇద్దరూ నా ఇంటి స్థలాన్ని ఆక్రమించుకున్నారు. వారిద్దరికీ రాజకీయవేత్తలు అండగా నిలబడ్డారు.

# వైసీపీ అధ్యక్షుడిగా మల్ల కనుమ నాయుడు



**మునగపాక, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:** మండలం లో వాడ్రాపల్లి గ్రామంలో వైఎస్ఆర్సిపి కమిటీ మెంబర్ ఎన్నిక సమావేశం సర్పంచ్ నూకరాజు,సీనియర్ నాయకులు పథకం శెట్టి రామజోగి నాయుడుఆధ్వర్యంలో ఏర్పాటు చేయడం జరిగింది ఇందులో గ్రామ శాఖ అధ్యక్షులుగా మల్ల కనుమ నాయుడు, గ్రామ శాఖ ఉప అధ్యక్షులు కర్రీ జోగారావు,మల్ల జోగారావు సెక్రెటరీ, మొల్లేటి రవి గ్రామ యూత్ లీడర్,కోయిలాడ లక్ష్మీనారాయణ యూత్ సెక్రటరీ,బుద్ధ శ్రీను గ్రామ యూత్ ఉప సెక్రటరీ గా నియమించడం జరిగింది అలాగే ఇందులో వైయస్సార్ పార్టీ కార్యకర్తలు కూడా తమ తోడు పాల్గొని రాబోయే ఎన్నికల కోసం గ్రామాల్లో చైతన్యంగా తిరుగుతూ మళ్లీ మన జగన్మోహన్ రెడ్డి గారిని సీఎంగా చేసేందుకు అందరూ కలిసి ఈ యొక్క సాయం చేయాలని గత ప్రభుత్వంలో జగన్ మోహన్ రెడ్డి గారు చేపట్టిన మరెన్నో సేవలను,పథకాలను మరొకసారి గుర్తు చేసి ప్రజల్లోకి తీసుకువెళ్లాలని ప్రజల వద్దకే పాలన అనే తీరు మళ్లీ తీసుకొస్తామని చెప్పి అందరూ కలిసి పని చేస్తారని భావిస్తూ ఈ యొక్క కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.



# నర్సీపట్నంలో ప్రజల వద్దకే కూటమి పాలన

**- వార్డుల్లో దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించిన చింతకాయల విజయ్**

**నర్సీపట్నం, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:** ప్రజల వద్దకే కూటమి పాలన అనే వినూత్న కార్యక్రమానికి రాష్ట్ర టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్ నర్సీపట్నంలో అధికారులు నాయకులతో కలిసి శ్రీకారం చుట్టారు. శుక్రవారం నర్సీపట్నం మున్సిపాలిటీ లోని ఒకటి, రెండు వార్డులలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్య లను స్వయంగా తెలుసుకునేందుకు ఆయా వార్డులలో పర్యటించారు. వార్డు ప్రజలతో ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ప్రజలు చెప్పిన సమస్యలపై అక్కడకక్కడే సంబంధిత అధికారులతో ఫోన్లో సంప్రదించి, పరిష్కారానికి చర్యలు తీసుకున్నారు. ప్రధానంగా పారిశుధ్యం, రోడ్లు, విద్యుత్, దీర్ఘకాలికంగా ఇళ్ల స్థలాల పట్టాలు సమస్యలను ప్రజలు విజయ్ దృష్టికి తీసుకువచ్చారు. అక్కడే ఉన్న తాసిల్దార్ రామారావు కు విషయం తెలియజేసి తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. విద్యుత్ శాఖ సమస్యలపై డీఇ, అప్పారావు. డి ఈ త్రినాధరావు కు దీర్ఘకాలిక ఉన్న విద్యుత్ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని తెలిపారు. మున్సిపాలిటీ శానిటరీ ఇన్స్పెక్టర్ల చిట్టి బాబును రప్పించి ప్రజల సమక్షంలోనే పారిశుద్ధ్య సమస్యల పరిష్కారానికి యుద్ధ ప్రాతిపదిక చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీ చేశారు. ఒకటో వార్డులో నిరుపయోగంగా ఉన్న హాస్టల్ భవనాలను, మద్యం. గంజాయి సేవించడానికి, ఇతర అసాంఘిక కార్యకలాపాల కోసం వినియోగిస్తున్నారని, వీటిని నియంత్రించాలని స్థానికులు విజయ్ దృష్టికి తీసుకువచ్చారు. వెంటనే సర్కిల్ ఇన్స్పెక్టర్ గోవిందరావు తో మాట్లాడి అసాంఘిక కార్యకలాపాలకు వినియోగిస్తున్న వారిపై దృష్టి సారించాలని చెప్పారు. సాంఘిక సంక్షేమ శాఖ అధికారులతో భవనాలు పూర్తిగా శిథిలమైపోయాయని, ఈ భవనాలు వినియోగంలో కూడా లేవని,తొలగిస్తే మంచిదని అధికారులకు సూచించారు. 18 నెలల కాలంలో నర్సీపట్నం పురపాలక సంఘం అభివృద్ధికి 22 కోట్లు స్పీకర్ అయ్యన్నపాత్రుడు తీసుకొచ్చారని. ఇంకా వార్డుల్లో సమస్యలు తెలుపుతున్నారని తక్షణమే సమస్యలు పరిష్కరించాలని మున్సిపల్ అధికారులను కోరారు. ప్రజలు కిందిస్థాయిలో ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలనే, ఉద్దేశంతో తాను ప్రజల వద్దకే ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టానని ఈ సందర్భంగా విజయ్ విలేకరులకు చెప్పారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు ఎన్టీ రామారావు ప్రజల వద్దకే పాలన అని ఆనాడు పెట్టిన కార్యక్రమమే, ఈనాడు తనకు ఈ స్ఫూర్తిని కలిగించిందని అన్నారు. మున్సిపాలిటీలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నామని, అయినప్పటికీ ప్రజల నుంచి కింది స్థాయిలో ఉన్న సమస్యల పరిష్కారానికి సంబంధించి ఫిర్యాదులు వస్తున్నాయని చెప్పారు. ప్రజల వద్దకు ప్రభుత్వం కార్యక్రమం లో చిన్న చిన్న సమస్యలు పరిష్కారం జరుగుతాయని ఆశిస్తున్నాను అన్నారు. అధికార యంత్రాంగాన్ని ప్రజల వద్దకే తీసుకువచ్చి, వారు చెప్పిన సమస్యలను పరిష్కరించడానికి ఈ కార్యక్రమం దోహదపడుతుందని వివరించారు. విజయ్ తో పాటు ఒకటో వార్డు కౌన్సిలర్ మురళి, రావణాపల్లి రిజర్వాయర్ చైర్మన్ రాజేశ్వరరావు కౌన్సిలర్ డబ్బీరు శ్రీకాంత్ టిడిపి నాయకుడు కన్నూరు మోహన్. దుర్గ గుడి మెంబర్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## పశువులకు
# గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు



**రావికమతం, సెప్టెంబర్ 19, మేజర్న్యూస్:** అక్టోబర్ 15 వరకు మండలం లో గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు టీకాలు వేయనున్నామని పశు వైద్య శాఖ అధికారిణి బాల తేజ తెలిపారు. శుక్రవారం ఆర్. కొత్తూరు, కుమాందానిపేట తదితర గ్రామాల్లో పశువులకు గాలి కుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు ఈ వ్యాధి సోకిన పశువులు కు గర్భస్రావం పాలు దిగుబడి తగ్గుదల, లేక దూడల మరణాలు తదితర దుష్పరిణామాలు ఎదురవుతాయని రైతులకు తెలిపారు. ఈ కారణంగా ముందుగానే టీకాలు వేయించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వెటర్నరీ సహాయకులు రావిప్రసాద్ పాల్గొన్నారు.




## అనధికారిక మద్యం పట్టివేత



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** భోగాపురం ఎక్సైజ్ శాఖ పరిధిలో అనధికారిక మద్యం దుకాణాలపై ఎక్సైజ్ శాఖ సిఐ రవికుమార్ పర్యవేక్షణలో దాడులను నిర్వహించారు. దాడుల్లో భాగంగా పూసపాటి రేగ మండలంలోని కొల్లాయి వలస గ్రామంలో అనధికారిక మద్యం దుకాణాన్ని నిర్వహిస్తున్న మహిళను అరెస్టు చేసి పది మద్యం సీసాలను 180 పరిమాణం గల మద్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. ఎవరైనా గొలుసు దుకాణాలను నిర్వహించిన, బహిరంగ ప్రదేశాలలో మద్యాన్ని సేవించినా చర్యలు తీసుకోవడం జరుగుతుందని సిఐ రవికుమార్ హెచ్చరించారు. అనధికారిక మద్యం దుకాణాలు ఎవరైనా నిర్వహిస్తే తమ శాఖకు సమాచారం ఇవ్వవచ్చునన్నారు.

# వైభవంగా శ్రీరామ పట్టాభిషేకం

### – యాగశాలలో ఘనంగా మహా పూర్ణాహుతి – రామతీర్థంలో ముగిసిన పవిత్రోత్సవాలు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** పవిత్ర పుణ్యక్షేత్రం రామతీర్థంలోని శ్రీరామస్వామి వారి ఆలయంలో పవిత్రోత్సవాల్లో భాగంగా శ్రీరామ సామ్రాజ్య పట్టాభిషేకం కార్యక్రమం శుక్రవారం వైభవంగా నిర్వహించారు. ముందుగా స్వామి వారికి ప్రాతఃకాల అర్చన, బాలభోగం అనంతరం పవిత్ర విసర్జన అర్చక స్వాములు జరిపించారు. అలాగే యాగశాలలో గత మూడురోజుల పాటు నిర్వహించిన ప్రాయశ్చిత్త, సుందరకాండ హెూమాలకు పూర్ణాహుతి ఘనంగా చేపట్టారు.

ఉత్సవ మూర్తుల వద్ద కల్యాణోత్సవం జరిపించి, అత్యంత వైభవంగా పట్టాభిషేకం నిర్వహించారు. ఈ కార్యక్రమాలతో గత నాలుగు రోజుల పాటు ఆలయంలో నిర్వహించిన పవిత్రోత్సవాలు ముగిశాయి. ఆలయ ఈఓ శ్రీనివాసరావు ఆధ్వర్యంలో అర్చక స్వాములు సాయి రామాచార్యులు, నరసింహాచార్యులు, కిరణ్ కుమార్ తదితర వైదిక సిబ్బంది కార్యక్రమాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పైడితల్లి అమ్మవారి జాతరకు శరవేగంగా ఏర్పాట్లు

### – మేజర్ న్యూస్ ఇంటర్వ్యూలో కమిషనర్ నల్లనయ్య వెల్లడి



**విజయనగరం కార్పొ రేషన్ సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** ఉత్తరాంధ్ర భక్తుల ఇలవేల్పు విజయ నగరం పైడి తల్లి అమ్మవారి జాతరను విజయ వంతంగా నిర్వహిం చేందుకు అన్ని ఏర్పాట్లు చేస్తున్నామని నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య వెల్లడించారు. జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించేందుకు 89.60 కోట్ల రూపాయలతో వివిధ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టామన్నారు. శుక్రవారం సాయంత్రం మేజర్ న్యూస్ ప్రతినిధికి ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో పైడితల్లి అమ్మవారి జాతరకు సంబందించిన వివరాలను వెల్లడించారు. నగరంలోని ఎనిమిది ప్రధాన రహదారుల ప్యాచ్ వర్కులకు 26.80 లక్షల రూపాయల అంచనా వ్యయంతో పనులు ప్రారంభించామని చెప్పారు. భక్తుల సౌకర్యార్థం 1.85 లక్షల రూపాయలతో మూడు రోజుల పాటు ట్యాంకర్ల ద్వారా మంచినీటి సరఫరా చేస్తామన్నారు. నగరంలో విద్యుత్ వీధిదీపాల నిర్వహణ మెరుగుపరుస్తామని చెప్పారు. ప్రతిరోజు సచివాలయం, మున్సిపల్ సిబ్బంది పర్యవేక్షణలో అన్ని వీధుల్లో వీధిలైట్లు వెలిగేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. సిరిమా తిరిగే ప్రాంతాల్లో రోడ్లకు ఇరువైపులా ఉన్న 11 పాత భవనాలను గుర్తించి భవన యజమానులకు నోటీసులు జారీ చేశామని చెప్పారు. ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా తగు చర్యలు తీసుకుంటా మని తెలిపారు. సిరిమాను తిరిగే సమయంలో భక్తులు విసిరే అరటిపండ్లను, ఇతర పూజా సామాగ్రిని ఎప్పటికప్పుడు తొలగించేందుకు ప్రత్యేకంగా100 పారిశుద్ధ్య కార్మికులను నియమించామని తెలిపారు. 9.70 లక్షల రూపాయల అంచనా వ్యయంతో 117 బయో టాయిలెట్లు పది చోట్ల ఏర్పాటు చేస్తామన్నారు. వీధుల్లో ఎప్పటికప్పుడు చెత్త తొలగించేందుకు 600 మంది పారిశుద్ధ్య కార్మికులను మూడు షిఫ్టుల్లో నియమిస్తామని తెలిపారు. నగరంలో ప్రధాన కూడళ్లలో, నుంచి, ప్రధాన వీధుల్లో 16 లక్షల రూపాయల అంచనా వ్యయంతో అలంకార దీపాలను ఏర్పాటు చేస్తామన్నారు.

## ఉద్రిక్తత మధ్య వైసిపి నిరసన

### పోలీసులకు వైసిపి నాయకులకు మధ్య తోపులాట



**విజయనగరం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ మెడికల్ కాలేజీలను కూటమి సర్కార్ ప్రైవేటీకరణ చేయడానికి నిరసిస్తూ వైఎస్సార్ సీపీ యువజన విభాగం ,విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో విజయనగరం చలోమెడికల్ కాలేజీ పేరిట శుక్రవారం చేపట్టిన నిరసన కార్యక్రమం ఉద్రేక్తతలకు దారి తీసింది. ఈకార్యక్రమానికి అనుమతి లేదంటూ పోలీసులు ఆంక్షలు పెట్టారు. శాంతియుతంగా నిరసన తెలుపుతామని, ఎవరికి ఎటువంటి అటంకం కలగకుండా నిరసన తెలుపుతామని వైఎస్సార్‌సీపీ నేతలు చెప్పారు. అయినప్పటకీ పోలీసులు అంగీకరించలేదు. దీంతో వివిద ప్రాంతాల నుంచి మెడికల్ కాలేజీ వద్దకు వచ్చే వారిని అడ్డుకునే ప్రయత్నాలు చేశారు. వైఎస్సార్‌సీపీ యువజన, విద్యార్థి విభాగాల నేతలు పోలీసుల ఆంక్షలు , అడ్డంకులను నెట్టికుంటూ వైద్య కళాశాల వరకు భారీ ర్యాలీ నిరసన చేపట్టారు. ప్రభుత్వ వైద్య కళాశాలను ప్రైవేటు పరం చేస్తే ఊరుకునేది లేదని నేతలు అంతా స్పష్టం చేసారు. మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలను ప్రారంభించారన్నారు. పేద మధ్యతరగతి విద్యార్థులకు వైద్య విద్యను అందుబాటులో ఉంచే విధంగా మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రారంభిస్తే ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేయడం అన్యాయం అన్నారు ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలను ప్రైవేటుపరం చేసి ఆలోచనను విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో రాజాం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలే రాజేష్, వైఎస్సార్‌సీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షుడు అల్లు అవినాష్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు కరుమజ్జి సాయికుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శులు వర్రి నర్సింహమూర్తి, సంగంరెడ్డి బంగారునాయుడు, రాష్ట్ర కార్యదర్శి కెవి సూర్యనారాయణరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థికపరమైన అంశాలు పరిష్కరించాలి

### – పిఆర్‌టియు రాష్ట్ర అసోసియేట్ ప్రెసిడెంట్ రాంబాబు



**మెరకముడిదాం సెప్టెంబర్19 మేజర్ న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయులకు ఇవ్వాల్సిన ఐఆర్, డిఏ లతో పాటు ఆర్థికపరమైన అన్ని అంశాలను వెంటనే పరిష్కరించాలని రాష్ట్ర పిఆర్టియు అసోసియేట్ ప్రెసిడెంట్ ఆల్తి. రాంబాబు ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. శుక్ర వారం మెరకముడిదాం మండలం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల శాతం వలస, ఉత్తరావల్లి బుదరాయవలస పాఠశాలలను ఆల్తి. రాంబాబు మరియు పి ఆర్ టి యు మెరకముడిదాం మండల సభ్యులు సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెంటనే ఆర్థికపరమైన అంశాలైనటువంటి పాత బకాయిలు మరియు ప్రభుత్వం వచ్చిన వెంటనే అమలు చేస్తామన్న ఐ.ఆర్ ను వెంటనే విడుదల చేయాలని, డిఏ బకాయిలు చెల్లించాలని సంపాదిత సెలవులు నగదు రూపంలో వెంటనే చెల్లించాలని పి ఆర్ సి కమిషన్ వేసి వెంటనే పిఆర్.సి అమలు చేయాలని ఆయన కోరారు. అదేవిధంగా యాప్స్ భారం తొలగించాలని విద్యాశక్తి ప్రోగ్రాం బలవంతంగా ఉపాధ్యాయులుచే చేయించవద్దని ఆయన కోరారు. ఉన్నత పాఠశాలలో నాన్ టీచింగ్ స్టాఫ్ ఇవ్వాలని ప్రతి ఉన్నత పాఠశాలకు డిజిటల్ ఆపరేటర్ని కేటాయించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు మండల యూనిట్ అధ్యక్షులు ఆర్. సింహాద్రి సీనియర్ నాయకులుఆల్తి .శ్రీహరి రావు డి. కృష్ణమూర్తి ఎ. సత్యనారాయణ పాల్గొన్నారు.

## ఆరోగ్యకర జీవితం ఆనందదాయకం



**భోగాపురం, సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో మనిషి ఆరోగ్యం పై ఎక్కువగా శ్రద్ధ తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని డాక్టర్ మనస్వి అన్నారు. శుక్రవారం భోగాపురం మండలంలోని ముంజేరు, కౌలువాడ, చాకివలస తదితర ప్రాంతాల్లో అంగన్వాడి కేంద్రాల్లో వైద్యశాఖ ఐసిడిఎస్ సంయుక్త ఆధ్వర్యంలో ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి మనిషి నేడు ఊబకాయంతో బాధపడుతున్నారని వారికి తగిన పౌష్టికాహారం అందడంతో పాటు నిత్యము వ్యాయామం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్ హెచ్ పి అర్చన, ఏఎన్ఎం నాగమ్మ తుడెం, పెద్దకవులువాడ కార్యకర్తలు డి నారాయణమ్మ, జి వెంకట గౌరీ పాల్గొన్నారు.

## గ్రామాల్లో పారిశుధ్యం నిర్వహణ పట్ల నిర్లక్ష్యం వద్దు : జెడ్పిటీసి



**చీపురుపల్లి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలపట్ల నిర్లక్ష్యం వద్దని జెడ్పిటీసి వలిరెడ్డి శిరీష అన్నారు. మండల పరిషత్ ఆవరణలోని జడ్పీటీసీ కార్యాలయంలో ఎంపీడీఓ సురేష్, మండలంలోని సచివాలయాలు, గ్రామపంచాయతీల కార్యదర్శులతో సమీక్ష సమావేశం శుక్రవారం నిర్వహించారు. ప్రతి పంచాయతీ లో పారిశుధ్య నిర్వహణ విషయంలో కార్యదర్శులు శ్రద్ధ వహించాలని, గ్రామాలు బాగుంటే పనిచేసిన వారికి మంచి పేరు వస్తుందన్నారు. గ్రామాల్లో త్రాగునీరు, పారిశుధ్య నిర్వహణ మీద ప్రత్యేక దృష్టి పెట్టాలని తెలిపారు. గ్రామాల్లో స్కూల్స్ లో వుండే హ్యాండ్ బోర్ నుంచి వృధాగా వాడుక నీరు రోడ్డు మీదకి వచ్చి నిల్వ ఉంటుందని దానివలన దోమలు పెరుగుతాయని దానికి పరిష్కారంగా బోర్ రీఛార్జ్ పిట్ లు ఏర్పాటు చెయ్యాలని ఎంపీడీఓ కి తెలియజేసారు. కార్యక్రమంలో జిల్లా వైసీపీ ప్రచార విభాగం అధ్యక్షులు వలిరెడ్డి శ్రీనివాసనాయుడు, రేవల్ల సత్తిబాబు, గవిడి సురేష్, ప్రభాత్ పాల్గొన్నారు.

# ఎన్.టి.ఆర్ మున్సిపల్ హైస్కూల్‌ను దత్తత తీసుకున్న కేంద్ర మంత్రి

**- సుదీర్ఘ చరిత్ర గల ఎన్టీఆర్ మున్సిపల్ స్కూల్ ఆకస్మిక సందర్శన**

**- విద్యార్థులతో ముఖాముఖి, వారి సమస్యలు అడిగి తెలుసుకున్న కేంద్ర మంత్రి.**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగరంలోని ఎన్టీఆర్ మున్సిపల్ హైస్కూల్ ను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు శుక్రవారం నాడు సందర్శించారు. వాస్తవానికి పాఠశాల పరిధిలో ఎంపీ లాడ్స్ నిధులతో నిర్మాణ దశలో ఉన్న తిలక్ హాల్ పనులను ఆయన పరిశీలించారు. ఎంపీ లాడ్స్ నుండి యాభై లక్షలకు నిధుల కేటాయింపు తో ఈ ఆడిటోరియం నిర్మాణం చేస్తున్నారు. మిగిలిన అవసరమైన నిధులను కూడా సమకూర్చుకుని త్వరలోనే దానిని ప్రారంభిస్తామని రామ్మోహన్ నాయుడు ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన రామ్మోహన్ నాయుడు.. విద్యార్థులతో ముఖాముఖి అయ్యారు. వారి సమస్యలు ఏమిటి ఉన్నాయో వారినే అడిగి తెలుసుకున్నారు. తర్వాత వాటి పరిష్కారానికి స్థానిక అధికారులకు ఆదేశాలు అందించారు. విద్యా శాఖ మంత్రి నారా లోకేష్ ఆధ్వర్యంలో రాష్ట్రంలో విద్యా వ్యవస్థ మరింత ఉన్నతంగా నడుస్తోందని, యూనిఫామ్, బ్యాగ్, మధ్యాహ్న భోజన పథకం, భవనాలు.. ఇలా అన్నింటిలో నారా లోకేష్ మార్క్ చూపిస్తున్నారని కితాబిచ్చారు. ఓ వైపు విద్యార్థులతో మాట్లాడుతున్న సందర్భంలోనే.. సుదీర్ఘమైన పాఠశాల చరిత్రను తెలుసుకున్న కేంద్ర మంత్రి.. తాను ఈ పాఠశాలను దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు హర్షం



వ్యక్తం చేశారు. టాయిలెట్స్, సైన్స్ ల్యాబ్, గ్రౌండ్ తదితర సమస్యలను పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. విద్యార్థులతో కలసి కూర్చుని వారి పుస్తకాలను పరిశీలించారు. అద్భుతమైన ఫలితాలు కనబరుస్తున్న విద్యార్థులను అభినందించారు. ఎన్టీఆర్ మున్సిపల్ స్కూల్ లో చదివిన వారు దేశ, విదేశాల్లో ప్రస్తుతం ఉన్నారని, అంతటి ఘన చరిత్ర ఉన్న పాఠశాల అభివృద్ధి కోసం తనవంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఇక్కడి విద్యార్థులు పాఠశాల చరిత్రను తిరగరాసే రీతిలో ఉత్తమ ఫలితాలు కనబరచాలని పిలుపునిచ్చారు. స్వచ్ఛంద్ర ఉద్యమ స్ఫూర్తి తో ప్లాస్టిక్ ఫ్రీ స్కూల్స్ కోసం అందరూ సహకరించాలని కోరారు. దానికి సంబంధించిన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




## ఉల్లాస్ అక్షర ఆంధ్రపై శిక్షణలు



**సారవకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండల సమావేశ భవనంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన ఉల్లాసర ఆంధ్ర శిక్షణ కార్యక్రమం ఎంఈఓ ఎంవి రమణ అధ్యక్షతన ప్రారంభించారు వీటి ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం అన్నారు శ్రీకాకుళం జిల్లాలో 11,20700 మంది పెద్దవారు నిరక్షరాస్యులుగా ఉన్నారని వీరి కోసం గ్రామాల్లో11207 మంది విద్యా వాలంటీర్లను నియమించినట్లు 100 రోజుల్లో అక్షర జ్ఞానవిద్యాభ్యాసం నేర్పించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కే భూలక్ష్మి ఏపీవో నారాయణరావు ఏపిఎం శ్రీనివాస్ బాబా శిక్షణ డిఆర్పిలు బి గణేష్ జి చంద్రమోహన్రావు ఉపాధ్యాయులు విద్య వలంటీర్లు పాల్గొన్నారు ఈ శిక్షణ బ్యాచ్లవారీగా రెండు రోజులు ఉంటుందన్నారు.

## పర్యావరణ సమతుల్యతకు మొక్కలను నాటాలి

**ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వెంకటలక్ష్మి**



**పలాస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** పర్యావరణ సమతుల్యతకు ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలి అని పలాస ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జె వెంకటలక్ష్మి కోరారు. శుక్రవారం డిగ్రీ కళాశాలలో నిర్వహించిన స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా విద్యార్థుల ద్వారా ఉద్యానవన మొక్కల ప్రదర్శన మరియు ఎరువుల తయారీపై అవగాహన కల్పించారు.విద్యార్థులకు ఉద్యానవన మొక్కల విశిష్టతను వాటి పెంపకాన్ని ప్రోత్సహించడం లక్ష్యంగా ప్రత్యేక కార్యక్రమం ఎన్.ఎస్.ఎస్. ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ పి.మధు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.విద్యార్థులు వివిధ రకాల ఉద్యానవన మొక్కలను సేకరించి,వాటిని కళాశాల ఆవరణలో ప్రదర్శించారు.మొక్కల పెంపకం,వాటి లాభాలు,పర్యావరణంపై వాటి ప్రభావం వంటి విషయాలపై విద్యార్థులకు అవగాహన కలిగించారు.ఇళ్లలోని వ్యర్థ పదార్థాలతో ఎరువులు ఎలా తయారు చేయాలో విద్యార్థులకు కళాశాల ప్రాంగణంలో ప్రత్యక్షంగా చూపించారు.స్వయంగా ఎరువులను తయారు చేసి,కళాశాల ఆవరణంలోని మొక్కలకు దాన్ని ఉపయోగించారు.అలాగే పర్యావరణ పరిరక్షణలో ప్రతి ఒక్కరి పాత్రను వివరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ ఎల్ గణపతి,ఐక్యూఏసి కోఆర్డినేటర్ పి వెంకటరమణ, సైన్స్ విభాగ అధ్యక్షులు ఎన్ శ్రీనివాస్ పట్నాయక్ , లైబ్రేరియన్ బి నరసింహులు,అధ్యాపకేతర సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారానికి ఐక్యతతో ఉద్యమించాలి

**- సిఐటియు జిల్లా నాయకులు ఆర్. సురేష్ బాబు..**



**నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట ప్రభుత్వ ఏరియా హాస్పిటల్లో పనిచేస్తున్న థర్డ్ పార్టీ కాంట్రాక్టు ఉద్యోగులు సిఐటియు నాయకత్వంలో ఎ.పి స్టేట్ గవర్నమెంట్ కాంట్రాక్టు ఔట్ సోర్స్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ లో చేరారు. ఫెడరేషన్ జిల్లా అధ్యక్షులు ఆర్. సురేష్ బాబు, శ్రీకాకుళం జిజిహెచ్ కాంట్రాక్టు, ఔట్ సోర్స్%ు%5 వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు మామిడి సూర్యనారాయణ, కార్యదర్శి జె వి రమణ ఆధ్వర్యంలో నరసన్నపేట హాస్పిటల్లో పనిచేస్తున్న 30 మంది సెక్యూరిటీ, శానిటేషన్ వర్కర్లు సిఐటియు సంఘంలో చేరారు. తమకు ప్రభుత్వ జి.ఓలు అమలు కావటం లేదని వర్కర్లు ఆవేదన వ్యక్తం చేసారు. అనేక సంవత్సరాలుగా పని చేస్తున్నా కాంట్రాక్టర్లు చేస్తున్న దోపిడీని అధికారులు అడ్డుకోలేక పోతున్నారని తెలిపారు. సిఐటియు జిల్లా నాయకులు ఆర్. సురేష్ బాబు మాట్లాడుతూ వర్కర్ల సమస్యలు పరిష్కారం కావాలంటే ఐక్యతతో ఉద్యమించటం మినహా మరో మార్గం లేదని తెలిపారు. సిఐటియు, కాంట్రాక్టు ఎంప్లాయిస్ ఫెడరేషన్ కార్మికుల సమస్యలు పరిష్కారం అయ్యే వరకూ వారి పోరాటానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు.

## పంచాయతీ దుకాణాల బహిరంగ వేలం



**టెక్కలి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** టెక్కలిలోని పాత బస్ స్టాండ్, పంచాయతీ కార్యాలయం ఆవరణ, చిన్నబజారు ప్రాంతాల్లోని పంచాయతీ దుకాణాల బహిరంగ వేలం శుక్రవారం జరిగింది. స్థానిక పంచాయతీ కార్యాలయం ఆవరణలో డిఎల్ పి ఓ ఐ.వి.రమణ పర్యవేక్షించారు. డిప్యూటీ ఎంపీడీవో సింహాద్రి ఆధ్వర్యంలో పంచాయతీ అధికారులు దుకాణాల వేలం నిర్వహించారు.పలువురు పాల్గొని దుకాణాలు దక్కించుకున్నారు. ఈఓ శ్రీనివాసరావు సిబ్బంది పాల్గొన్నారు.

## గుర్తుతెలియని వ్యక్తి మృతి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** మండలంలోని హరిశ్చంద్రపురం రైల్వే స్టేషన్‌లో శుక్రవారం గుర్తుతెలియని వ్యక్తి రైలు ప్రమాధంలో మృతి చెందాడు. మృతుని వయస్సు 50 సంవత్సరాలు ఉంటుందని, ఎడమ కాలు పాదంకి బ్యాండేజ్ కట్టు ఉందని, చేతి కర్ర, మెడలో తాయత్తు ఉన్నాయని, తెలుపు మరియు నీలం రంగు గడులు కలిగిన తువ్వాలు, నలుపు తెలుపు గీతలు కలిగిన లుంగి, తెలుపు రంగు బాధి ధరించి ఉన్నాడని పలాస జిఆర్‌పి ఎం. సోమేశ్వరరావు తెలిపారు. మృతదేహం వివరాలు తెలిస్తే 9492250069 నెంబర్‌కు సంప్రదించాలని ఆయన సూచించారు.

## గట్కా క్రీడాకారులను అభినందించిన ఎంపీపీ..

**నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట మండలం సత్యవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా గట్కా క్రీడలో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపీపీ ఆరంగ మురళి అభినందించారు. సెప్టెంబర్ 13, 14 తేదీల్లో విజయవాడ లయోలా కాలేజీలో జరిగిన గట్కా రాష్ట్రస్థాయి పోటీలలో శ్రీకాకుళం జిల్లాకు నరసన్నపేట గట్కా క్రీడ బృందం రాష్ట్రస్థాయి రెండవ ఛాంపియన్షిప్ సాధించడం పట్ల ఎంపీపీ టీం సభ్యులకు అభినందనలు తెలియజేశారు. ఈ పోటీలలో రాష్ట్రస్థాయిలో గోల్డ్ మెడల్ 8 మందికి, సిల్వర్ మెడల్ 12 మందికి, కాంస్య పథకం 3 గెలుపొందారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న గట్క కోచ్ ఖగేశ్వరరావు, సురేష్ ఎంపిపి ఆరంగి మురళి అభినందించారు.ఎంఈఓ పి. దాలినాయుడు విద్యా కమిటీ చైర్మన్ శాంతా నాగరాజు, వైస్ చైర్మన్ లక్ష్మీ, జగదీష్ బాబు జిల్లా విద్యార్థి విభాగం అధ్యక్షులు బలగ ప్రహర్ష ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి వకులా రత్నమాల



పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయురాలు జ్యోతి , ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు..

# విశాఖను అగ్రస్థానంలో నిలపడానికి సమిష్టి కృషి




**●కలెక్టర్ల కాన్ఫరెన్స్ విశేషాలను వెల్లడించిన జిల్లా కలెక్టర్**
**● విశాఖ అభివృద్ధికి సమ్మిళిత రంగాలకు ప్రాధాన్యత**

**విశాఖ సిటి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** విశాఖపట్టణం జిల్లాను అగ్రస్థానంలో నిలుఎడానికి సమీష్టి కృషితో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జిల్లా అధికారులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ నెల 15, 16వ తేదీల్లో అమరావతిలో జరిగిన కలెక్టర్ల సమావేశంలో పాల్గొన్న విషయం అందరికి విదితమే. జిల్లా కలక్టర్ల సమావేశంలో రాష్ట్ర ముఖ్యమంత్రి పలు అంశాలపై సమీక్ష నిర్వహించారు. సమీక్ష సందర్భంగా విశాఖపట్నం జిల్లాపై వచ్చిన అంశాలు,సమస్యలు, అభివృద్ధి వంటి పలు అంశాలపై అధికారులతో జిల్లా కలక్టర్ చర్చించారు. పవర్ పాయింట్ ప్రజెంటేషన్ చేస్తూ అధికారులకు పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. జిల్లా సర్వోతాముఖాభివృద్ధికి ప్రతి ఒక్కరూ కట్టుబడి పని చేయాలని, స్వర్ణాంధ్ర ఏ 2047 విజన్ డాక్యుమెంట్లో పొందుపరిచిన పది సూత్రాల ఆధారంగా జిల్లాలో అభివృద్ధి పనులు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యమైన అభివృద్ధి సూచికలకు అనుగుణంగా కార్యాచరణ రూపొందించుకొని ముందుకు సాగాలన్నారు. ప్రాథమిక, ద్వితీయ, తృతీయ రంగాలకు అధిక ప్రాధాన్యత ఇస్తూ అభివృద్ధి పనులు చేపట్టాలన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ అనుబంధ రంగాలపై దృష్టి సారించాలని, పట్టణ ప్రాంతాల్లో నిర్మాణాలు, యువతకు నైపుణ్య శిక్షణ, ఉపాధి కల్పించేందుకు అనుగుణంగా చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఆధునిక సాంకేతికతను వినియోగించి చేపల వేటను సాగించేలా మత్స్యకారులను సిద్ధం చేయాలని చెప్పారు. ఉత్పాదకత పెరిగేలా, మరింత ఆర్థిక పురోగతి సాధించేలా మౌలిక వసతులు కల్పన ఉద్ధృతంగా సాగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పర్యాటక, పారిశ్రామిక రంగాల్లో నూతన ఆవిష్కరణలపై దృష్టి సారించాలని, పెట్టుబడులను ఆకర్షించేలా అధికారుల నుంచి సంపూర్ణ సహకారం, ప్రోత్సాహం ఉండా

# ప్రభుత్వ మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణను వెంటనే వెనక్కు తీసుకోవాలి

**అక్కయ్యపాలెం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** వై.యస్. జగన్ మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణను నిరసిస్తూ... విద్యార్థి, యువజన విభాగాల ఆధ్వర్యంలో చలో మెడికల్ కాలేజ్ కార్యక్రమనికి శుక్రవారం విశాఖపట్నం, మద్దిలపాలెం , కృష్ణ కాలేజ్ రోడ్డు గల పార్టీ కార్యాలయం నుండి విశాఖపట్నం జిల్లా పార్టీ అధ్యక్షులు కె.కె రాజు ఆధ్వర్యంలో అల్లూరి సీతారామరాజు పాడేరు జిల్లా కార్యాలయనికి వెళ్లి అక్కడి నుండి పార్టీ శ్రేణులుతో కలిసి భారీ ర్యాలీగా పాడేరు మెడికల్ కళాశాల వరకు వెళ్లి అక్కడ నిరసన తెలిపారు. పాడేరు మెడికల్ కళాశాల గురించి వాస్తవాలు ప్రజలకు మీడియా ద్వారా తెలియజేసారు. మీడియాతో కె.కె రాజు మాట్లాడతూ వై.యస్ జగన్మోహన్ రెడ్డి ప్రతి జిల్లాలోనూ అత్యాధునిక వైద్యం అందించాలనే లక్ష్యంతో 17మెడికల్ కాలేజీల నిర్మాణానికి ముందడుగు వేశారని, 5 కాలేజీలలో అడ్మిషన్లు ప్రారంభించారని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేసేందుకు సిద్ధమయ్యారని, ప్రైవేటీకరణ వలన పేద, మధ్య తరగతి విద్యార్థులు నష్టపోతారని అన్నారు. ఇప్పటికే 500 కోట్లతో మొదలుపెట్టిన పాడేరు మెడికల్ కళాశాల 70% పూర్తయిందని, 50 సీట్లతో క్లాసులు కూడా ప్రారంభించి ఒక సంవత్సరం పూర్తి అయిందని పేర్కొన్నారు. పేదవారికి ఉపయోగపడే విధంగా నిర్మించిన ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రయివేటికరణను




వెనక్కి తీసుకోవాలని లేదంటే పోరాటం ఇంకా ఉదృతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలో అల్లూరి సీతారామ రాజు జిల్లా అధ్యక్షులు, పాడేరు శాసన సభ్యులు మత్స్యరస విశ్వేశ్వర రాజు, చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర , అరకు పార్లమెంటు సభ్యులు గుమ్మ తనూజరాణి,గోద్దేటి మాధవి, సమన్వ యకర్తలు, మాజీ శాసన సభ్యులు కొట్టగల భాగ్య లక్ష్మి , చెట్టి పల్గున్, చింతల పూడి వెంకటరామయ్య,రాష్ట్ర అధికార ప్రతినిధి కొండా రాజీవ్‌గాంధి, రాష్ట్ర అనుబంధ విభాగల అధ్యక్షులు పేర్ల విజయ చంద్ర , జాన్ వెస్లీ, మాజీ చైర్మన్ శోభస్వాతి , అల్లంపల్లి రాజబాబా , అనుబంధ విభాగాల అధ్య క్షులు అంబటి శైలేష్ పులగం కొండా రెడ్డి , బోని శివ రామ కృష్ణ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

# యువత కు క్రీడ ల్లో ప్రోత్సాహం

**●ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా క్రికెట్, కబడ్డీ,ఖోఖో పోటీలు ● జిమ్మాజియం కబడ్డీ మేటపై పోటీలను ప్రారంభించిన వీసీ ●క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలి ●ఏయూ వీసీ ఆచార్య జీ.పీ రాజశేఖర్ వెల్లడి**




**విశాఖపట్నం,సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** ఏయూ వేదికగా ఇంటర్ కాలిజియట్ పురుషుల కబడ్డీ పోటీలు శుక్రవారం జరిగాయి. ఈపోటీలను ఆంధ్ర విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్ ఆచార్య జీ. పి రాజశేఖర్ ముఖ్య అతిథిగా పాల్గొని ఏయూ జిమ్మాజియం కబడ్డీ మేటపై పోటీలను ప్రారంభించారు. ఈనందర్భంగా వైస్ ఛాన్సలర్ ఆచార్య రాజశేఖర్ మాట్లాడుతూ ఆంధ్రాయూనివర్శిటి పరిధిలో ఉన్న వివిధ ఎఫిలియేషన్ కళాశాలల కబడ్డీ క్రీడాకారులు పాల్గొనడం పట్ల అభినందించారు. ఏయూ శతాబ్ది ఉత్సవాల్లో భాగంగా క్రికెట్, కబడ్డీ, ఖోఖో పోటీలు కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. శతాబ్ది ఉత్సవాల క్రీడల్లో ఏయూ ఎఫిలియేషన్ కళాశాలల విద్యార్థులు ఈ పోటీల్లో విరివిగా పాల్గొనాలన్నారు. ఏయూ లో ఉన్న క్రీడా మైధానాలు ను సింథటిక్ క్రీడా మైధానాలుగా తీర్చి దిద్దేందుకు" ప్రతిపాధనలు తయారు చేస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు క్రీడాస్ఫూర్తితో క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. అలాగే ఈ ఏడాది ను ఇంటర్ కాలి జియట్ క్రీడల్లో పాల్గొనే వారికి భోజన సదుపాయం తోపాటు ఇతర యూనివర్శిటీలకు వెళ్లే క్రీడాకారులకు డి.ఎ ను పెంచామన్నారు. ఏయూ డైరెక్టర్ ఆఫ్ పిజికల్ ఎడ్యుకేషన్ ఆచార్య ఎన్. విజయమోహన్ మాట్లాడుతూ వివిధ జిల్లాలలు కు చెందిన ఎఫిలియేషన్ కళాశాలలు నుంచి 5 వందలకు పైగా క్రీడాకారులు పాల్గొంటున్నాం న్నారు. వీరిలో ప్రాబుల్స్ కూడా ఉన్నట్లు తెలిపారు. 35 క్రీడా జట్లు క్రీడల్లో పాల్గొంటు న్నారన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏయూ వ్యాయామ విద్యా విభాగం హెడ్ ఆచార్య ఎ. పల్లవి, ఐఐపిఈ స్పోర్ట్ ఆఫీసర్ డాక్టర్ జి వెంకటేశ్వరరావు. గోన్నాకాలేజ్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ పి.డీ కరుణాకర్, డాక్టర్ లంకపల్లి బుల్లయ్య కళాశాల వ్యాయమ విద్యా విభాగం హెడ్ డాక్టర్ వై. శ్రీనివాసరావు, డాక్టర్ యు లక్ష్మణరెడ్డి, గాయత్రీ విద్యాపరిషత్ పీడీ పి.జె.కె. కిషోర్ కుమార్, పిడీ యు గంగాభవాణి, డాక్టర్ సంధ్యారాణి, గెస్ట్ ఫ్యాకల్టీ దిలీవ్, ఉదయ్, సమతా కళాశాల పీడీ రామకృష్ణ, యలమంచిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాల పీడీ కె. సతీష్ కుమార్, లెక్చర్ షపి జికల్ ఎడ్యుకేషన్ పోతురాజు, తదితరులు పాల్గొన్నారు.

**రిజల్ట్ కబడ్డీ**

చింతపల్లి డిగ్రీ కళాశాలకు సాంకేతిక కళాశాలకు జరిగిన మ్యాచ్ లో సాంకేతిక 15 పాయింటుతో విజయం సాదించింది. మరోమ్యాచ్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలకు గరివిడికి జి.డి.ని నర్సిపట్నంకు జరిగిన మ్యాచ్ లో 7 పాయింట్లు ఆదిక్యంతో గరివిడి విజయం సాచించింది. మరో మ్యాచ్ ఎవిఎన్ కళాశాలకు వాగ్దేవి కళాశాలకు మ్యాచ్ జరిగింది వాగ్దేవి 3 పాయింట్లు ఆధిక్యంతో నిల్చింది. జిడిసి పాడేరు కు జడిసి తగరపు వలకు మ్యాచ్ జరిగింది. జిడిపి పాడేరు 16 పాయింట్లు తో విజయం సాచించింది. స్పెష్ డిగ్రీ కళాశాలకు జిడిన సబ్బవరం కు మ్యాచ్ జరిగింది సబ్బవరం 15 పాయింట్లు విజేతగా నిల్చింది. ఎంవిఆర్ డిగ్రీ కాలేజ్ కి ఆదిత్యకి మ్యాచ్ జరిగింది. ఎంవిఆర్ 9 పాయింట్లు ఆది క్యంతో విజేతగా నిల్చింది.ప్రొఫెసర్ ఎన్ విజయంమోహన్ డైరెక్టర్ అఫ్ ఫీజికల్ ఎడ్యుకేషన్ ఏ యూ. పాల్గొన్నారు

# జోధ్‌పూర్ లో విశాఖనగర మేయర్ బృందం



మేజర్ న్యూస్, సిటీ బ్యూరో: మహా విశాఖపట్నం నగరపాలక సంస్థ మేయర్ బృందం అధ్యయన యాత్రలో భాగంగా శుక్రవారం జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ ను సందర్శించారు. జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ సౌత్ మేయర్ వనిత సేధ్, కమిషనర్ సిద్ధార్థ పళనిచామితో కలిసి విశాఖ నగర మేయర్ పీల శ్రీనివాసరావు నాయకత్వంలోని కార్పొరేటర్లు, అధికారుల బృందం అధికారికంగా జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ లో సమావేశం నిర్వహించడమైనదని జీవీఎంసీ కార్యదర్శి బి.వి .రమణ శుక్రవారం జోధ్ పూర్ నుండి తెలిపారు. ఈ సందర్భంగా గ్రేటర్ విశాఖపట్నం, జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ల అభివృద్ధి కార్యక్రమాలు, కార్యచరణ పై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా పరస్పరం వివరించుకున్నారు. ఈ సందర్భంగా విశాఖ నగర మేయర్ పీలా శ్రీనివాసరావు జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ చేపడుతున్న అభివృద్ధి పనుల అంశాలపై సమీక్షించారని, జోధ్ పూర్ నిర్వహిస్తున్న ఘన, ద్రవ వ్యర్థాల నిర్వహణ, పారిశుద్ధ్యం, తాగునీటి వనరుల సద్వినియోగం, పచ్చదనం అభివృద్ధి మొదలైన వివరాలు జోధ్ పూర్ మేయర్ బృందం తెలిపారన్నారు. తదుపరి విశాఖ నగర అభివృద్ధిపై గ్రేటర్ విశాఖపట్నం మున్సిపల్ కార్పొరేషన్ అవలంబిస్తున్న అభివృద్ధి, ఆదాయ వనరులు, రోడ్లు, రవాణా, జంక్షన్లు, పార్కులు అభివృద్ధి, నీటి శుద్ధి కర్మాకారాలు, డ్రైనేజీ, మురుగునీటి వ్యవస్థ, లైటింగ్, ఉద్యానవనం, వ్యర్థాల నుండి విద్యుత్ ఉత్పత్తి మొదలైనవి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జోధ్ పూర్ మేయర్ బృందానికి వివరించడం జరిగినదని కార్యదర్శి తెలిపారు. అనంతరం జోధ్ పూర్ మున్సిపల్ కార్పొరేషన్ సౌత్ మేయర్ వనిత సేధ్, కమిషనర్ సిద్ధార్థ పళనిచామి లు విశాఖ నగర మేయర్ తో పాటు కార్పొరేటర్ల బృందానికి జ్ఞాపికను అందించి సత్కరించారు.

# రాష్ట్రస్థాయి ఎస్ .జి .ఎఫ్ . మల్లకంభ పోటీలకు గుడిలోవ విద్యార్థులు



**అనందపురం సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ విశాఖపట్నం ఆధ్వర్యంలో ఆనందపురం మండలం విజ్ఞాన విహార గుడిలోవ వేదికగా 14,17 సంవత్సరాల బాలురు , బాలికలు జట్లు ఎంపిక అయ్యాయి కాగా ఈ కార్యక్రమంలో బి.చిన్మయ దేవుళ్ళు ఎస్.జి.ఎఫ్ విశాఖపట్నం జాయింట్ సెక్రెటరీ, విజ్ఞాన విహార కమిటీ నెంబరు బాలి.రవి , సైక్సెనిక్ ప్రముఖ డి.వి.ఎల్ .సావిత్రి గుడిలోవ సమితి ప్రధాన ఆచార్యులు పాల్గొన్నారు. జట్లను ఎంపిక చేసి క్రీడాకారులను ప్రత్యేకంగా అభినందించారు.

# భీమిలిలో దస్తావేజులేకర్లు పెన్డౌన్



**భీమిలి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్:** భీమునిపట్నం రిజిస్ట్రేషన్ శాఖలో నూతనంగా ప్రవేశపెట్టిన కొన్ని విధానాలను వ్యతిరేకిస్తూ భీమిలీ దస్తావేజు లేఖరులు శుక్రవారం పెన్డౌన్ నిర్వహించారు ఆధార్ ఓటిపి స్థానిక సంస్థల డేటా బేస్ ఆధారంగా ఇంటిఆస్తుల రిజిస్ట్రేషన్ లు రిజిస్ట్రేషన్ సాక కి సంబంధించిన కార్డు ప్రైమ్ సాఫ్ట్వేర్ లోని సాంకేతిక లోపాల వల్ల దస్తావేజు తయారీ అనేది జటిలమవుతూ తీవ్ర జా ప్యానికి గురవుతున్నందున అటు ప్రజలు ఇటు దస్తావేజులేఖర్లు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పై విధానాలలో మార్పులు కోరుతూ శుక్రవారం శనివారం నిరసన తెలుపుతామని సంఘం ప్రతినిధులు తెలిపారు ఈ కార్యక్రమంలో బి లక్ష్మీ ఎన్ గోవింద్ భాను సాయి శ్రీనివాస్ సుబ్రమణ్యం డి గోవింద్ తదితరులు పాల్గొన్నారు.

# వెహికల్ రిటర్న్ మేళా

**●346 వాహనాల అందజేత ●మేళాల ద్వారా 818 మంది ప్రజలకు లబ్ది ● గత రెండు మేళాలు కంటే ఈసారి ఎక్కువ వాహనాలు అప్పగింత ●మూడో వ వెహికల్ రిటర్న్ మేళా విజయవంతం**



క్రైం బ్యూరో: మేజర్ న్యూస్

మూడోవ వెహికల్ రిటర్న్ మేళా ద్వారా346 వాహనాలను సంబంధిత యజమానులకు అందచేయడం జరిగిందని విశాఖ నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ శంఖబ్రత భాగ్చి తెలిపారు. శుక్రవారం నిర్వహించిన ఈ కార్యక్రమంలో వివిధ కేసుల్లో పోలీసులు సీజ్ చేసిన మోటార్ వాహనాలను సంబంధిత వాహన యజమానులకు "వెహికల్ రిటర్న్ మేళా" ద్వారా వినూత్న రీతిలో అందజేయటం జరిగిందన్నారు. గతంలో నిర్వహించిన రెండు మేళాల కంటే ఈసారి ఎక్కువగా వాహనాలను సంబంధిత యాజమానులకు అందజేశామని వెల్లడించారు. ఈ ఏడాది ఫిబ్రవరి 19న మొదటి వెహికల్ రిటర్న్ మేళాలో 152 వాహనాలను సంబంధిత యజమానులకు తిరిగి అప్పగించడం జరిగిందన్నారు. అలాగే ఏప్రిల్ 22న నిర్వహించిన రెండవ వెహికల్ రిటర్న్ మేళా లో 320 వాహనాలను సంబంధిత యజమానులకు అందచేయడం జరిగిందన్నారు. మొదటి, రెండవ మేళాలో వాహన యజమానులు పొందిన ఆనందాన్ని స్ఫూర్తి గా తీసుకుని రెట్టింపు ఉత్సాహంతో మూడోవ మేళా ను నిర్వహించినట్లు చెప్పారు. ఈ మూడోవ రిటర్న్ మేళాలో మొదటి రెండు మేళాల కంటే ఎక్కువగా 346 వాహనాలను సంబంధిత యజమానులకు అందజేశామన్నారు. సదరు మేళాల ద్వారా 818 మంది ప్రజలు వారి వాహనాలను తిరిగి పొందటం ద్వారా లబ్ధిపొందారని తెలిపారు. కేసుల్లో వివిధ సందర్భాలలో వాహనాలను పోలీస్ సీజ్ చేసిన అనంతరం వాహన యాజమానులు వివిధ కారణాలతో ఇబ్బందులు ఎదుర్కొంటూ కోర్ట్ లనుండి రిలీజ్ చేసుకోలేక పోతున్నందున వారి వాహనాలు చెడిపోయి పనికిరాక వాటి విలువ తగ్గి నిరుపయోగంగా మారుతున్నందున ఈ వెహికల్ రిటర్న్ మేళా ద్వారా ప్రజలకు ఎటువంటి ఖర్చు లేని విధంగా వారికి అందజేయాలనే లక్ష్యంతో ఇదివరకు ఎక్కడా జరగని ఈ ప్రత్యేక వెహికల్ రిటర్న్ మేళాలను ప్రజల ప్రయోజనార్థం విశాఖపట్నం పోలీస్ గ్రౌండ్ లో నిర్వహించడం జరిగిందన్నారు. ఈ మేళా భారత గృహ మంత్రిత్వ శాఖ (మినిస్ట్రీ ఆఫ్ హెూం అఫైర్స్) వారు ఇచ్చిన ప్రొసీజర్ అనుసరించి ఈ కార్యక్రమం రూపొందించడమైనదని, ఇందు కొరకు వాహన యజమానుల అడ్రస్ లను ఆర్టీవో ఆఫీస్ ద్వారా. థర్డ్ ఐ అప్లికేషను ద్వారా, పోలీస్ స్టేషన్ రికార్డుల ద్వారా స్పెషల్ టీం లతో సేకరించి అతి ప్రయాసతో సేకరించడం జరిగిందని పేర్కొన్నారు.

# ఆక్రమణలపై కమిషనర్ కన్నెర్ర



**మేజర్ న్యూస్, సిటీ బ్యూరో:**

నగరంలోని ప్రధాన రహదారులలోని ఆక్రమణల ను తొలగించాలని జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్ జీవీఎంసీ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 2వ జోన్ 7వ వార్డు పరిధిలోని ఎండాడ రోడ్డు, మిథిలాపురి ఉడా కాలనీ ప్రధాన రహదారిని జోనల్ కమిషనర్ కనకమహాలక్ష్మితో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా జివిఎంసి కమిషనర్ మాట్లాడుతూ ట్రాఫిక్ కు అంతరాయం లేకుండా ప్రధాన రహదారులలోని ఆక్రమణలు తొలగించాలని, అభివృద్ధి పరుస్తున్న ఎండాడ రోడ్డు, మిథిలాపురి ఉడా కాలనీ ప్రధాన రహదారిని పరిశీలించి, ఈ రహదారిలో ఉదయం 7 గంటల లోపు పారిశుధ్య పనులు నిర్వహించాలని ఆదేశించినప్పటికీ ఇంతవరకు పారిశుధ్య పనులు నిర్వహించడం లేదని కమిషనర్ ఆరా తీశారు. ముందు రోజు రహదారిలో ఆక్రమణలు తొలగించినందున సామాగ్రి ఇంకా రోడ్లపై ఉందని అందుకు పారిశుధ్య పనులలో కొంత ఆలస్యం జరిగిందని ప్రస్తుతం పూర్తిస్థాయిలో పారిశుధ్య పనులు చేపట్టడం జరుగుతుందని కమిషనర్ కు శానిటరీ ఇన్స్పెక్టర్ సంతోష్ తెలిపారు. ఈ ప్రాంతంలో ఎంతమంది పారిశుధ్య కార్మికులు విధులు నిర్వహిస్తున్నారని శానిటరీ ఇన్స్పెక్టర్ ను, వార్డు సచివాలయం శానిటరీ కార్యదర్శిని అడిగి తెలుసుకొని పారిశుధ్య పనులు నిర్వహణలో అశ్రద్ధ ,అలసత్వం వహించరాదని నిత్యం రోడ్లను, వీధులను పరిశుభ్రపరిచే చర్యలు చేపట్టాలని కమిషనర్ ఆదేశించారు. అనంతరం పలు ప్రాంతాల్లో ఫుట్ పాత్ లపై ఆక్రమణలు తొలగించినప్పటికీ అదే స్థానం లో మరలా తిరిగి వ్యాపారాలు నిర్వహిస్తుండడం పై కమీషనర్ దుకాణా దారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుకాణాలను వెంటనే తొలగించే కార్య క్రమం చేపట్టారు. తొలగించిన స్థానంలో దుకాణాలు పెడితే కఠిన చర్యలు తీసుకోవాలని టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ శ్రీలక్ష్మిని ఆదేశించారు. ప్రజల సౌక ర్యార్థం నగరంలో పాదచారులకు ఫుట్పాత్తులు, వాహనదారులకు విశాల మైన రోడ్లను జీవీఎంసీ అభివృద్ధి చేస్తుందని, ఫుట్ పాతులపై, రోడ్లపై వ్యాపా రస్తులు ఆక్రమణలకు పాల్పడుతూ నగర ట్రాఫిక్ నకు ,ప్రజలకు, వాహన దారులకు ఇబ్బంది కలిగిస్తున్నారని సంబంధిత ఆక్రమణలను వెంటనే తొలగించే చర్యలు చేపట్టాలని, నగర జనాభా పెరుగుదలకు అనుకూలంగా రహదారుల రద్దీ నియంత్రణకు రహదారులను విస్తరణ చేపట్టడం జరుగుతుందని, చాలాచోట్ల ప్రధాన రహదారులను ఆక్రమించి వ్యాపారాలు నిర్వహిస్తున్నారని వాటిని తొలగించాలని కమిషనర్ టౌన్ ప్లానింగ్ అధికారులకు ఆదేశించారు. అనంతరం 3వ జోన్ చిన్న వాల్తేర్ లోని అన్నా క్యాంటీన్ ను సందర్శించి పేద, మధ్యతరగతి ప్రజల కోసం రూ. 5/- లకే కడుపునిండా మంచి ఆహారాన్ని అందించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్న క్యాంటీన్లు నెలకొల్పారని, అన్న క్యాంటీన్లో ఆహార నాణ్యత ను, పరిసరాల పరిశుభ్రత పాటించాలని నిర్వాహకులకు ఆదేశించారు. అల్పాహారం తింటున్న వారిని నాణ్యత ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. రోజు ఎంతమంది ప్రజలు ఆహారాన్ని తీసుకుంటున్నారని నిర్వాహకులను ఆరా తీసి నిత్యం ఆహారం తినే ప్రదేశం, పరిసరాలు పరిశు భ్రంగా ఉంచుకోవాలని నిర్వాహకులను కమిషనర్ ఆదేశించారు.

## ఘనంగా భారతీయ సముద్ర వారోత్సవం

# సన్నాహక రోడ్ షో..పోర్ట్ కాన్ 2025




**విశాఖపట్నం,సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** ముంబైలో అక్టోబర్ 27 నుంచి 31వ తేదీ వరకు జరగనున్న భారతీయ సముద్ర వారోత్సవం 2005 ప్రపంచంలోని అతిపెద్ద సముద్ర సమావేశాల్లో ఒకటిగా నిలుస్తుందని విశాఖపట్నం పోర్ట్ అథారిటీ చైర్మన్ డాక్టర్ ఎం అంగముత్తు అభిప్రాయపడ్డారు. భారతీయ సముద్ర వారోత్సవం 2025 సన్నాహకంగా నగరంలోని ఒక హెూటల్లో జరిగిన వర్క్ షాప్ లో ఆయన ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలోని 100కు పైగా దేశాల నుండి లక్ష మంది ప్రతినిధులు ఈ మహా సమ్మేళనంలో పాల్గొంటున్నారని వెల్లడించారు. ఎం ఓ పిఎస్డబ్ల్యు డైరెక్టర్ మృత్యుంజయ మాట్లాడుతూ ఇటీవల పార్లమెంట్ లో ఆమోదించిన ఐదు చట్టాలు సముద్ర రంగాన్ని పూర్తిగా మార్చబోతున్నాయంటూ విశ్లేషణాత్మక ప్రదర్శనను ఆయన ఇచ్చారు. కస్టమ్స్ సెంట్రల్ జిఎస్టి ప్రిన్సిపల్ కమిషనర్ ఎస్ శ్రీధర్ మాట్లాడుతూ సముద్రాలు దేశ సంపద అని, భవిష్యత్తులో దేశ ఆర్థిక అభివృద్ధికి సముద్ర రంగం ప్రధాన ఆధారంగా నిలుస్తుందని వివరించారు. సీనియర్ ఎకనామిక్ అడ్వైజర్ అనిమేష్ భారతి మాట్లాడుతూ ప్రధానమంత్రి అమృత్ కాల్ 2047 విజన్ అనుసంధానం చేస్తూ ఆర్థిక విధానాలు నిర్మాణాత్మక నియమ నిబంధనలు ఆర్థిక ప్రభావం ప్రాజెక్టుల స్థిరత్వం వంటి అంశాలను ప్రసంగించారు. కాగా ఇందుకు సంబంధించి నిర్వహించిన పోర్ట్ కాన్ 2025 రోడ్ షో విశాఖపట్నంని భారతీయ సముద్ర రంగంలో ఒక ప్రధాన కేంద్రంగా మలచడమే కాకుండా భారతీయ సముద్ర వారోత్సవం విజయవంతం అయ్యేందుకు దేశవ్యాప్తంగా మద్దతు సమకూర్చే విధంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ వర్క్ షాప్ రోడ్ షో ముగింపు సందర్భంగా విశాఖపట్నం పోర్ట్ అథారిటీ డిప్యూటీ చైర్మన్ దుర్గేష్ కుమార్ దుబే ధన్యవాదాలు తెలిపారు.

## అవంతి కళాశాల

## ఈసీఈ విభాగంలో రీసెర్చ్ సెంటర్ అనుమతి

**తగరపువలస సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** తగరపువలస అవంతి ఇంజనీ రింగ్ కళాశాలలో ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఇంజనీరింగ్ విభాగంలో రీసెర్చ్ సెంటర్ కి జె.ఎన్. టీ. యూ, జీవి, విజయనగరం వైస్ ఛాన్సలర్ డాక్టర్ డి. రాజ్యలక్ష్మి , రిజిస్ట్రర్ డాక్టర్ జి. జయ సుమ , డైరెక్టర్ రీసెర్చ్ అండ్ డెవలప్మెం ట్ ప్రొఫెసర్ జి.స్వామినాయుడు చేతులు మీదుగా ఎలక్ట్రానిక్స్ అండ్ క మ్యూని కేషన్‌శాఖ విభాగాధిపతి డా.జి. అనంత రావు , కోఆర్డినేటర్ డాక్టర్ శంకర్రావు అనుమతి పత్రాలను అందజేశారు. దీని ద్వారా సాంకేతిక విద్యలో మెళకువలు నేర్చుకుని భవిష్యత్తులో సబ్జెక్టు నందు నైపుణ్యత సాధించి కొత్త కొత్త ప్రాజెకు లను తయారు చేయడానికి అవంతి కళా శాల వేదిక కానున్నదని అవంతి కళాశా లల చైర్మన్, ముత్తంశెట్టి శ్రీనివాసరావు హర్షము వ్యక్తం చేశారు. అలాగే ప్రిన్సి పల్ డా. బి. మురళీకృష్ణ , డైరెక్టర్ డా. ఏ. చంద్ర శేఖర్ , ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ శాఖ అధ్యాపకులను అభినందించారు.

# 9 వ వార్డు లో రోడ్లు పనులు పరిశీలిస్తున్న బుడుమూరి



ఆరిలోవ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ : జీవీఎంసీ, 9 వ వార్డు, అభివృద్ధి పనులకు విశాఖ తూర్పు శాసనసభ్యులు వెలగపూడి రామకృష్ణ బాబు ఆదేశాలు జారీచేశారు. ఈ మేరకు బుడుమూరి గోవింద్ సంజీవనగర్, ఎస్సీ,ఎస్టీ కాలనీ లో శుక్రవారం తారు రోడ్లు ను పరిశీలించారు. వార్డు లో అన్ని ప్రాంతాల్లో రోడ్లు ను వేయిస్తామని గోవింద్ అన్నారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వార్డు అభివృద్ధి దిశగా తీసుకు వెళ్తామని పేర్కొన్నారు. ఎమ్మెల్యే వెలగపూడి రామకృష్ణ బాబుకు, ఇంచార్జ్ గోవింద్ కు వార్డు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమం లో వార్డు మహిళా అధ్యక్షురాలు బుడుమూరి భూలక్ష్మి, ఐటీడీపి ఇంచార్జి బాదరు బాలరాజు, స్థానిక నాయకులు 83 వ బూత్ ఇంచార్జి నల్ల ఈశ్వరరావు, ఈగల కొండలరావు, జీవీఎంసీ వర్క్ ఇన్స్పెక్టర్ సతీష్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అది అక్రమ నిర్మాణమే చర్యలు తీసుకుంటాం..

**●జోన్ టూ టౌన్ ప్లానింగ్ టిపిఓ శ్రీ లక్ష్మీ**
**●వరుస కథనలకు సూర్య ఎఫెక్ట్..**




**మధురవాడ, సెప్టెంబర్19 మేజర్ న్యూస్ :** మధురవాడ జోన్ టూ అక్రమ నిర్మాణాలు పై సూర్య వరుస కథనాల కు టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించారు. మధురవాడ డి మార్ట్ వెనుక బహుళ అంతస్తుల భవనం పై జీవీఎంసీ నుంచి ఎటువంటి అనుమతులు లేకుండా భారీ అదనపు అంతస్తు నిర్మాణం చేస్తున్నారని టిపిఓ శ్రీ లక్ష్మీ వెల్లడించారు. ఇటీవల ఈ భవనం పై పలు కథనాలు రావటంతో జీవీఎంసీ జోన్2 పట్టణ ప్రణాళిక విభాగ అధికారి శ్రీ లక్ష్మీ చర్యలు కు సిద్ధమయ్యారు. బహుళ అంతస్తులో అనుమతులు లేకుండా చేస్తున్న నిర్మాణం ఆపాలని అనుమతులు పొందిన తరువాత నిర్మాణం చేయాలని సూచించెందుకు వెళ్లిన సిబ్బందికి ఆ నిర్మాణదారుడు అందుబాటులో ఉండటం లేదని అన్నారు. నోటీసులు ఇచ్చిన ఎవరు తీసుకోవటం లేదని దీంతో రిజిస్టర్ పోస్ట్ ద్వారా నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. గత రెండు రోజులుగా రహదారుల విస్తరణలో భాగంగా పాదచారుల రహదారిలో బడ్డీలు తొలగించే పనిలో ఉండటం వల్ల ఆ బహుళ అంతస్థుల నిర్మాణం పై చర్యలు తీసుకోలేకపోతున్నామని రెండు రోజులలో చర్యలు తీసుకుంటామని ఆమె తెలిపారు. నేడో రేపో ఈ అక్రమ నిర్మాణం పై చర్యలు తీసుకుంటామని మధురవాడ సూర్య ప్రతినిధి కి తెలిపారు.




## కోట దుర్గ అమ్మవారి దసరా ఉత్సవాలకు అచ్చెన్నాయుడును ఆహ్వానించిన జయకృష్ణ

**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ కార్యాలయంలో పాలకొండ వెలసియున్న ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీశ్రీశ్రీ కోటదుర్గమ్మ అమ్మవారి దసరా నవ రాత్రి ఉత్సవాల ఆహ్వాన పత్రికను పార్వతీపురం మన్యం జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వ్యవసాయ, పశు సంవర్ధక, మత్స్య, మార్కెటింగ్, కోపరేటివ్ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడుకి అందజేసి, ఉత్సవాల వేడుకకు హాజరుకావలసినదిగా పాలకొండ నియోజకవర్గ శాసనసభ్యులు నిమ్మక జయకృష్ణ కోరారు.



## వైద్య శిబిరానికి స్పందన



**బలిజిపేట, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** మండలంలో గలావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శుక్రవారం నిర్వహించిన ఉచిత వైద్య స్పందన వచ్చింది స్వస్తి నారీ ససక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా గలావల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైధ్యాదికారిని డాక్టర్ రేవతి ఆధ్వర్యంలో వైద్య శిభిరం నిర్వహించడం జరిగింది ఈ శిభిరం లో చిన్న పిల్లలు, పంటి సమాశ్య లు, స్త్రీలకు సంభదించిన పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అదజేశారు బీపీ, షుగర్, హిమోగ్లోబిన్ , పరీక్షలు చేసి అవసరం ఐన మందులు అదజేశారు కార్యక్రమంలో గేనికాలజస్ట్, డెంటల్, పెడియాట్రిక్ డాక్టర్స్ నిహారిక, రమ్య, సింగ్ధ, గలవాల్లి పి హెచ్ సి సిబ్బంది, ఆశాలు, అంగన్వాడీలు, పాల్గొన్నారు

## ఉపాధి హామీ పనుల్లో ఎన్నో అవకతవకలు

**- పలు పంచాయతీలో మస్టర్లు దిద్దుబాటు, తప్పుడు పేమెంట్లు,**

**- బినామీ పేర్లతో మస్టర్లు**

**- గుర్తించిన సామాజిక తనిఖీ బృందం**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) :** 2024-25 సంవత్సరానికి సంబంధించి గుమ్మలక్ష్మీపురం మండలం లోని 27 పంచాయతీల్లో జరిగిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి విచారణ చేసి అవక తవకలను గుర్తించినట్లు ఎస్ఆర్పి పి.పున్నపు నాయుడు తెలిపారు. ఉపాధి హామీ, హార్టికల్చర్, పంచాయతీరాజ్, ఐటిడిఎ ఇంజనీరింగ్ విభాగాల్లో జరిగిన వివిధ రకాలైన 2939 పనులకు సంబంధించి రూ.3 కోట్ల 8లక్షల 19 వేల ప్రభుత్వం ఖర్చు చేసిందన్నారు. చెముడుగూడ, లక్క గూడ, లుంబేసు, దుడ్డుఖల్లు, జర్న తదితర పంచాయతీల్లో ఉపాధి హామీ పనుల్లో ఫారం ఫండ్ పనుల్లో మస్తర్లు దిద్దు బాటు, బినామీ పేర్లతో పనులు చేయించడం, ఒకే రేషన్ కార్డు మీద రెండు జాబ్ కార్డులు మంజూరు, ప్రభుత్వ ఉద్యోగి పేరిట గోశాల నిర్మాణం వంటి అవకతవకలు జరిగినట్లు తెలిపారు. మండలంలో 13,436 జాబ్ కార్డులు ఉండగా ఇందులో 12,821 యాక్టివ్ గా ఉన్నట్లు చెప్పారు. 11,724 జాబ్ కార్డులతో ఉపాధి పనులు చేసినట్లు తెలిపారు. 6330 మందికి వందరోజుల పని కల్పించామన్నారు. బీరుపాడులో రూ. 1.38 లక్షలు, గొయ్యి పాకలో 38 లక్షల ఉపాధి పనుల అవకతవకలు జరిగినట్లు గుర్తించడం జరిగింది అన్నారు. దుడ్డుఖల్లు పంచాయతీలో చనిపోయిన వారి పేరు మీద రూ.3000 బిల్లు చేసినట్లు గుర్తించమన్నారు. అలాగే మరికొన్ని పంచాయతీల్లో కూడా తప్పుడు మస్తరులతో పాటు రెండు దపాలుగా బిల్లులు కూడా చెల్లించినట్లు ఆయన తెలిపారు.

# ఉత్సవాలకు ముస్తాబువుతున్న శ్రీ కోట దుర్గ్గ అమ్మవారు





**పాలకొండ, మేజర్ న్యూస్ :** ఉత్కళాంధ్ర ఆరాధ్య ద్యైవం పాలకొండ శ్రీకోటదుర్గమ్మ దసరా ఉత్సవాలకు ముస్తబువుతుంది. దేవాదాయధర్మదాయ శాఖాధికారులు, కూటమి ప్రభుత్వ పెద్దలు సమన్వయంతో ఉత్సవాలకు ఏర్పాట్లు సాగిస్తున్నారు. ఇప్పటికే సమన్వయ కమిటీ సమావేశం ఏర్పాటు చేసి ప్రభుత్వ పెద్దలు అధికారులకు తగు సూచనలిచ్చారు. దీంతో పనులన్నీ చకచకా సాగుతున్నాయి. ప్రతి ఏటా శరన్నవరాత్రులు ఈ నెల 22 తేదీ నుంచి వచ్చే నెల 2వ తేదీ వరకు మొత్తం 11 రోజులు పాటు ఉత్సవాలు నిర్వహించనున్నట్టు ఆలయ కార్యనిర్వహణధికారి వివి సూర్యనారాయణ, ప్రధాన అర్చకులు లక్ష్మీ ప్రసాద్ శర్మ పేర్కొన్నారు.

**దర్శనాలు కోసం ప్రత్యేక ఏర్పాట్లు :** ప్రధానంగా అమ్మవారి నిజరూప దర్శనం కోసం పాలకొండ పట్టణం, గ్రామీణ ప్రాంతంతోపాటు, ఒడిషా, ఉత్తరాంధ్ర ఉమ్మడి మూడు జిల్లాల నుంచి సుమారు 50 వేలు మంది భక్తులు రానున్న అంచనాలతో దర్శనాలు కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ ఏడాది తూర్పు ప్రధాన గోపురమునకు చేరుకుని భక్తులు దర్శించుకున్నట్లు ప్లానింగ్ చేశారు.

సాధారణ భక్తులతోపాటు, ప్రముఖలకు, వృద్ధులు, వికలాంగ భక్తులు కోసం ఎటువంటి ఇబ్బందుల్లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. అలాగే ఘటాలు సమర్పణ, ప్రత్యేకంగా మొక్కులు తీర్చుకోవడానికి అన్ని సిద్ధం చేస్తున్నారు.

**22 తేదీ నుంచి దసరా మహోత్సవాలు :** శ్రీ కోటదుర్గమ్మ దసరా ఉత్సవాలు 22వ తేదీ నిజరూప దర్శనం ప్రారంభం కానున్నాయి. 22న బాలత్రిపుర సుందరిగా, 23 న గాయత్రీ దేవీ, 24న అన్నపూర్ణదేవీగా, 25న కాత్యాయిని దేవీ, 26న లక్ష్మీదేవీ, 27న లలితా త్రిపురాసుందరీ, 28న మహాచండిగా , 29న రాజరాజేశ్వరి దేవీగా దర్శనమిస్తారు. ఆక్టోబర్ 2 తేదీ వైభంగా దసరాతోపాటు, తిరు వీధి ఉత్సవం సాగిస్తారని ఆలయ అధికారులు, అర్చకులు వెల్లడిరచారు.

## విద్యార్థుల ఆరోగ్యంపై పర్యవేక్షణ ఉండాలి

**- ఆర్.బి.ఎస్.కె. పిఓ డాక్టర్ జగన్మోహన్**



**గుమ్మలక్ష్మీపురం,సెప్టెంబర్19 (మేజర్ న్యూస్) :** వసతిగృహ విద్యార్థుల ఆరోగ్యాన్ని ఎప్పటికపుడు పర్యవేక్షణ చేయాలని జిల్లా ఆర్.బి.ఎస్.కె ప్రోగ్రాం అధికారి డాక్టర్ టి. జగన్ మోహనరావు సూచించారు. శుక్రవారం ఆయన రేగిడి, దొరజమ్ము గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాలలను వైద్య సిబ్బందితో సందర్శించారు. ముందుగా సిక్ రూమ్ పరిశీలించి అక్కడ అనారోగ్యంతో ఉన్న విద్యార్థులతో మాట్లాడి ఆరోగ్య స్తితి,పొందుతున్న చికిత్సా వివరాలు రికార్డులో తనిఖీ చేశారు. ఏ ఆరోగ్య సమస్య, ప్రారంభమైన,కోలుకున్న తేదీలు,చికిత్సా వివరాలు స్పష్టంగా నమోదు చేయాలని ఆదేశించారు. సిక్ రూమ్ లో మందులు,కాలపరిమితి గమనించారు.విద్యార్థుల హిమోగ్లోబిన్ పరీక్షల నివేదికలు పరిశీలించి రక్తహీనతగా గుర్తించిన విద్యార్థుల ఆరోగ స్తితి పరిశీలించారు.హిమోగ్లోబి శాతం మెరుగు చేపడుతున్న చర్యలపై అడిగి తెలుసుకున్నారు. ఆర్.బి.ఎస్.కె స్క్రీనింగ్ పై వైద్య సిబ్బందిని ఆరా తీశారు. అనంతరం విద్యార్థులకు పలు ఆరోగ్య అంశాలపై ఫ్లిప్ చార్ట్ ఓ ద్వారా అవగాహన కల్పించారు. రక్తహీనత గుర్తించడం,నివారణ చర్యలు,ఐరన్ ఫోలిక్ యాసిడ్ మాత్రలు,పోషకాహారం ఆవశ్యకత,పరిశుభ్రత,సీజనల్ వ్యాదులు,త్రాగునీరు పై వివరిస్తూ వీటిపై విద్యార్థుల పరిజ్ఞానాన్ని తెలుసుకున్నారు.వైద్య,వసతి గృహ సిబ్బంది సమన్వయంతో ఉంటూ విద్యార్థుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు.ఈయన వెంట వైద్యాధికారి డాక్టర్ పి.ప్రవీణ్ కుమార్,హెచ్ఎమ్ వి.స్వాతి,డెమో సన్యాసిరావు,వార్డెన్లు జోగిలత, వెంకటేశ్వర రావు,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## విజయవంతంగా స్వస్త నారి స్వశక్తి పరివార్ అభియాన్

**- తనిఖీ నిర్వహించిన వైద్యాధికారి డాక్టర్ కె.కార్తీక్**

**- సంతోషపురంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహణ**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న ఉచిత వైద్య సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కె కార్తీక్ కోరారు. మండల పరిధిలోని సంతోషపురం గ్రామంలో స్వస్త్ నారీ స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగము గా శుక్రవారం రావివలస ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో ఉచిత వైద్య సేవలను అందజేశారు.ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధి కారి డాక్టర్ కె కార్తీక్ తని ఖీలు నిర్వహించారు.ఐ సి డి ఎస్ సూపర్వైజర్ పి బంగారమ్మ ఆధ్వ ర్యంలో అంగన్వాడీ వర్కర్లు పౌష్టి కాహార ప్రదర్శనను ఏర్పాటు చేశారు. పౌష్టికాహారం యొక్క ఆవశ్యకతను సూపర్వైజర్ బంగారమ్మ గర్భిణీలు, బాలింతలు మరియు ప్రజలకు తెలియజేశారు.ఈకార్యక్రమంలో భాగంగా రక్తహీనత పై అవగాహన కల్పించేందుకు పౌష్టికాహార ప్రదర్శ నను ఏర్పాటు చేశారు.అనంతరం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్ మాట్లాడు తూఉచిత వైద్య సేవలను మహిళల కొరకు ప్రత్యేకంగా ఏర్పాటు చేశామ న్నారు.మహిళలు సమాజానికి పునాదులని వారి ఆరోగ్యం పట్ల కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నాయని పేర్కొన్నారు. వైద్య శిబిరంలో తనిఖీలు నిర్వ హించడంతోపాటు ఉచితంగా మందులను అందజేయడం జరుగు తుందన్నారు.స్వస్త్ నారీ స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని ఆయా గ్రామాలలో వచ్చే నెల రెండవ తేదీ వరకు ఉచిత వైద్య శిబిరాలను నిర్వ హించడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## రామాలయ నిర్మాణానికి జయరాం ఆర్థిక వితరణ



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** మానవీయ కోణంలో ఎంతోమంది అభాగ్యులను ఆదుకున్న జయరాం, ఆధ్యాత్మిక కార్యక్రమాల్లో కూడా తన వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తూనే ఉన్నారు. మండలంలోని చోడమ్మ అగ్రహారం పంచాయతీకి చెందిన వైకాపా నాయకుడు వాళ్లే జయరాం పలు సేవా కార్యక్రమాలకు తన ఆర్థిక సహకారాన్ని అందిస్తూ పంచాయతీ అభివృద్ధికి తన వంతు ఆర్థిక సహకారాన్ని అందిస్తున్న ఉన్నారు.

అందులో భాగంగా పంచాయతీ పరిధిలో ఉన్న గైతుల చోడవరం లో శ్రీరామాలయ నిర్మాణానికి ఆర్థిక సహకారాన్ని అందించాలని ఆ గ్రామానికి చెందిన రామాలే కమిటీ నిర్వాహకులు జయరాంను సంప్రదించారు. అందుకు స్పందించిన జయరాం తన వంతు ఆర్థిక సహకారంగా రూ.10, 000 లను కమిటీ నిర్వాహకులకు అందజేసి తన దాతృత్వాన్ని చాటుకున్నారు.

## చెత్తతో సంపదను సృష్టించవచ్చు




**బాడంగి, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) :** మండలంలోని భీమవరం గ్రామంలో చెత్త సేకరణ కేంద్రాలను డిడిఓ కిరణ్ కుమార్, ఎంపీడీవో ఎస్. రామ కృష్ణ శుక్రవారం సందర్శించారు. పరిశీలన అనంతరం వారు మాట్లాడుతూ, చెత్తను సక్రమంగా వేరు చేసి, సద్వినియోగం చేస్తే పర్యావరణ పరిరక్షణతో పాటు సంపదను కూడా సృష్టించవచ్చని పేర్కొన్నారు. స్వచ్ఛత హైసేవ కార్యక్రమాలు ఈ నెల 17వ తేదీ నుండి వచ్చే నెల 2వ తేదీ వరకు అన్ని పంచాయతీల్లో నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. గ్రామాల్లో పరిశుభ్రతను ప్రోత్సహించి ప్రజలకు ఆరోగ్యవంతమైన జీవనవిధానాన్ని అందించడమే లక్ష్యమని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల పాత్ర అమూల్యమైందని పేర్కొంటూ, ప్రతి ఒక్కరూ వారిని గౌరవించాల్సిన బాధ్యత కలిగి ఉన్నారని అన్నారు. పారిశుధ్య కార్మికులకు ఆర్థిక భద్రత, కుటుంబ ఆరోగ్యంపై శ్రద్ధ చూపించాలన్నదే మనం తీసుకోవలసిన నైతిక బాధ్యత అని అన్నారు. చెత్త కుండీల ఏర్పాటుతో పాటు, చెత్త వేరు చేయడం, పర్యావరణ పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించే విధంగా వివిధ కార్యక్రమాలు చేపడతామన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావాలంటే పంచాయతీ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో పనిచేయాలని వారు సూచించారు. గ్రామస్తులకు స్పష్టమైన అవగాహన కల్పించేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి బంగారు బాబు, పారిశుధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియాతో తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి

### – డి.డి.ఓ కిరణ్ కుమార్



**బాడంగి, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) :** రసాయనిక ఎరువుల వినియోగాన్ని తగ్గిస్తూ, నానో యూరియాను పంట పొలాల్లో ప్రయోగించడం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడితో అధిక దిగుబడి సాధించవచ్చని డిడిఓ కిరణ్ కుమార్ పేర్కొన్నారు. ఎంపీడీవో ఎస్.రావార్తమకృష్ణ ఆధ్వర్యంలో శుక్రవారం పెద్ద భీమవరంలో జరిగిన గ్రామ సభలో గ్రామ ప్రజాప్రతినిధులు, పెద్దలు, రైతులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, రైతులు వ్యవసాయంలో సాంప్రదాయ పద్ధతులతో పాటు ఆధునిక శాస్త్రీయ పద్ధతులు కూడా అనుసరించి, నాణ్యమైన విత్తనాలు, సమర్థవంతమైన ఎరువుల వినియోగం పై అవగాహన పెంచుకోవాలని సూచించారు. వారు మరింతగా తెలియజేస్తూ, నానో యూరియా వంటి నూతన పరిజ్ఞానాన్ని వాడకం ద్వారా పంటల దిగుబడిని పెంచుకోవచ్చు, భూమి ఆరోగ్యం కాపాడుకోవచ్చు అని వివరించారు. రైతుల సమస్యలు వింటూ, అవగాహన కార్యక్రమాలు మరింత విస్తృతంగా చేపడతామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ సర్పంచ్ ప్రతినిధి చప్ప తిరుపతిరావు మాష్టారు, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది ఎల్వన్ వై. ఈశ్వరరావు ఐసిఆర్‌పిలు వ్యవసాయ సహాయకులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇంగ్లీష్ మెటీరియల్‌ను అందజేస్తున్న హెచ్ఎం వేణుగోపాల్



**బొబ్బిలి, సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** మండలంలోని పెంట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 8, 9 తరగతుల విద్యార్థుల కోసం డెల్టా విజయ మోహన్ రూపొందించిన ప్రత్యేక ఇంగ్లీష్ స్టడీ మెటీరియల్స్‌ను విద్యార్థులకు అందజేయడం జరిగిందని తెలిపారు. దీని వలన విద్యార్థులు ఇంగ్లీష్ సులభతరం గా చదువుకోవచ్చు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో హిందీ ఉపాధ్యాయులు చిన సత్యం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సేవలతోనే నాయకులకు గుర్తింపు

### – బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ – నెల్లిమర్లలో వాటర్ ట్యాంక్ ప్రారంభం



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** సేవా కార్యక్రమాలతోనే నాయకులకు గుర్తింపు లభిస్తోందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు రాజేష్ వర్మ పేర్కొన్నారు. నియోజకవర్గ కేంద్రం నెల్లిమర్ల పట్టణంలోని ఇందిరా కాలనీలో ఏడో వార్డు కౌన్సిలర్, బీజేపీ మండల కమిటీ అధ్యక్షుడు మైపాడ ప్రసాద్ సొంత నిధులతో ఏర్పాటు చేసిన వాటర్ ట్యాంక్, కుళాయిలను రాజేష్ వర్మ శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు సేవలకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. నిత్యం కార్యకర్తలకు అందుబాటులో ఉండాలని సూచించారు. ఈ సందర్భంగా మైపాడ సేవా కార్యక్రమాల ద్వారా మౌళిక వసతులు తీర్చడం అభినందనీయమని చెప్పారు. సేవా కార్యక్రమాలలో మైపాడ ముందుంటారని కొనియాడారు. కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర కార్యదర్శి రెడ్డి పావని, నియోజకవర్గ ఇంచార్జ్ బూర్లె శ్రీధర్, మండల ప్రధాన కార్యదర్శి ఆల్తి నల్లిబాబు, జిల్లా కార్యదర్శి నడిపేన నారాయణమూర్తి, పిన్నింటి వాసు, జనసేన పార్టీ నాయకులు అప్పికొండ రవికుమార్, రవ్వా నాని, సారిపల్లి శంకర్రావు, అదపాక చిన్నారావు, పాంద్రంకి మహాలక్ష్మి, పళని కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## “ఆరోగ్యవంతమైన మహిళ-సుస్థిర సమాజానికి అడ్డుకట్ట”





**బాడంగి, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) :** మహిళల ఆరోగ్యం సమాజ అభివృద్ధి దిశగా కీలక పాత్ర పోషిస్తుందని పాల్తేరు పిఏ సిఎస్ చైర్మన్, మాజీ ఎంపీపీ బొంతు త్రినాధ నాయుడు, ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలమ్మ అన్నారు. 8వ జాతీయ పోషణ మాసం సందర్భంగా శుక్రవారం బాడంగి మండలంలోని పలు అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ అభియాన్ కార్యక్రమాలు నిర్వహించారు. రేజేరు సెక్టార్ సూపర్వైజర్ ఏ. శ్రీదేవి ఆధ్వర్యంలో బొత్సావాని వలస అంగన్వాడీ కేంద్రంలో జరిగిన సమావేశానికి త్రినాధ నాయుడు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. రామచంద్రపురం సెక్టార్ పరిధిలో సూపర్వైజర్ వై.వి.నాగమణి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాన్ని ఐసిడిఎస్ సిడిపిఓ వరహాలమ్మ పరిశీలించారు. “మీ ఆరోగ్యం కోసం ముందుకు సాగండి-అభియాన్‌లో చేరండి” అనే నినాదంతో కార్యక్రమాలు సాగాయి. అధికారులు మహిళలకు పౌష్టికాహారమే సంపూర్ణ ఆరోగ్యానికి మూలమని సూచించారు. గర్భిణీ స్త్రీలకు సాంప్రదాయ సీమంతాలు నిర్వహించి వారిని ప్రోత్స హించారు. పౌష్టికాహారంపై అవగాహన కల్పించేందుకు ప్రత్యేక స్టాళ్లు కూడా ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాల్లో హెచ్.వి. నిర్మలాదేవి, వైద్యాధికారులు, మెడికల్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్య వ్యాపారం కాకూడదు

### ఎస్‌విఎస్ఆర్ ఫేర్వెల్‌లో చైర్మన్ నారాయణ ఉద్బోధ



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** నిరుపేదలకు నాణ్యమైన విద్యను అందించాలన్న దృక్పథంతో వెనుకబడిన ప్రాంతమైన పూసపాటిరేగలో మూడు దశాబ్దాల కిందట స్థాపించిన ఎస్వీఎస్ఆర్ డిగ్రీ కళాశాల అచంచలుగా ఎదుగుతూ ఎంతో మందిని ఉన్నత విద్యావంతులుగా తీర్చిదిద్దిందని ఆంధ్ర యూనివర్సిటీ పూర్వపు వైస్ ఛాన్సలర్ యూఏ నారాయణ విద్యార్థిని విద్యార్థులకు దిశా నిర్దేశం చేశారు. స్థానిక ఎస్ వి ఎస్ ఆర్ జూనియర్ అండ్ డిగ్రీ కళాశాల ఫేర్వెల్ వార్షికోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా నారాయణ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ కొన్ని విద్యాసంస్థలు వ్యాపార దృక్పథంతో నడుస్తున్నాయని, కానీ ఎస్ పి ఎస్ ఆర్ డిగ్రీ కళాశాల మూడు దశాబ్దాల కిందటే పేదల కోసం వెనుకబడిన ప్రాంతంలో ఉన్న విద్యాసంస్థను స్థాపించి ఎంతోమందికి విద్యా ఫలాలతో పాటు, వివిధ రంగాల్లో ఉన్నత స్థానాల్లో అధిరోహించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. విద్యాసంస్థను స్థాపించినప్పటి నుంచి ఎన్నో సేవా కార్యక్రమాలతో పాటు వెనుకబడిన విద్యార్థుల కోసం ఫీజులను కూడా విద్యాసంస్థ భరించిన విషయాన్ని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం మెరిట్ స్కాలర్షిప్ లతోపాటు ఎంతోమందికి కళాశాలలో ఉచిత ప్రవేశాలను కూడా నిర్వహించిన విషయాన్ని ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు వివరించారు. చదువు ఎంత ముఖ్యమో క్రమశిక్షణ కూడా అంతే ముఖ్యమని, సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలని ఈ సందర్భంగా నారాయణ విద్యార్థులకు ఉద్బోధించారు. అనంతరం కళాశాలలో ఇంటర్ మొదటి సంవత్సరం చదువుతున్న బత్తివలస గ్రామానికి చెందిన ఎస్ దుర్గాప్రసాద్‌తో పాటు ఎరుకొండ గ్రామానికి చెందిన మోహన్ కు భౌతిక శాస్త్రంలో 60 కి 60 మార్కులు సాధించడంతో భౌతిక శాస్త్ర అధ్యాపకులు దువ్వ పైడిరాజు సమకూర్చిన బహుమతులను చైర్మన్ నారాయణ, ప్రిన్సిపాల్ పడాల పైడి రాజులతో కలిసి బహుమతులను ప్రధానం చేశారు. అనంతరం విద్యార్థిని విద్యార్థులు అలరించిన నృత్య ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి.



# బొబ్బిలిలో ఘనంగా అన్న క్యాంటీన్ వార్షికోత్సవం



**బొబ్బిలి, సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి మరియు ఎమ్మెల్యే బేబీనాయన ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు. బొబ్బిలి పట్టణంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నేటితో ఏడాది పూర్తి చేసుకున్న సందర్భంగా గౌరవ శాసనసభ్యులు ఆర్.వీ.ఎస్.కే.కే. రంగారావు (బేబీ నాయన) ఆదేశాలు మేరకు బొబ్బిలి నియోజకవర్గ తెలుగు దేశం పార్టీ కుటుంబసభ్యుల ఆధ్వర్యంలో వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గ్రంథాలయ సంస్థ డైరెక్టర్ రౌతు రామ్మూర్తి, బొబ్బిలి పట్టణ టీడీపీ అధ్యక్షులు గెంబలి శ్రీనివాసరావు, విజయనగరం జిల్లా టీడీపీ పార్లమెంట్ వాణిజ్య విభాగం అధ్యక్షులు సుంకరి సాయిరమేష్, టీడీపీ కౌన్సిలర్లు, వార్డు ఇంచార్జులు, టీడీపీ నాయకులు మరియు కార్యకర్తలు కలిసి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు ఎమ్మెల్యే బేబీనాయన చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు.

కూటమి ప్రభుత్వం ఏర్పడినంతవరకు బేబీనాయన తన సొంత నిధులతో బొబ్బిలిలో అన్న క్యాంటీన్ ను నిర్వహించగా, క్యాంటీన్లో నిస్వార్ధంగా సేవలు అందించిన టీడీపీ శ్రేణులను సన్మానించడం జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ రాంబర్కి శరత్, మున్సిపల్ కమిషనర్ శ్రీమతి ఎల్.రామలక్ష్మి మరియు టీడీపీ నాయకులు శుక్రవారం ప్రజలకు భోజనం వడ్డించారు. అనంతరం, అన్న క్యాంటీన్ లో భోజనం చేసినవారికి, ఎమ్మెల్యే సూచనలు మేరకు స్వీటు మరియు అరటిపళ్ళు అందజేశారు. ఎంతటి పని ఒత్తిడిలో ఉన్నా అన్న క్యాంటీన్‌లి ను అనునిత్యం పర్యవేక్షిస్తూ, ప్రజలకు నాణ్యమైన భోజనం అందించేలా చూస్తున్న ఎమ్మెల్యే బేబీనాయన కి బొబ్బిలి నియోజకవర్గ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

## సేవా కేంద్రాలకే అగ్రతాంబూలం : ఎస్బీఐ ఆర్.ఎం. సాహు



**రామభద్రపురం మేజర్ న్యూస్ 19 సెప్టెంబర్ :** స్టేట్ బ్యాంకు ఆధ్వర్యంలో నడపబడుతున్న ఖాతాదారుల సేవకేంద్రాలకు అగ్రతాంబూలం ఇస్తున్నట్లు రీజినల్ మేనేజర్ సాహు తెలిపారు. బొబ్బిలి ప్రాంతీయ వ్యాపార కార్యాలయం(ఆర్‌బీవో)లో శుక్రవారం ఉమ్మడి జిల్లాల్లో వివిధ ప్రాంతాల సిఎస్‌పిలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో ఈ కేంద్రాలకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వనున్నారని కస్టమర్లు దేవుళ్ళుగా బావించి ఉత్తమ సేవలు అందించాలని ఆదేశించారు. అలాగే అన్ని ప్రభుత్వ,భీమా పథకాలు వర్తింప జేయాలన్నారు. అతి తకువ ప్రీమియంతో ఎక్కువ ప్రయోజనాలు కలిగే యోనో ఈ షీల్డ్ పథకం ద్వారా సహజ, ప్రమాద మరణాలకు 40 లక్షల వరకు భీమా సౌకర్యం తమ బ్యాంకు ద్వారా పొందే అవకాశం ఉందన్నారు. అలాగే దీని కోసం చెల్లించే ప్రీమియం కూడా క్లైయిమ్ పొందలేని పక్షంలో తిరిగి కట్టిన వాయిదా సొమ్ము కూడా తీసుకొనే సౌకర్యం ఉందన్నారు. ఈ సేవా కేంద్రాల ద్వారా గృహ,వాహన,రైతు,ముద్రా, వ్యక్తిగత,ఎడ్యుకేషన్ రుణాలతో పాటు,బంగారు ఆభరణాల తాకట్టు రుణాలకు ప్రాసెసింగ్ చేసే సౌకర్యం కల్పిస్తున్నట్లు ప్రకటించారు. అనంతరం ఉత్తమ సేవలు అందించిన సిఎస్పీలకి అవార్డ్స్ అందించారు.రామభద్రపురం సీఎస్పీ సత్యారావు పట్నాయక్ సేవలు కొనియాడుతూ ఈ ఏడాది కూడా వారి సేవలకు గాను అవార్డ్ అందజేశారు. వీరికి వరుసగా 2019 నుంచి ఇప్పటివరకు వివిధ బ్యాంకు అధికారుల చేతుల మీదుగా ఉత్తమ పెర్ఫార్మెన్స్ అవార్డులు పొందడం విశేషం. ఈ కార్యక్రమంలో ఎఫ్ఐసీ మేనేజర్ ఈశ్వరరావు, సిబ్బంది రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆమిటీ-తెర్లాం రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు



**తెర్లాం సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** ఆమెటి నుంచి తెర్లాం పోవు ఆర్అండ్‌బి రోడ్డు నిర్మాణానికి నాబార్డ్ నిధుల నుంచి కోటి 46 లక్షలు మంజూరయ్యాయి. ఈ నిధులు బొబ్బిలి నియోజకవర్గ శాసనసభ్యులు ఆర్‌విఎస్‌ఆర్‌కెకె రంగారావు (బేబీ నాయన) మంజూరుకు కృషి చేశారు. అతని కృషి మేరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు రావడం పట్ల ఆయా గ్రామ ప్రజా ప్రతినిధులు గ్రామస్తులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. ఎట్టకేలకు రోడ్డు నిర్మాణానికి టెండర్ పూర్తి చేసుకొని కాంట్రాక్టర్ తో పనులు జరిపించేందుకు సంబంధిత సంబంధిత అధికారి డిప్యూటీ ఇంజనీరు కాంట్రాక్టర్ ఆమిటి గ్రామానికి వచ్చి ప్రజాప్రతినిధులతో సమావేశమయ్యారు. త్వరలో రోడ్డు నిర్మాణానికి శ్రీకారం చుట్టుపోతున్నామని విషయాన్ని ప్రజలకు ప్రజాప్రతినిధులకు తెలియజేసారు. ఈ సందర్భంగా అధికారులతో పాటు సర్పంచ్ ప్రతినిధి కరణం లవణ కుమార్ కరణం రమేష్ తెర్లి ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.

## మార్లపల్లిలో స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ ప్రత్యేక వైద్య శిబిరం



**లక్క వరపు కోట, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) :** మండలం లోని మార్లపల్లి గ్రామంలో గురు వారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో బాగంగా ప్రత్యే వైద్య శిబిరము ఎల్ కోట పి ఎచ్ సి డాక్టర్ అనిల్ కుమార్ మార్లపల్లి గ్రామ సర్పంచ్ గోగాడ నాయకులు పర్యవేక్షణ లో నిర్వహించడం జరిగింది ఈ శిబిరం లో మహిళ లు పిల్లలు వృద్ధులు బాలింతలు మొత్తం గా 182 మంది పాల్గొన్నారు. మహిళలకు క్యాన్సర్ లక్షణాలపై అవగాహన కల్పించి ఎటువంటి టెస్ట్ లు చేస్తారో తెలియజేసారు అలాగే 60 ఏళ్ళు నిండిన మహిళలకు కెన్సర్ స్క్రీనింగ్ టెస్టులు టీబి రక్త హీనతకి సంబందించిన రక్త పరీక్షలు నిర్వహించిరోగ లక్షణాలు వున్నవారికి మందులు ఇచ్చి ఇంజక్షన్‌లు వేశారు. ఈ కార్యక్రమంలో పిఎచ్‌సి వైద్య సిబ్బంది అంగన్వాడీ ఆశ వర్కర్‌లు పాల్గొన్నారు.

## జిల్లా న్యాయమూర్తిని కలిసిన కలెక్టర్



**విజయనగరం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం.బబితను జిల్లా కలెక్టర్ ఎస్.రామ సుందర్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలుసు కున్నారు. పుష్ప గుచ్ఛాన్ని అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## ఘనంగా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ జన్మదినోత్సవ వేడుకలు



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** నెల్లిమర్ల పట్టణంలో మాజీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల నియోజకవర్గ వైఎస్సార్సీపీ సమన్వయకర్త బడ్డుకొండ అప్పలనాయుడి జన్మదినోత్సవ వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నగర పంచాయతీ అధ్యక్షుడు చిక్కాల సాంబశివరావు ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ముందుగా నగర పంచాయతీ వైస్ చైర్మన్లు సముద్రపు రామారావు, కారుకొండ కృష్ణ, ఏఎంసీ మాజీ చైర్ పర్సన్ చిక్కాల అరుణకుమారి, కౌన్సిలర్లు చిక్కాల సంతోష్ కుమార్, చిక్కాల సుమతి, బూర సుజాతతో కలిసి శ్రీ దుర్గాదేవి ఆలయంలో బడ్డుకొండ దంపతుల పేరిట ప్రత్యేక పూజలు జరిపించారు. అనంతరం చిక్కాల ఇంటివద్ద భారీ కేకు కట్ చేశారు. కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మజ్జి గణేష్, నాయకులు మద్దిల వాసు, పోలుబోతు నారాయణమూర్తి, చిక్కాల రవి, కారుకొండ హరీష్, నల్లి శ్రీను, మహంతి అప్పలనాయుడు, నౌపడ శ్రీనివాసరావు, ఇడదీసి శ్రీనివాసరావు, కనకల హైమావతి, కొండేటి కుమారి పాల్గొన్నారు.

### పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాలు ఏర్పాటుకు

## దాతలు ముందుకు రావాలి

**కొండగుంపాం ప్రాథమిక పాఠశాలలో సరస్వతి విగ్రహం ఆవిష్కరణ**



**నెల్లిమర్ల, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** పాఠశాలలో సరస్వతి దేవి విగ్రహాలను ఏర్పాటుకు దాతలు ముందుకు రావాలని ఎంఇఓలు యు సూర్య నారాయణ మూర్తి, జ్ఞానశంకర్ అన్నారు. మండలంలోని కొండగుంపాం ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం జ్ఞాన సరస్వతి విగ్రహాన్ని వారు ఆవిష్కరించారు. ఈ విగ్రహం ఏర్పాటుకు టిడిపి నాయకులు పతివాడ గోవిందరావు నిధులు సమకూర్చారు. ఎంఇఓలు మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి విగ్రహం ప్రతి పాఠశాలలో ఉండాలని చెప్పారు. విగ్రహానికి ఆర్థిక సాయమందించిన పతివాడ గోవిందరావుని అభినందించారు. విద్యార్థులు చక్కగా చదువుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం యు.శ్రీనివాసరావు, సర్పంచి పతివాడ అప్పన్న, యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పతివాడ త్రినాథ్, వార్డు సభ్యులు రెడ్డి సన్యాసినాయుడు, విద్యాకమిటీ చైర్మన్లు పల్లి అచ్చన్న, పతివాడ శంకరరావు కూటమి నాయకులు పతివాడ బుజ్జి, ఉపాధ్యాయులు జి.అప్పలస్వామి, కె.సత్తిబాబు, కె.శ్రీలత పాల్గొన్నారు.

# ముగిసిన విశ్వకర్మ జయంతోత్సవాలు

**– లోక కళ్యాణార్థం ప్రత్యేక హోదాలను నిర్వహించిన భక్తులు – ఆకట్టుకున్న సంగీత విభావరి**

**– ఊరేగింపు, స్వామివారి ఊరేగింపుతో ముగిసిన ఉత్సవాలు**



**పూసపాటిరేగ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** విశ్వబ్రాహ్మణుల ఆరాధ్య దైవం, ప్రపంచ మానవాళి భవిష్య దిక్సూచి విశ్వకర్మ డు శ్రీ పోతులూరి వీర బ్రహ్మోత్సవ జయంతోత్సవాలు భక్తి పారవశ్యంతో శుక్రవారం ముగిసాయి. స్వామివారికి పంచామృతాలతో కూడిన అభిషేకాలతో గాయత్రి దేవి కుంకుమ పూజలను ప్రముఖ శైవాంగ పండితులు బ్రహ్మశ్రీ పెరుమాళ్ల మణికంఠచార్యులు ఆధ్వర్యంలో శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ప్రపంచ లోక కళ్యాణార్థం ప్రత్యేక హోమాలను నిర్వహించగా అధిక సంఖ్య లో భక్తులు పాల్గొన్నారు. ప్రముఖ గాయకుడు తాతాచారి ఆలపించిన భక్తిరస సంగీత విభావరి ఆకట్టుకుంది. విచ్చేసిన భక్త జనావళికి అన్న సమారాధన కార్యక్రమం భారీ ఎత్తున నిర్వహించారు. అనంతరం స్వామి వారిని మేళ తాళాలతో, కోలాటాల మధ్య ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఆఖరి ఘట్టమైన అనుపవోత్సవం కార్యక్రమంలో భాగంగా స్వామివారిని గంగమ్మ ఒడిలోకి స్వామివారిని సాగనంపడంతో జయంతోత్సవాలు కార్యక్రమం ముగింపు పలికినట్లు విశ్వబ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు, గౌరవాధ్యక్షులు నాళ్లబంద రవికుమార్, కందికుప్ప చినబాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సబ్బవరపు కోటేశ్వరరావు, వర్కింగ్ ప్రెసిడెంట్ కలిగట్ల కూర్మారావు, కోశాధికారి గురజాపు శ్రీను, ఉపాధ్యక్షులు దంతినాడ ఈశ్వర్ రావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల విద్యాభివృద్ధిపై దృష్టి పెట్టాలి : ఐటీడీఏ పీవో పవార్ స్వప్నిల్ జగన్నాథ్



**సీతంపేట, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** సీతంపేట ఐటిడిఏ పరిధిలోని ఆశ్రమ పాఠశాలలు, గురుకులాల్లో చదువుతున్న గిరిజన విద్యార్థుల విద్యాభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సీతంపేట ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి పవార్ స్వప్నిల్ జగన్నాథ్ అన్నారు. శుక్రవారం ఆయన ఐటిడిఏ పరిధిలోని అన్ని పాఠశాలలప్రధానోపాధ్యాయులు, గురుకులాల ప్రిన్సిపాల్ లు, వార్డెన్ లు, హాస్టల్ వెల్ఫేర్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ఆశ్రమ పాఠశాలల్లో విద్యార్థుల అడ్మిషన్ల శాతాన్ని పెంచాలని అన్నారు. ప్రతీ సంవత్సరం విద్యార్థుల సంఖ్య పెంచడానికి ప్రధానోపాధ్యాయులు చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులందరికీ పుస్తకాలు, యూనిఫామ్ పంపిణీ చేయాలని అన్నారు. ఇంకా పుస్తకాలు పూర్తిస్థాయిలో అందని పాఠశాలలకు వెంటనే పుస్తకాలు వచ్చేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. పాఠశాలల్లో ప్రతీ గురువారం సంబంధిత ఏఎన్ఎం మరియు వైద్య సిబ్బంది పాఠశాలకు వచ్చి విద్యార్థులకు వైద్య పరీక్షలు చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.

తల్లికి వందనం డబ్బులు ఇంకా జమకాని విద్యార్థులు ఉంటే వారి సమస్యలను వెంటనే పరిష్కరించి డబ్బులు జమ అయ్యేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అన్ని పాఠశాలల్లో త్రాగునీటిని ఆర్ డబ్ల్యూ ఎస్ అధికారులతో నాణ్యత పరీక్షలు చేయించాలని సూచించారు.ఏ టి డబ్ల్యూ ఓలు క్షేత్రస్థాయిలో పాఠశాలలకు వెళ్లి విద్యార్థులకు పెడుతున్న భోజనం యొక్క నాణ్యతను పరిశీలించాలని ఆదేశించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెట్టాలని అన్నారు. పదవ తరగతి విద్యార్థులపై ఇప్పటినుండే దృష్టి పెట్టాలని, ఉత్తీర్ణత శాతాన్ని పెంచుటకు చర్యలు తీసుకోవాలని సూచించారు. వెనుకబడిన విద్యార్థులపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అన్నారు. పాఠశాల పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని సూచించారు.



ముఖ్యంగా మరుగుదొడ్లను ప్రతీరోజూ శుభ్రపరచాలని అన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడల్లో కూడా ప్రోత్సహించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ ఏపీవో జి.చిన్నబాబు, డిడి అన్నదొర, డిప్యూటీ డీఈవో రామ్మోహనరావు, ఏటీడబ్ల్యువోలు సూర్యం, మల్లికార్జునరావు, డిడి సెక్షన్ సూపరింటెండెంట్ అప్పారావు,హరగోపాల్, నాగరభూషణ్, రామాదేవి, ప్రసాద్, పీఎంఆర్సీ జీసీడివో రాములమ్మ, సీఎంవో చిరంజీవులు, అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాల్స్, హాస్టల్ వెల్ఫేర్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బడ్డుకొండ.. మీరే మాకు అండ దండ

### భోగాపురంలో మాజీ ఎమ్మెల్యే జన్మదిన వేడుకలు



**భోగాపురం, సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** రాజకీయానికి పెట్టింది పేరుగా.. మనసున్న మారాజుగా ప్రతి ఒక్కరికి కొండంత అండగా ఉండే వైకాపా మాజీ ఎమ్మెల్యే బడ్డుకొండ అప్పలనాయుడు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. భోగాపురం మండలంలోని ఉప్పాడ పేటలో మండల పార్టీ అధ్యక్షులు ఉప్పాడ సూర్యనారాయణ రెడ్డి ఆధ్వర్యంలో 55 కేజీల కేకును నాయకులు కార్యకర్తల మధ్య సందడిగా కట్ చేస్తూ జై బడ్డుకొండ అంటూ నినాదాలు చేశారు. రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే జగన్మోహన్ రెడ్డి సీఎం కావాలని, నెల్లిమర్ల నియోజకవర్గం అభివృద్ధి బాట నడవాలంటే బడ్డుకొండ ఎమ్మెల్యే అవ్వాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు వైస్ ఎంపీపీ ప్రతినిధి పచ్చిపాల గురునాథ్, జడ్పిటిసి ప్రతినిధి పడాల భాను ప్రకాష్, బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి, ఎర్ర అప్పలనారాయణ, ఉప్పాడ విజయభాస్కర్ రెడ్డి, దల్లి బంగారురెడ్డి, రెయ్యడు, శీరపు గురునాథరెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

### విశ్వకర్మ జయంతి ఉత్సవాల్లో రావుపల్లి భజన బృందంకు అవకాశం



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** బొబ్బిలి రైల్వే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వకర్మ భగవాన్ జయంతి ఉత్స వాలలో మండల పరిధిలోని రావు పల్లి గ్రామానికి చెందిన శ్రీఉమా రామ లింగేశ్వరస్వామి భజన బృందం సభ్యులకు భజన కార్యక్రమంకు ఆహ్వానించారు.బొబ్బిలిలో రైల్వే ఉద్యోగులు, అధికారులు యూని యన్ నాయకులు ఆధ్వర్యంలో విశ్వకర్మ జయంతి ఉత్సవాలను నిర్వహించారు.ఈమేరకు రావుపల్లి గ్రామానికి చెందిన శ్రీఉమా రామ లింగేశ్వర స్వామి భజన బృందం సభ్యులకు భజన కార్యక్రమం నిర్వ హించేందుకు నిర్వాహకులు ఏ రవి కుమార్, సిహెచ్ జగం తదితరులు ఆహ్వానము అందజేసిన నేపథ్యంలో భజన గురువు బంకుపల్లి సూర్య నారాయణశర్మ, సభ్యులు బొంతాడ మహేశ్వరరావు (మహేష్) ఆధ్వర్యంలో భజన గీతాలను ఆలపించారు. భజన బృందం సభ్యులు చింతాడ తవిటాచారి, త్రినాధస్వామి,టి శంకర్రావు ఎస్.సింహాచలం, శంకరమ్మ, శివున్నాయుడు,ఎం శివున్నాయుడు, నరేష్, గంగులు, పరశురాం తదితరులు భజన గీతాలు ఆలపించారు. ఈ సందర్భంగా విశ్వకర్మ జయంతి ఉత్సవ నిర్వహించిన నిర్వాహకులు భజన బృందం సభ్యులకు అభినందనలు తెలియజేశారు.

## ఘనంగా బడ్డు కొండ జన్మదిన వేడుకలు





**పూసపాటిరేగ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** మండల కేంద్రమైన పూసపాటిరేగ వైకాపా పార్టీ కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే, నెల్లిమర్ల నియోజకవర్గం వైకాపా ఇన్చార్జ్ బడ్డు కొండ అప్పలనాయుడు జన్మదిన వేడుకలు శుక్రవారం ఘనంగా జరిగాయి.

మండల పార్టీ అధ్యక్షులు పతివాడ అప్పలనాయుడు నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులతో కలిసి కేక్ కట్ చేసి సంబరాలు నిర్వహించారు. అనంతరం నిరుపేదలకు దుప్పట్లను పంపిణీ చేశారు. అంతకుముందు ఎమ్మెల్యేగా బడ్డుకొండ అప్పలనాయుడు నియోజకవర్గానికి అందించిన సేవలను గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చంటి రాజు, రమేష్ మండల యువజన నాయకులు మహంతి శ్రీనివాసరావు, మహంతి జనార్ధన రావు ,త్రినాధరావు నాగబాబు, సర్పంచులు శ్రీరామ్, సీతారాం, పలువురు కార్యకర్తలు పాల్గొన్నారు.

### ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమంలో భాగంగా

## అంగీకార్- 2025లి బ్రోచర్ విడుదల : పాల్గొన్న ఛైర్మన్ శరత్

**బొబ్బిలి, సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** ప్రధానమంత్రి ఆవాస్ యోజన - అర్బన్ 2.0 కార్యక్రమంలో భాగంగా, అంగీకార్-2025 బోచర్ ను శుక్రవారం విడుదల చేశారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు ఇల్లు లేని వారికి ఇస్తున్నటువంటి ప్రయోజనాల గురించి మరియు పిఎం సూర్య ఘర్ ద్వారా కలిగే లాభాలు గురించి, మున్సిపల్ కమిషనర్ ఎల్ రామలక్ష్మి మరియు హౌసింగ్ డిఈ వేణుగోపాల్ రావులు అవగాహన సదస్సు ద్వారా మహిళలకు వివరించడం జరిగింది. ప్రధానమంత్రి ఆవాస్ యోజన-అర్బన్ 2.0 కార్యక్రమంలో భాగంగా అంగీకార్-2025లి ద్వారా ప్రజలకు కలిగే లాభాలు గురించి అవగాహన కల్పించే నిమిత్తం, మున్సిపల్ సిబ్బంది మరియు హౌసింగ్ డిపార్ట్మెంట్ సిబ్బంది అవగాహన ర్యాలీ నిర్వహించారు.



## విద్యార్థుల్లో నైపుణ్యతను వెలికి తీయాలి : ఉపాధ్యాయులకు సూచించిన ఎంఈఓ

**తెర్లాం, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** విద్యార్థుల్లో నైపుణ్యతను గుర్తించి వారిలో ఉన్న సృజనాత్మక శక్తిని వెలికి తీయాలని మండల విద్యాశాఖ అధికారి జె.త్రినాధరావు సూచించారు. శుక్రవారం స్థానిక మోడల్ ప్రైమరీ స్కూల్ (ఆర్)ను సందర్శించారు .ఈ సందర్భంగా స్కూల్ అసెంబ్లీ నిర్వహించి పిల్లల హాజరు పట్టిక పిల్లల గల విద్యా బోధన హెూం వర్క్ కరెక్షను స్కూల్ లైబ్రరీ రీడింగ్ రైటింగ్ స్కిల్స్ డో క్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకం పనితీరు తదితర అంశాల పైన ఆయన ఆరా తీశారు. అదే విధంగా బుక్లెట్స్ స్వచ్ఛత పక్వాడి మార్కులు మరుగుదొడ్లు ఫంక్షన్నింగు తాగునీరు సదుపాయం తదితర వాటిపై కూడా దృష్టి సారించారు. మరుగుదొడ్లు పరిశుభ్రత ఎప్పటికప్పుడు పరిశీలించాలని అవి పరిశుభ్రంగా ఉండే విధంగా వాడించాలని ఉపాధ్యాయులకు సూచించారు. ఈ సందర్భంగా జరిగిన ప్రార్థన కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. కార్యక్రమంలో ఆయనతోపాటు ఎంఈఓ 2 ఆర్. పాపారావు స్కూల్ ప్రధాన ఉపాధ్యాయులు కందుల శ్రీనివాసరావు ఉపాధ్యాయులు మహిళా ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



## మెడికల్ కళాశాలను ప్రయివేటు పరం చేయడం దుర్మార్గమైన చర్య : కాంగ్రెస్ పార్టీ నాయకులు మువ్వల



**బొబ్బిలి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం తీసుకున్న పిపిపి పేరుతో ప్రభుత్వ వైద్య కళా శాలలను ప్రైవేటు పరం చేయడం చాలా దుర్మార్గమని కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి, బొబ్బిలి నియోజకవర్గం ఇంచార్జ్ మువ్వల శ్రీనివాసరావు అన్నారు.దీనివల్ల పేద బడుగు బలహీన వర్గాల పిల్లలకు అన్యాయం జరుగుతుందని, దీనివల్ల కూటమి ప్రభుత్వ నాయకులకు, బినామీలకి లాభం చేకూరుతుందని, ఇందులో చాలా పెద్ద స్కాం దాగి ఉందన్నారు. లాభాపేక్షతో తీసుకున్న ఈ నిర్ణయాన్ని వెంటనే ఉపసంహరణ చేసి పేద బడుగు బలహీన వర్గాల పిల్లలు వైద్య కోర్సులు చదువుకునే దానికి అవకాశం కల్పించాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుంది.

## స్వర్ణాంధ్ర -స్వచ్ఛాంధ్ర విజయవంతానికి కృషి చేయాలి



**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** నగరంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించాలని విజయనగరం నగరపాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆదేశించారు. మేరకు ఛాంబర్‌లో శుక్రవారం నిర్వహించిన సమావేశంలో అధికారులతో మాట్లాడారు. శనివారం ఉదయం 7:30 గంటలకు నటరాజ్ కాలనీ సింహాద్రి పార్కులో ఈ మేరకు స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఆ పార్కులో పెద్ద ఎత్తున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపడతామని చెప్పారు. అలాగే పెరటి మొక్కలు, మిద్దెపంటల ఆవశ్యకత, విస్తృత పరిచే విధానాలపై ప్రజల్లో చైతన్యం తీసుకువచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఇందుకోసం ప్రత్యేక ప్రదర్శనను కూడా ఏర్పాటు చేయాలని తెలిపారు. ఈ సమావేశంలో ప్రజారోగ్య అధికారి డాక్టర్ కొండపల్లి సాంబమూర్తి,ఈఈ ప్రసాద్, టిపిఆర్ఓ సింహాచలం, సిటీ మిషన్ మేనేజర్ సన్యాసిరావు, డిఈలు,ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

### సర్వ శిక్షా అభియాన్ ఉద్యోగులను

## రెగ్యులర్ చేయాలి.!

### విద్యాశాఖ కార్యాలయం ఎదుట ఉద్యోగులు నిరసన.!



**మెరకముడిదాం సెప్టెంబరు 19 మేజర్ న్యూస్ :** సర్వ శిక్ష అభియాన్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగులను వెంటనే రెగ్యులర్ చేయాలని మండలానికి చెందిన సర్వ శిక్ష అభియాన్ ఉద్యోగులు డిమాండ్ చేస్తున్నారు. శుక్రవారం స్థానిక మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద ఉద్యోగులు తమ డిమాండ్లతో కూడిన గోడపత్రికను విడుదల చేశారు. యస్ యస్ ఎ ఉద్యోగులకు ప్రభుత్వం రెగ్యులర్ ఉద్యోగులు మాదిరిగా ప్రతినెలా 1 వ తేదీ న వేతనాలను అందజేయాలనీ, అలాగే పెండింగ్ లో వున్న ఆగస్టు నెల జీతం వెంటనే విడుదల చేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎంటీఎస్‌తో పాటు హెచ్ ఆర్ పాలసీని అమలు చేయాలనీ వారు కోరారు. ఈ కార్యక్రమంలో పిటీఐ నవీన్ కుమార్, సీఆర్‌పిలు రాజినాయుడు, భారతి, కళ్యాణి, స్వప్న, చిన్న అప్పారావు, ఎంఐఎస్ కోఆర్డినేటర్ సత్యవతి, ఎల్‌డిఎ పైడిరాజు,మెసెంజర్ ఉగాది పాల్గొన్నారు.

# పోలీస్ లాంఛనాలతో కానిస్టేబుల్ నాగభూషణం అంతిమయాత్ర







**బాడంగి, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) :** బాడంగి మండలం గొల్లాది గ్రామానికి చెందిన కానిస్టేబుల్ నాగభూషణం (పీసీ-1406) గురువారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. ఆయన మరణవార్తతో స్వగ్రామమైన గొల్లాదిలో విషాదఛాయలు అలుముకున్నాయి. 2009 బ్యాచ్‌లో కానిస్టేబుల్‌గా సేవలు ప్రారంభించిన నాగభూషణం, అంతకుముందు విజయనగరం జిల్లాలో హోమ్‌గార్డ్‌గా విధులు నిర్వహించారు. ప్రతిభతో పదోన్నతి పొంది కానిస్టేబుల్‌గా ఎంపికై, ప్రస్తుతం తెర్లాం పోలీస్‌స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్నారు. మృతుడు బొబ్బిలిలో కుటుంబంతో నివాసం ఉండేవారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. స్వగ్రామంలో తల్లి, తండ్రి, సోదరుడు నివసిస్తున్నారు. శుక్రవారం స్వగ్రామం గొల్లాదిలో పోలీస్ లాంఛనాలతో అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ కార్యక్రమం బొబ్బిలి రూరల్ సీఐ కె. నారాయణరావు ఆధ్వర్యంలో జరిగింది. నియోజకవర్గానికి చెందిన పలువురు పోలీసు అధికారులు, సిబ్బంది పాల్గొని మృతునికి ఘనంగా నివాళులర్పించారు.

## యూరియా పంపిణీకి చర్యలు చేపడతాం

### త్వరలో పంపిణీ కి తేదీలు ప్రకటన విడుదల: తహసీల్దార్ శ్రీను



**బొబ్బిలి, సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** బొబ్బిలి మండలం యూరియా పంపిణీ కి సిద్ధం గా ఉంది అని తహశీల్దార్ ఎం శ్రీను తెలిపారు. ఈ మేరకు శుక్రవారం మండలంలోని కాశిందొరవలస ఆర్బీకె లో సుమారు 200 యూరియా బస్తాలు ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు యూరియా పంపిణీ కి వ్యవసాయ శాఖ అధికారులు తో కలిసి తేదీలను ప్రకటించడం జరుగుతుందని చెప్పారు. ఆ తేదీల్లో మాత్రమే గ్రామంలో పంపిణీ చేయడం జరుగుతుందని చెప్పారు. కావున యూరియా సరిపడా ఉందని రైతులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తహసీల్దార్ తెలిపారు.

## గురజాడ జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేర్చాలి



**విజయనగరం టౌన్ సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** మహాకవి గురజాడ రచనలు ఇప్పటికే పాఠ్యపుస్తకాలలో ఉన్నాయి కానీ ఆయన జీవిత చరిత్రను పాఠ్యాంశంగా చేరిస్తే యువతకు స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలుగు భాషా పరిరక్షణ సమితి అధ్యక్ష కార్యదర్శులు సముద్రాల గురు ప్రసాద్ ,డాక్టర్ జక్కు రామకృష్ణ పేర్కొన్నారు .గురజాడ స్వగృహం లో సమితి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ముందుగా మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మండపాక నాగలక్ష్మి చేతుల మీదుగా గురజాడ అప్పారావు విగ్రహానికి పూలమాలవేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా నాగలక్ష్మి మాట్లాడుతూ దేశమంటే మట్టికాదోయ్ ,దేశమంటే మనుషులోయ్ అనేది శాశ్వత సత్యమని, దేశమును ప్రేమించుమన్నా అంటూ దేశభక్తిని ప్రబోధించిన గురజాడను మించిన దేశభక్తుడు లేదని అభివర్ణించారు. ఇటీవల వివిధ రంగాలలో పలు పురస్కారాలు సాధించిన దాసరి తిరుపతి నాయుడు ,గెద్ద వరప్రసాద్ లకు,రవీంద్ర భారతిలో కన్యాశుల్కం నాటకం ప్రదర్శించిన ఎం.సుభద్ర దేవికి నాగలక్ష్మి పతకాలను ప్రదానం చేశారు. జాతీయస్థాయి సదస్సుకి ఎంపికైనందుకు డాక్టర్ పి స్వప్నహైందవి,మహారాజా ప్రభుత్వ సంగీత నృత్య కళాశాల ప్రిన్సిపాల్ గా ఇటీవల బాధ్యతలు చేపట్టిన డాక్టర్ మండపాక నాగలక్ష్మిలను సమితి అధ్యక్షుడు సముద్రాల గురు ప్రసాద్ ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో భాగంగా సమితి ఉపాధ్యక్షుడు కాగుపాటి నారాయణ మూర్తి, నంది పురస్కార గ్రహీత దాసరి తిరుపతి నాయుడు, బాడంగికి చెందిన కే బాబురావు, మృదు మధురమైన పద్యాలతో అలరించారు. ఈ కార్యక్రమంలో న్యాయవాది దాసరి పద్మ, గురజాడ కుటుంబీకులు ఇందిర,వెంకటేశ్వర ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నానో యూరియా-నయా యూరియాపై అవగాహన



**బొబ్బిలి, సెప్టెంబర్ 19: మేజర్ న్యూస్ :** వ్యవసాయ శాఖ ఈ ఖరీఫ్ పంట కాలంలో రైతులకు నానో యూరియా మరియు నానో డిఏపి పై చేస్తున్న ప్రదర్శన క్షేత్రాలు లేదా అవగాహన సదస్సులు నిర్వహించడం జరుగుతుందని వ్యవసాయ శాఖ ఏఓ మజ్జి శ్యాం సుందర్ తెలిపారు. ఈ మేరకు శుక్రవారం బొబ్బిలి మండలం సీతయ్య పేట గ్రామంలో ఎరువులు వలన, ఖర్చు తగ్గించుకోవాలనటువంటి భావంతో సీతయ్యపేటకి చెందిన ఆల భాస్కరరావు అనే ప్రతి రైతు వ్యవసాయ శాఖ ద్వారా తను పండిస్తున్న టువంటి 80 ఎకరాల ప్రతి పంటకు నానో యూరియా పిచికారి చేయాలని నిర్ణయించుకొన్నారు. వ్యవసాయ శాఖ ద్వారా నానో యూరియా 80 బాటిల్ని అనగా 80 ఎకరాలకు సరిపోయే విధంగా తీసుకొని ప్రస్తుతం వాడుతున్న గుళికల రూపంలో యూరియా బదులు ఈ నానో యూరియా వాడాల నిర్ణయించుకోవడం ఎంతో సంతోషదాయకం. చాలామంది రైతు లకు ఇది ఒక ఆదర్శవంతం రాబోయే కాలంలో ఈ కొత్త రకం యూరియాకి రైతులు మొగ్గు చూపుతారని ఆశిస్తున్నాను. ఇందుకుగాను దిబ్బగుడి వలస రైతు సేవా కేంద్రం వ్యవసాయ సహాయకురాలు రవళి తన రైతులను కూడా అవగాహన కల్పించడంలో ఫలితం సాధించిందని చెప్పుకోవచ్చు.

## సిరిమాను తరలింపు రూట్ సర్వే





**విజయనగరం కార్పొరేషన్ సెప్టెంబర్ 19 : మేజర్ న్యూస్ :** గంట్యాడ మండలం కొండతామరాపల్లి గ్రామం నుంచి నగరంలో హుకుం పేటకు పైడితల్లి అమ్మవారి సిరిమాను తీసుకువచ్చేందుకు నగర పాలక సంస్థ కమిషనర్ పల్లి నల్లనయ్య ఆధ్వర్యంలో రూట్ సర్వే చేశారు. నగర పాలక సంస్థ పరిధిలో ఉన్న అయ్యన్నపేట జంక్షన్ నుంచి కలెక్టరేట్, పోలీసు బ్యారెక్స్, ఆర్ అండ్ బి అతిథి గృహం, ఎత్తు బ్రిడ్జి, మయూరి జంక్షన్, రైల్వే స్టేషన్,ఎన్ సిఎస్ థియేటర్, కన్యకాపరమేశ్వరి కోవెల, ఉల్లివీధి మీదుగా ఆలయ పూజారి బంటుపల్లి వెంకటరావు నివాసం ఉండే హుకుంపేట వరకు రూట్ సర్వే చేశారు. ఈ రహదారుల మీదుగా సిరిమాను తరలించేందుకు రోడ్ల మరమ్మతులు యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని చెప్పారు. అలాగే సిరిమాను తరలింపులో ఎటువంటి ఇబ్బందులు లేకుండా స్పీడ్ బేకర్లను తొలగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర పాలక సంస్థ ఈఈ పిఎస్ వివి ప్రసాద్, డీఈ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తూరులో పౌష్టికాహారం ప్రదర్శన : ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి

## అంగన్వాడి కేంద్రాల ద్వారా పౌష్టికాహారం పంపిణీ : సూపర్వైజర్ రౌతు లక్ష్మి



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** ఎనిమిదవ రాష్ట్రీయ పోషణ మహా కార్యక్రమంలో భాగముగా మండల పరిధిలోని కొత్తూరు గ్రామం లో శుక్రవారం అంగన్వాడి కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా పోషణ మహా కార్యక్రమంలో భాగం గా గరుగుబిల్లి సెక్టార్ ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మీ పౌష్టికాహా రం యొక్క ప్రాధాన్యత గురించి ప్రజలకు వివరించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రౌతు లక్ష్మి మాట్లాడు తూ పోషణ మహాకార్యక్రమంలో భాగంగా ఆయా గ్రామాల్లోని అంగన్వాడీ కేంద్రాల ఆధ్వర్యంలో పౌష్టికాహార ప్రదర్శన ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. తద్వారా రక్తహీనతపై ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పిం చడం జరుగుతుందన్నారు.పోషణ మహా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన పౌష్టికాహార ప్రదర్శన లో ఆకుకూరలు, కాయగూరలు, గుడ్లు, శనగ ఉండలు తదితర వాటిని ప్రదర్శించడం జరుగుతుం దని సూపర్వైజర్ రౌతు లక్ష్మి పేర్కొన్నారు.

అదే విధంగా గర్భిణీలు, బాలింతలకు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందజేస్తున్న పౌష్టికా హారంను విధిగా తీసుకోవాలని కోరారు. సంపూర్ణ పోషణ అభియాన్ కార్యక్ర మంలో పౌష్టికాహార నిర్వహణపై మహిళా,శిశు సంక్షేమశాఖ ఆధ్వ ర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు.గర్భిణీలు పౌష్టికాహారం కలిగిన ఆహార పదార్థాలను తీసు కోవాలని కోరారు.ఈకార్యక్రమంలో అంగన్వాడి వర్కర్లు పి.దమయంతి, పి.లతా కుమారి, జి.నళిని, పి.కాత్యాయిని, ఎం పార్వతి, మీనాక్షి, అప్పలనరసమ్మ, అరుణ, సరస్వతి, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

## గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం.నాయక్‌ను కలిసిన ప్రిన్సిపల్ శ్రీవరం

**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) :** గుమ్మలక్ష్మీపురం ప్రభుత్వ డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలని రాష్ట్ర గిరిజన సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎం.ఎం.నాయక్‌తను స్థానిక డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీవరం కోరారు. శుక్రవారం ఆమె అమరావతిలో ఎంఎం నాయక్ ను కలిసి డిగ్రీ కళాశాల అభివృద్ధికి నిధులు మంజూరుకు వినతిపత్రం అందించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఫస్ట్ ఫేజ్ లో ఇప్పటివరకు అన్ని గ్రూపులు కలిపి 142 అడ్మిషన్స్ అయ్యాయని తెలిపారు. ఇంకా అడ్మిషన్స్ కోసం అప్లై చేసిన వాళ్ళు 15 మంది వరకు ఉన్నారని, వారి సీట్ ఆలోట్మెంట్ కు చిన్న లోపాల కారణముగా ఆగాయని చెప్పారు. మంచి తెలివైన విద్యార్థులు చేరినందుకు సంతోషాన్ని వ్యక్తం చేసారు. కళాశాలలో బోధన అనుభవం, ప్రతిభ గల అధ్యాపకులు చిత్తశుద్ధితో బోదిస్తున్నారని, విశాలమైన తరగతి గదులు, మంచి ల్యాబ్‌లు కంప్యూటర్లు ఉన్నాయని తెలిపారు. ఇంకా 90 వరకు ఖాళీగా సీట్లు ఉన్నాయని, కళాశాలలో చేరదలిచిన వారు సెకండ్ ఫేజ్‌లో అప్లై చేసుకోవాలని కోరారు. కళాశాలను ఇంకా అభివృద్ధి చేయాలనీ అదనపు తరగతి గదులు మరికొన్ని ప్రయోగశాలలు, ఓపెన్ జిమ్ లాంటి సౌకర్యాల కోసం ఆంధ్రప్రదేశ్ గిరిజన శాఖ ప్రభుత్వ కార్యదర్శి ఎం ఎం నాయక్ ను కలిసి విన్నవించారు. అందుకు ఎం ఎం నాయక్ అనుకూలముగా స్పందించారని తెలిపారు.



### తల్లిదండ్రులు విద్యార్థులకు

# మంచి పౌష్టికాహారాన్ని అందించాలి

**– ఐసిడిఎస్ జిల్లా పిడి టి.కనకదుర్గ**



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) :** తల్లి దండ్రులు తమ పిల్లలకు మంచి పోషకాహారం ఇచ్చి ఛాంపి యన్లుగా తీర్చిదిద్దాలని స్త్రీ శిశు సంక్షేమ శాఖ జిల్లా పిడి టి.కనక దుర్గ సూచించారు. రాష్ట్రీయ పోషణ మాసం కార్యక్రమంలో భాగంగా స్థానిక ఎంపిడిఒ కార్యాలయం ఆవరణంలో చిన్నారుల తల్లిదండ్రులతో శుక్రవారం సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిన్నారుల ఇంట్లో ఆయిల్ ఫుడ్ వినియోగం తగ్గించాలని కోరారు. బయట దొరికే నూడిల్స్, సమోసా, బిర్యానీ వంటి ఆహార పదార్థాలకు, జంక్ ఫుడ్ కు పిల్లలను దూరంగా ఉంచాలని అన్నారు. పార్వతీపురం మన్యం జిల్లాలో 470 మంది థైరాయిడ్ తో బాధపడుతున్నారని అన్నారు. స్వచ్ఛమైన పోషకాహారం అందించి పిల్లలను ఆరోగ్యంగా ఉంచాలని ఆమె కోరారు.

# తాడికొండ పిహెచ్‌సీ ఆధ్వర్యంలో మెడికల్ క్యాంపు నిర్వహణ



**గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) :** గుమ్మ లక్ష్మీపురం మండలం ఎల్విన్పేట గ్రామంలో తాడి కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో శుక్రవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాలతో వ్యాధులతో బాధపడుతున్న రోగులు వచ్చి వైద్య పరీక్షలు చేయించు కున్నారు. అనంతరం మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తాడికొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యులు డాక్టర్ అభిలాష్, తమ సిబ్బంది పాల్గొన్నారు.

### కొత్తపల్లి పాఠశాలలో

# విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

– హెచ్‌ఎం త్రినాధరావు, గౌరు నాయుడు, ఈశ్వరరావు, రామకృష్ణ

– స్వచ్ఛ విద్యాలయం కోసం నిరంతరం కృషి



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** స్వచ్ఛ పక్వాడ కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలోని మండల పరి షత్ ప్రాథమిక ఉన్నత పాఠశాలలో శుక్రవారం విద్యార్థులకు వ్యాసరచన పోటీలను నిర్వహించారు.అదే విధం గా విద్యార్థులకు ఉపన్యాసము క్విజ్ చిత్రలేఖనం స్వచ్ఛతపై మోడల్స్ తయారు చేసే విధానంపై విద్యార్థు లకు పోటీలను నిర్వహించడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యా యులు త్రినాధరావు తెలిపారు. చేతులు కడగడం యొక్క ప్రాముఖ్య త గురించి వివరించారు.విద్యార్థుల ను పాఠశాలలోనే కాక ఇంటిలో కూడా పరిశుభ్రత పాటించేలా ప్రోత్సహించడం జరుగుతుంద న్నారు.స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లక్ష్యంలో భాగంగా పలు కార్యక్రమాలను నిర్వ హించడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యా యులు ఎం గౌరునాయుడు, ఆర్ ఈశ్వరరావు, సిఆర్‌ఎంటి బోను రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దూరులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం

**– పరిశీలించిన ఎంపీడీవో జి.పైడితల్లి**



**గరుగుబిల్లి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పెద్దూరు గ్రామ పంచాయతీల్లో శుక్రవారం డ్రైడే ఫ్రైడే కార్యక్రమంను నిర్వ హించారు.ఈసందర్భంగా గ్రామ పంచాయతీ సర్పంచ్ మచ్చ నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లమునాయుడుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఫ్రైడే ఫ్రైడే కార్య క్రమంను మండల పరిషత్ అభివృద్ధి అధికారి జి పైడితల్లి, ఈ వో పీ ఆర్ డి ఎల్ గోపాలరావులు పరిశీలించా రు.అదే విధంగా ఫ్రైడే ఫ్రైడే కార్య క్రమంలో భాగంగా గ్రామ పంచాయతీ కార్యదర్శి బంటు అప్పారావు ఆధ్వ ర్యంలో నిర్వహించిన ర్యాలీలో ఎంపీడీవో జి పైడితల్లి, సర్పంచ్ మత్స నారాయణమ్మ, ఉప సర్పంచ్ తెర్లి ఎల్లంనాయుడు,ఈ వో పీ ఆర్ డి ఎల్ గోపాలరావులు పాల్గొని పరిసరా ల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన కల్పించారు.అనంతరం ఎంపీడీవో పైడితల్లి మాట్లాడుతూ ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా గ్రామ పంచాయతీలోని పక్కా కాలువల్లో ఆయిల్ బాల్స్ రిలీజ్ చేశారు. పంచాయతీ పరిధిలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ఉండేలా పూర్తిస్థాయిలో పారిశు ధ్యం మెరుగు పరచాల్సి ఉందని పేర్కొన్నారు. పక్కా కాలువల్లో దోమల నివారణ మందును పిచికారి చేయించడంతో పాటు బ్లీచింగ్ వేయించాలని తెలి పారు.పక్కా కాలువల్లో పూడికలు, తొలగింపు పనులు చేపట్టడంతో పాటు గ్రామపంచాయతీ శివార్లలో ఉన్న పిచ్చి మొక్కలను తొలగించా లని పేర్కొ న్నారు.ఈకార్యక్రమంలో తదితరులు గ్రామ పంచాయతీ కార్య దర్శి బంటు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా విశ్వకర్మ జయంతి మహోత్సవాలు

**– అధిక సంఖ్యలో పాల్గొని పూజలు నిర్వహించిన భక్తులు**



**పాలకొండ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** పట్టణంలో శ్రీ మద్విరాట్ విశ్వకర్మ జయంతి మహోత్సవములు శ్రీ సనారి విశ్వేశ్వర విశ్వ బ్రాహ్మణ స్వర్ణకార సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిం చారు. విశ్వకర్మ జయంతి సందర్భంగా బుధవారం స్వామి వారి విగ్రహ ప్రతిష్ట, కలశ పూజ, గాయత్రి సమేత శ్రీ విశ్వ కర్మ మరియు పంచ బ్రహ్మల అర్చన మరియు ఆరాధాన కార్యక్రమం నిర్వహించారు. గురువారం ప్రాత కాలమున స్వామి వారి మేలు కొలుపు మరియు పూజ కార్యక్రమాలు, భక్త బృందం తో భజన కార్యక్రమాలు నిర్వహించారు. శుక్రవారం దంపతులచే ప్రత్యేక పూజ కార్యక్రమాలు, దంపతుల చే ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. సాయంత్రం ఉద్వాసన మరియు తిరువీధి మహోత్సవం అతి వైభవం గా నిర్వహించారు.విశ్వకర్మ జయంతి కు విగ్రహాన్ని 12వ వార్డు కౌన్సిలర్ ప్రతినిధి కోడెం విజయకుమార్ (బాబీ)అందించారు. ఈ కార్యక్రమం కు విశ్వ బ్రాహ్మణ సంఘం నాయకులు, సభ్యులు, అధిక సంఖ్య లో పాల్గొని స్వామివారి తీర్థప్రసాద లు స్వీకరించారు.ఈ కార్యక్రమం లో టేకి ప్రసాద్, టేకి రామకృష్ణ, టేకి ఉమ, టేకి శంకరచారి,కాకినాడ శ్రీను, గోన్నాభక్తుల ప్రకాష్,సోమేష్, కిరణ్ తదితరులు హాజరయ్యారు.

## రక్తదానం చేసి ప్రాణదాతలు కండి : డీఎస్పీ రాంబాబు



పాలకొండ, మేజర్ న్యూస్ : స్థానిక ఏరియా ఆసుపత్రిలో రక్తదానంపై అవగాహన ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ ర్యాలీ కి ముఖ్యఅతిథిగా పాలకొండ డీఎస్పీ రాంబాబు హాజరై జెండా ఊపి ఈ కార్యక్రమాన్ని ప్రారంభిం చారు. ఈ సందర్భంగా ఆయన రక్తదానం చేయడం వల్ల నలుగురికి ప్రాణదాతలుగా ఉంటారని అన్నారు.ప్రతి మూడు నెలలకి ఒకసారి రక్తదానం చేయడం వల్ల ఆరోగ్యవంతంగా ఉంటామని ఈ సందర్భంగా ఏరియా ఆసుపత్రి సూపరిండెంట్ కే చిరంజీవి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ ఆసుపత్రి ఆర్ఎంఓ డా.రవికుమార్ డా.వాగ్దేవి, డా.శివకుమార్ సాకేతే సత్యనారాయణ, సత్యం నాయుడు నర్సింగ్ విద్యార్థులు పాల్గొన్నారు.

### నేడు మండల కేంద్రంలో

## మన డబ్బులు-మన లెక్కలుపై భారీ ర్యాలీ

**- హాజరుకానున్న డి.ఆర్.డి.ఏ పిడి ఎం.సుధారాణి**

**- వెలుగు ఏపిఎం పెదిరెడ్ల అప్పల నాయుడు వెల్లడి**



గరుగుబిల్లి ,సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ : స్వయం సహాయక సంఘాలకు సంబంధించిన కార్యకలాపాలు ఇకపై పక్కాగా ఉండనున్నాయి. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం మన డబ్బులు-మన లెక్కలు పేరిట ప్రత్యేక యాప్ ను తీసుకువచ్చిన నేపథ్యంలో ఈకార్యక్రమంపై మహి ళా సంఘాల సభ్యులకు, ప్రజలకు అవగాహన కల్పించేందుకు మండల కేంద్రంలో శనివారం వెలుగు ఆధ్వ ర్యంలో భారీ ర్యాలీ నిర్వహించను న్నారు.మన డబ్బులు మన లెక్కలు కార్యక్రమంకు సంబంధించి వెలుగు ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న భారీ ర్యాలీలో పార్వతీపురం మన్యం జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ (డి ఆర్ డి ఎ)ప్రాజెక్టు డైరెక్టర్ ఎం సుధారాణి హాజరు కానున్నారని మండల వెలు గు ఏపిఎం పెదిరెడ్ల అప్పలనాయు డు తెలిపారు.వెలుగు క్లస్టర్ కోఆర్డి నేటర్లు (సి సి)లు చందాన తిరుపతి రావు, బొంగు రామినాయుడు, వడిశాపు లక్ష్మణరావు, తోయక చంద్రమోహన్, కోటిపల్లి మరియ దాసు తోపాటు గ్రామ పంచాయతీల పరిధిలోని వెలుగు వివోఏలు, మహి ళా సంఘాల సభ్యులు మన డబ్బులు-మన లెక్కలు కార్యక్రమంపై ర్యాలీ నిర్వహించనున్నామని ఏపిఎం అప్పలనాయుడు పేర్కొన్నారు.

## సూర్యనారాయణశర్మకు ఘన సన్మానం

**- శాలువ కప్పి సన్మానించిన నిర్వాహకులు**



గరుగుబిల్లి, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ : మండల పరిధి లోని రావు పల్లి గ్రామానికి చెందిన శ్రీఉమా రామ లింగేశ్వర స్వామి భజన బృందం గురువు బ్రహ్మశ్రీ బంకుపల్లి సూర్య నారా యణశర్మను బొబ్బిలి రైల్వే ఇంజనీరింగ్ విభాగం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. బొబ్బిలి రైల్వే ఇంజనీరింగ్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన విశ్వ కర్మ జయంతి ఉత్సవాలలో భాగంగా శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి భజన బృందం సభ్యులు భజన గీతాలను ఆలపించారు.కార్యక్రమం అనంతరం రైల్వే ఉద్యోగులు, అధికారులు, యూనియన్ నాయకులు భజన గురువు సూర్యనారాయణ శర్మకు శాలువ కప్పి ఘనంగా సన్మానించా రు.గ్రామ పంచాయతీ సర్పంచ్ బొంతాడ మహేశ్వరరావు (మహేష్)తో పాటు భజన బృందం సభ్యులు, చింతాడ తవిటాచారి, త్రినాధ స్వామి, టి.శంకర్రావు, ఎస్.సింహాచలం, శంకరమ్మ, శివున్నాయుడు ఎం శివున్నాయుడు, నరేష్, గంగులు, పరశు రాం, చింతాడ రుద్రకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నాణ్యమైన విద్య, ఆహారం అందించాలి

### ఏజెన్సీ ప్రాంతాల్లో రక్తహీనత సమస్యలు లేకుండా పటిష్ట చర్యలు



**గుమ్మలక్ష్మీపురం/ కురుపాం, సెప్టెంబర్ 19(మేజర్ న్యూస్) :** ప్రభుత్వ జూనియర్ కళాశాలలు, పాఠశాలల్లో చదివే విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మంచి పోషకాలు కలిగిన ఆహారాన్ని అందించాలని జిల్లా కలెక్టర్ డా.ఎన్.ప్రభాకర రెడ్డి తెలిపారు. విద్యార్థినుల్లో రక్తహీనత సమస్యలు లేకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. శుక్రవారం ఆయన జియ్యమ్మవలస, కురుపాం, గుమ్మలక్ష్మీపురం మండలాల్లో జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డితో కలిసి విస్తృతంగా పర్యటించారు. ముందుగా ఆయన కురుపాంలోని ఏపీ.గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్సియల్ పాఠశాల, జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించారు. ప్రతీ విద్యార్థినికి తొమ్మిది పాయింట్ల కంటే రక్తం తక్కువ ఉండరాదని అన్నారు. క్యారెట్, మునగాకు, పోషకాలు కలిగిన ఆహారంతో మంచి ప్రయోజనం ఉన్నందున, వాటిపై దృష్టి



సారించాలని పేర్కొన్నారు. వయసుకు తగిన బరువు, ఎత్తుతో పాటు ఆరోగ్యంగా ఉండాలంటే రక్తహీనత ఉండరాదని కలెక్టర్ స్పష్టం చేశారు. రక్తహీనత సమస్యలు ఉన్న అమ్మాయిలకు సరైన పౌష్టికాహారం అందించిన పిదప, మరోసారి హిమోగ్లోబిన్ టెస్ట్ చేయించాలని గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు కృష్ణవేణి, విద్యా శాఖ అధికారులకు మార్గదర్శకాలను జారీచేశారు. ఈ సందర్భంగా హాస్టల్ విద్యార్థులకు త్వరగా హెచ్బీ పర్సెంటేజ్ పెరిగేలా చర్యలు తీసుకోవాలని కురుపాం సీహెచ్సీ వైద్యునికి ఫోన్ ద్వారా కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కురుపాంలోని ఏపీ మోడల్ స్కూల్, జూనియర్ కళాశాలను కలెక్టర్ సందర్శించి మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులకు వడ్డిస్తూ, విద్యార్థులతో కలిసి భోజనం చేసి ఆహార నాణ్యత ప్రమాణాలను రుచి చూశారు. విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధించాలని ఆదేశించారు. అందుకు తగిన ప్రణాళికలు ఇప్పటినుంచే సిద్ధం చేసుకోవాలని సూచించారు. లాగ్ బుక్ ను పరిశీలించి, అంబులెన్సు లో ఉన్న పరికరాలు,ఎమర్జన్సీ కిట్ తదితర వాటిని క్షుణ్ణంగా తనిఖీ చేశారు. రోగులకు సత్వర సేవలు అందించాలని ఆరోగ్య సిబ్బందిని ఆదేశించారు. అనంతరం ఎగువ తాడికొండ జలపాతాలను పరిశీలించారు. అలాగే కొత్తగూడ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించి విద్యార్థులతో ముచ్చటించారు. ఈయన వెంట ప్రత్యేక ఉప కలెక్టర్ పి.ధర్మచంద్రారెడ్డి, జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డా. జి.నాగభూషణరావు, సీహెచ్సీ వైద్యాధికారి డా. డి. చైతన్య, గిరిజన సంక్షేమ శాఖ ఉప సంచాలకులు ఆర్.కృష్ణవేణి, కురుపాం ఏపీ.గిరిజన సంక్షేమ బాలికల రెసిడెన్సియల్ జూనియర్ కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ పి.అనురాధ, కురుపాం, గుమ్మలక్ష్మీపురం, జి .ఎం. వలస ఎంపీడీవోలు జే. ఉమామహేశ్వరి పి. శ్రీనివాసరావు, ఎన్. ధర్మారావు, ఏటి డబ్ల్యూ ఓ ఎల్.రజిని, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్లు సౌకర్యాలు లేని డోలి మోతలు ఉన్న గ్రామాలకు తక్షణమే రోడ్లను మంజూరు

**- విలేకరుల సమావేశంలో మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎన్.ప్రభాకర్ రెడ్డి**



గుమ్మలక్ష్మీపురం, సెప్టెంబర్ 19 (మేజర్ న్యూస్) : మన్యం జిల్లాలో 264 డోలి రోడ్లకు అంబులెన్స్ సౌకర్యం కల్పిం చడమే లక్ష్యంగా పెట్టుకున్నట్లు పార్వతీ పురం మన్యం జిల్లా కలెక్టర్ డాక్టర్. ఎన్. ప్రభాకర్ రెడ్డి అన్నారు. గుమ్మలక్ష్మీపురం ఏజెన్సీ పర్యటన అనంతరం శుక్రవారం రాత్రి స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడారు. రోడ్డు సౌకర్యము లేని, డోలిమోతలు ఉన్న గ్రామాలకు బీటీ రోడ్లు నిర్మించడం తక్షణ కర్తవ్యంగా పెట్టుకోవడం జరిగిందన్నారు. ప్రభుత్వం నుండి వచ్చే నిధులుతో దశలవారీగా రోడ్ల నిర్మాణం చేపట్టి వైద్య సదుపాయం కల్పించే విధంగా ప్రణాళికలు తయారు చేస్తున్న మన్నారు. వచ్చే వారంలోనే రోడ్లు మంజూరు చేసి ఎస్టిమేట్లు పనులు ప్రారంభిస్తామని అన్నారు. తాడికొండ పంచాయతీలో కొండపైన ఉన్న మూడు గ్రామాలకు వెళ్లి పరిశీలించడం జరిగింది అన్నారు. మన్యం జిల్లాలో ప్రకృతి సహజ సిద్ధమైన, సుందరమైన దృశ్యాలు ఉన్నాయని, విభిన్నమైన అడవులు, జలపాతాలు ఉన్నాయన్నారు. ఈ ప్రాంతంలో టూరిజం అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నట్లు చెప్పారు. తాడికొండ జలపాతం సందర్శించడం జరిగింది అన్నారు. తాడికొండ జలపాతం ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా అన్ని రకాల సౌకర్యాలు కల్పించే విధంగా పనులు చేపడతామన్నారు. జిల్లాలో ఎక్కడ కూడా యూరియా సమస్య లేదన్నారు. మన్యం జిల్లాకు 21 మెట్రిక్ టన్నులు యూరియా అవసరం కాగా 19 మెట్రిక్ టన్నులు యూరియా వచ్చిందన్నారు. రైతులు యూరియా తక్కువగా వాడకం చేస్తే ఆరోగ్యం బాగుంటుందన్నారు. జీ డి పిక్కల కొనుగోలుకు గిరిజన యువత ముందుకు వస్తే ప్రోత్సహిస్తాం అన్నారు. ఆసక్తిగా ఉన్న యువతకి ప్రత్యేక శిక్షణ కూడా ఇచ్చి ఈ ప్రాంతం లో జీడి కొనుగోలు చేసే విధంగా ఉపాధి కల్పిస్తామని చెప్పారు. జిల్లాలో ప్రతి సమస్యను దశలవారీగా పరిష్కరించి మన్య ప్రాంతం అభివృద్ధికి కృషి చేస్తానని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ వెంట జాయింట్ కలెక్టర్ సి.యశ్వంత్ కుమార్ రెడ్డి, గిరిజన సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కృష్ణవేణి, ఇంచార్జ్ తాసిల్దార్ ఎన్.శేఖరం, ఇన్చార్జి ఎంపీడీవో శ్రీనివాసరావు ఉన్నారు.

# ఎల్.కోటలో 22 నుంచి దేవి నవరాత్రి ఉత్సవాలు శ్రీహరి శర్మ

**లక్క వరపు కోట, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్) :** లక్క వరపు కోట మండల కేంద్రం లోని శ్రీ సీతారామాలయం లో ఈ నెల 22 నుంచిఅక్టోబర్ 4 వ తేది వరకు శ్రీ దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు గ్రామస్తులు శ్రీ గురు బృందంసభ్యులు ఆధ్వర్యంలో ఎస్ కోట నియోజకవర్గం ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి రాంప్రసాద్ దంపతుల ఆర్థిక సహాయం తో నిర్వహించడం జరుగుతుంది అని వేద పండితులు అక్కా జోస్యుల శ్రీ హరి శర్మ తెలిపారు ఈ నవరాత్రి ఉత్సవాలతో పాటు శ్రీ వెంకటేశ్వర దివ్యోత్సవాలు కూడా నిర్వహించడం జరుగుతుంది అని ఈ సందర్భంగా 22 వ తేది నుంచి ప్రతి రోజు ప్రత్యేక పూజలు భక్తి కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు ప్రతి రోజు నాద స్వరం సుప్రభాత సేవ గణపతి సుబ్రహ్మణ్యేశ్వర అర్చన విశేష హోమాలు బాగవత్తోత్తమ ల చరిత్ర ప్రవచన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు 22 వ తేది కలశ స్థాపన సర్వ దేవతారాధన అగ్నిప్రతిష్ట గణపతి హోమం తో ఉత్సవ పూజలు ప్రారంభం అవుతాయి అని 4 వ తేది న ఎమ్మెల్యే దంపతుల ఆధ్వర్యంలో అన్న సమారాధన గ్రామ ప్రదక్షిణతో ఉత్సవాలు ముగుస్తాయి అన్నారు అమ్మ వారు ఈ నవరాత్రులు వివిధ అవతారాలలో పూజలు అందుకుంటుంది అని ఈ ఉత్సవ పూజాలలో ప్రజలందరూ పాల్గొని అమ్మ వారు అలాగే వెంకటేశ్వర్ల స్వామి ఆశీస్సులు పొందాలనిశ్రీ హరి శర్మ సూచించారు.



# పత్రికా స్వేచ్ఛను హరిస్తున్న కూటమి ప్రభుత్వం

**-వైపాకా జిల్లా అధికార ప్రతినిధి కోట గోవిందరావు**



**ఆమదాలవలస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రజలకు ,ప్రభుత్వానికి మధ్య వారధిలా నిలిచే పత్రికా స్వేచ్ఛను కూటమి ప్రభుత్వ హరిస్తుందని వైకాపా జిలా అధికార ప్రతినిధి కోట గోవిందరావు అన్నారు. ఆమదాలవలస పట్టణంలో గురువారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వ తప్పిదాలను ప్రశ్నిస్తూ, నిజాలను నిర్భయంగా ప్రచురించే సాక్షి పత్రికపై, యాజమాన్యం జర్నలిస్టులను వేధింపులకు గురి చేయడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. మీడియా స్వేచ్ఛను హరించే హక్కు కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. రెడ్ బుక్ రాజ్యాంగానికి నిదర్శంగా చంద్రబాబు పాలన సాగుతుందన్నారు. ప్రజాస్వామ్యానికి వ్యతిరేకముగా కూటమి అరాచకాలు ప్రశ్నించే గొంతును అణచివేయడం మానుకోవాలని హితవు పలికారు. వాక్ స్వాతంత్ర్యాన్ని , భావ ప్రకటన స్వేచ్ఛను హరిస్తూ రాజ్యాంగ విరుద్ధంగా దాడులు చేయడం, అక్రమ కేసులు బనాయించడం దుర్మార్గమన్నారు. ప్రశ్నించే గొంతును అణచివేసే ప్రభుత్వాలు ఎంతకాలం మనుగడ సాగించలేవన్నారు. చంద్రబాబుపాలనలో పేద విద్యార్థులకు వైద్య విద్య అందని ద్రాక్షగా మారిందన్నారు. ప్రతీ ఒక్కపేద విద్యార్థులకు వైద్య విద్యను చేరువ చేయాలనే సంకల్పంతో మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కళాశాలను ఏర్పాటు చేస్తే వాటిని ప్రవేటీకరణ చేసేందుకు కూటమి ప్రభుత్వం ప్రయత్నిస్తోందన్నారు. సుదీర్ఘ అనుభవం ఉందని ప్రగల్భాలు పలుకుతున్న చంద్రబాబు నాయుడు ఒక్క మెడికల్ కళాశాలను అయినా ప్రభుత్వపరంగా తీసుకువచ్చారా అని ప్రశ్నించారు. మెడికల్ కాలేజీలను ప్రవేట్ వ్యక్తుల చేతుల్లో పెడితే ఊరుకునేది లేదన్నారు. రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి పతనం తప్పదన్నారు.

# స్వయం సహాయక సంఘ సభ్యులు అక్షరాస్యురాలిగా ఉండాలి

**: పలాస మున్సిపల్ కమీషనర్ రామారావు**



**పలాస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** పలాస కాశీబుగ్గ మున్సిపాలిటీ పరిధిలో గల ప్రతి స్వయం సహాయక సంఘాల సభ్యురాలు అక్షరాస్యులుగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ నడిపేన రామారావు కోరారు.జిల్లా వయోజన విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం పలాస-కాశీబుగ్గ మున్సిపల్ కార్యాలయంలో పొదుపు సంఘాలలో గల మహిళా నిరక్షరాస్యులను గుర్తించి వారిని అక్షరాస్యులుగా మార్చే విధంగా పొదుపు సంఘాల ఆర్పీలు మరియు వాలంటరీ టీచర్ల కు శిక్షణా కార్యక్రమాన్ని కమిషనర్ రామారావు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పలాస కాశీబుగ్గ పరిధిలో సుమారు 5 వేలు మంది నిరక్షరాస్యులను గుర్తించామని వారిని అక్షరాస్యులుగా చేసే కార్యక్రమంను రూపకల్పన చేసామన్నారు. 10 మందితో కలిసి ఒక గ్రూపు ను ఏర్పాటు చేసి వారితో ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుంచి రాత్రి 7 గంటల వరకు శిక్షణను నిర్వహించి ఈ కార్యక్రమాన్ని జియో టాగింగ్ చేయవలసి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ పి లకు, వాలంటరీ టీచర్లకు శిక్షణ ఇచ్చేందుకు గాను ప్రభుత్వ ఉపాధ్యాయులను ఇద్దరిని నియమించి వారికి కూడా శిక్షణ ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో నిరక్ష రాస్యులను బోధించడానికి అనువుగా 6 రకాల పుస్తకాలను ప్రభుత్వం సరఫరా చేయడం జరిగిందని తెలిపారు. ఈ వాలంటరీ టీచర్లకు శిక్షణా కార్యక్రమంకు గాను స్థానిక సాయి కోలని ప్రభుత్వ పాఠశాల నుండి ఇద్దరు ఉపాధ్యాయులను ప్రభుత్వం నియమించిందని,అలాగే సమాజంలోని అందరికీ జీవితాంతం నేర్చుకోవడానికి అవగాహనకై మహిళా సంఘంలో నిరక్షరాస్యులుగా ఉన్న మహిళలను అక్షరాస్యులుగా తీర్చిదిద్దేందుకు రోజుకు రెండు గంటల పాటు వంద రోజులు ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతుందని కమిషనర్ నడిపేన రామారావు తెలిపారు.ఈ శిక్షణా కార్యక్రమంలో మెప్మా సిబ్బంది, ఆర్పీలు, సి ఎల్ ఆర్ పి లు మరియు వాలంటరీ టీచర్లు పాల్గొన్నారు.

# ఉల్లాస్ అక్షర ఆంధ్రపై శిక్షణలు



**సారవకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండల సమావేశ భవనంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేసిన ఉల్లాసర ఆంధ్ర శిక్షణ కార్యక్రమం ఎంఈఓ ఎంవి రమణ అధ్యక్షతన ప్రారంభించారు వీటి ముఖ్య ఉద్దేశం ప్రతి ఒక్కరూ అక్షరాస్యులు తీర్చిదిద్దేందుకు ఈ కార్యక్రమం అన్నారు శ్రీకాకుళం జిల్లాలో 11,20700 మంది పెద్దవారు నిరక్షరాస్యులుగా ఉన్నారని వీరి కోసం గ్రామాల్లో11207 మంది విద్యా వాలంటీర్లను నియమించినట్లు 100 రోజుల్లో అక్షర జ్ఞానవిద్యాభ్యాసం నేర్పించినట్లు తెలియజేశారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2 కే భూలక్ష్మి ఏపీవో నారాయణరావు ఏపిఎం శ్రీనివాస్ బాబా శిక్షణ డిఆర్పిలు బి గణేష్ జి చంద్రమోహన్రావు ఉపాధ్యాయులు విద్య వలంటీర్లు పాల్గొన్నారు ఈ శిక్షణ బ్యాచ్లవారీగా రెండు రోజులు ఉంటుందన్నారు.

# ప్రకృతి సాగుతో పంటలకు మేలు

**- రైతులు ఈ క్రాప్ నమోదు చేసుకోవాలి**

**- మండల వ్యవసాయ అధికారి మధుసూదన రావు**



**చింతపల్లి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రకృతి సాగుతో అధిక దిగుబడులు సాధ్యమని చింతపల్లి మండల వ్యవసాయ అధికారి మధుసూధన రావు అన్నారు. మండలంలోని గంజి గెడ్డ గ్రామంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వ హించారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ గిరి రైతులకు రసాయ నిక ఎరువులతో కలుగు అనర్థాలు, పకృతి సాగుతో కలిగే మేలు, పంటల దిగుబడి తదితర అంశాలను రైతులకు వివరించారు.అలాగే రైతులు సెప్టెంబర్ 30వ తేదీ లోగా తప్పనిసరిగా ఈ - క్రాప్ నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ - క్రాప్ నమోదు చేసుకున్న రైతులకు మాత్రమే ప్రభుత్వ పథకాలు వర్తిస్తాయని, ఇందులో భాగంగా అన్నదాత సుఖీభవ, ఎరువులు, విత్తనాలు రాయితీపై యంత్రాలు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్య క్రమంలో వి హెచ్ ఎ శోభన్, రైతులు పాల్గొన్నారు.

## పశువులకు గాలికుంటు నివారణ టీకాలు



**ఆమదాలవలస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** పశువులకు ముందస్తుగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయించాలని పశు సంవర్ధక శాఖ సహాయ సంచాలకులు రోణంకి ఆనందరావు తెలిపారు. సరుబుజ్జిలి గ్రామంలో పశువులకు శుక్రవారం ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేశారు. పశువులకు వ్యాధి రాకముందే నివారణకు టీకా కార్యక్రమం ముందస్తుగా ప్రభుత్వం అమలు చేస్తుందని తెలిపారు. పశు పోషకులు తప్పనిసరిగా అన్ని పశువులకు వ్యాక్సిన్ వేయించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏం సి డైరెక్టర్ ప్రతినిధి ఎండ రామారావు, బెండి శ్రీనివాసరావు, కూన రమణ,పాతిన శ్రీనివాసరావు, చింతాడ తేజ, ధనుంజయ, పాడి రైతులు పాల్గొన్నారు.

## వరి పంట తెగుళ్ళకు సస్యరక్షణ చర్యలు అవసరం



**ఆమదాలవలస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఖరీఫ్ సీజన్ లో వరి పంటకు ఆశించే తెగుళ్లపై రైతుల అప్రమత్తంగా ఉండాలని జిల్లా వనరుల కేంద్రం వ్యవసాయ అధికారి వై.సురేష్ , ఆమదాలవలస మండల వ్యవసాయాధికారి యం. మోహన రావు సూచించారు. ఆమదాలవలస మండలం నిమ్మతోర్లవాడలో ప్రధానమంత్రి రాష్ట్రీయ కృషి వికాస్ యోజన పథకంలో భాగంగా శుక్రవారం రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు మోతాదుకు మించి ఎరువులు వాడకం చేయరాదని, సిఫార్సు మేరకే ఎరువులను వినియోగించాలని తెలియజేశారు. అధికమాపాదులో ఎరువులు వినియోగించడం వలన వరి పంటకు తెగుళ్లు సోకే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. వరి పంటలో తెగుళ్ళ నివారణకు తగిన సస్యరక్షణ చర్యలు పాటించాలని చెప్పారు. రైతులు తప్పనిసరిగా తమ పంటలను ఈ క్రాప్ లో నమోదు చేసుకోవాలని తెలియజేశారు. వ్యవసాయ సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

## ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు సద్వినియోగం చేసుకోండి



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సెప్టెంబర్ 15 నుండి అక్టోబర్ 15 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించే ఉచిత గాలికుంటు వ్యాధి నివారణ టీకాలను ఆడి రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల పశు వైద్యాధికారులు డా. లఖినేని కిరణ్ కుమార్, డా. మెండ ప్రజ్ఞ చ్కైతన్య తెలిపారు. దీనిలో భాగంగా శుక్రవారం మండలంలోని పాకివలస, మెండపేట, పొన్నాడపేట, సాలిపేట, మామిడివానిపేట, గురువెల్లిపేట, కిష్టుపురం, తర్లిపేట, కొత్తపలి గ్రామాల్లో గాలికుంటు వ్యాధి నివారణ టీకాల కార్యక్రమం నిర్వహించారు. అలాగే చౌదరి కొత్తూరు, హరిశ్చంద్రపురం, దంత, వెంకన్నపేట, బడ్డిపేట, చలమయ్యపేట గ్రామాల్లో పశుసంవర్ధక శాఖ సిబ్బంది సక్రియంగా పాల్గొని 612 పశువులకు ఉచిత టీకాలు వేశారు. ఈ సందర్భంగా గాలి కుంటివ్యాధి లక్షణాలను, వాటి వల్ల కలిగే నష్టాలను రైతులకు వివరించారు.

## బి వి ఎస్ ఆర్ రోడ్డుపై వంతెన పనులు చేస్తున్న కాంట్రాక్టర్‌పై చర్యలు తీసుకోవాలి: సిఐటీయు



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రజలకు ఇబ్బంది లేకుండా రోడ్డు పనులు చే పట్టాలని సిఐటియూ జిల్లా కార్యదర్శి ఆర్ రాము, మండల కన్వీనర్ కే సోమునాయుడు డిమాండ్ రోడ్డు పైవంతన పనులు చేస్తున్న కాంట్రాక్టర్ ఏ మోటారు వాహనాలు, ఆటోలు, లారీలు ,బస్సులు, మనుషులు ఎలా వెళ్లాలో తెలిపే మార్గదర్శకాలు ఎక్కడ పాటించడం లేదు దీంతో ఎక్కడ ఏ గొయ్యా ఏ ఫెల్లర్ ఉందో తెలియక తరచు ప్రమాదాలను బారిన పడుతున్నారు నిన్నకాక మొన్న బ్రాండ్ఎక్స్ బస్సు అనకాపల్లి రూట్లో కూరుకుపోయి బ్రాండిక్స్ కార్మికులకు ప్రమాదం తప్పింది తరచూ ఇలాంటి ఘటనలు రోజు జరుగుతున్న కాంట్రాక్టర్, ప్రభుత్వం, ఆర్ అండ్ బి అధికారులు పట్టించుకోకుండా ఇష్టానుసారం వ్యవహరిస్తున్నారు కాబట్టి వెంటనే అధికారులు రోడ్డు పనులు నిర్వహిస్తున్న ప్రాంతంలో ఒకవైపు దారి ఇచ్చి బాడీకెర్లు ఏర్పాటు చేసి ప్రజల ప్రాణాలు కాపాడాలని సిఐటియు అచ్చుతాపురం మండల కమిటీ డిమాండ్ చేస్తున్నది. ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు కర్రీ నాయుడు, ఆదారి నాగేశ్వరరావు, లాలం సత్యనారాయణ.

## స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం

**- పాల్గొన్న గెడ్డం బుజ్జి**



**పాయకరావుపేట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని గుంటపల్లి గ్రామంలో శుక్రవారం స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జనసేన నియోజకవర్గ ఇన్చార్జ్ గెడ్డం బుజ్జి పాల్గొన్నారు.గ్రామంలో 852 స్మార్ట్ రేషన్ కార్డులు విడుదల చేసినట్టు తెలిపారు.గెడ్డం కన్నబాబు,పంచాయతీ కార్యదర్శి సునీత,కరెడ్ల దొరబాబు,జనసేన ఉమ్మడి విశాఖ జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు,రేషన్ డీలర్ సత్యనారాయణ,వెల్ఫేర్ అసిస్టెంట్ కృపారావు, గ్రామ పెద్దలు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## నూతన ఎండిఓను కలిసిన బిజెపి నేతలు



**రావికమతం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** నూతన ఎండిఓగా బాధ్యతలు స్వీకరించిన ఓ మహేష్ ను శుక్రవారం బిజెపి నాయకులు కలిసి సత్కరించారు. మండల పరిషత్ అభివృద్ధికి అవసరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గూటల చిన్న, కార్యదర్శి సత్యనారాయణ, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గల్లా రాజేశ్వరరావు పాల్గొన్నారు.

## బి ఎన్ రోడ్డు మరమ్మతులు ఇక చేయలేం

**చీఫ్ ఇంజనీర్ ముందే చేతులెత్తేసిన కాంట్రాక్టర్**



**రావికమతం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** బియన్ రోడ్డు మరమ్మతులు ఇక చేయలేమని రోడ్లు భవనాలు శాఖ చీఫ్ ఇంజనీర్ విజయశ్రీ ముందే కాంట్రాక్టర్ చేతులెత్తేశారు. న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో అనకాపల్లి జిల్లాలో నిర్మాణంలో ఉన్న రోడ్ల స్థితి పరిశీలించేందుకు శుక్రవారం ఆమె ఇక్కడికి వచ్చారు. ఈ సందర్భంగా గర్నికం మేడివాడ తదితర గ్రామాలలో బియన్ రోడ్డుపై ఏర్పడ్డ భారీ గుంతలు ను పరిశీలించి తక్షణం మరమ్మతులు చేయాలని మండల టిడిపి నాయకులు రాజాన కొండనాయుడు, కోమటి శంకర్రావు, గొర్ల సాంబశివ వగ్రపు వెంకట నరసింహమూర్తి, గోకివాడ రమణ తదితరులు కోరారు. ద్విచక్ర వాహనదారులు ఈ గుంతల్లో పడి ప్రమాదానికి గురవుతున్నారని, భారీ వాహనాలు కూరుకుపోయి ట్రాఫిక్ అంతరాయం కలుగుతుందని చీఫ్ ఇంజనీర్ విజయశ్రీ దృష్టికి తెచ్చారు. ఈ నేపథ్యంలో ఆమె వెంట ఉన్న కాంట్రాక్టర్ వెంకటేశ్వరరావును తక్షణం ఈ గుంతలను పూడ్చాలని ఆదేశించారు. ఈ రోడ్డు నిర్మాణానికి మూడేళ్ల క్రితం ఖర్చుపెట్టిన 10 కోట్ల రూపాయలు లో ఇంతవరకు ఒక రూపాయి కూడా రాష్ట్ర ప్రభుత్వం చెల్లించలేదని ఇకపై ఎటువంటి పనులు చేయలేమని కాంట్రాక్టర్ స్పష్టం చేశారు. ఈ సమాధానానికి మండిపడ్డ ఆమె గుంతలు పూడ్చ లేని యెడల కాంట్రాక్ట్ రద్దు చేసుకోవాలని సూచించారు. అనంతరం విలేఖరులతో ఆమె మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా న్యూ డెవలప్మెంట్ బ్యాంక్ నిధులతో నిర్మాణంలో ఉన్న. పనులకు సుమారు 130 కోట్ల వరకు బకాయిలు ఉన్న మాట వాస్తవమేనన్నారు. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి నిధులు విడుదలకు కృషి చేస్తామన్నారు. అప్పటివరకు రోడ్డుపై ఏర్పడ్డ గుంతలు తాత్కాలిక మరమ్మతులు చేయాలని కాంట్రాక్టర్లను కోరేమన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు పాల్గొన్నారు.

## 164 మంది మహిళలకు వైద్య పరీక్షలు



**దేవరాపల్లి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో చింతలపూడి గిరిజన గ్రామంలో శుక్రవారం స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ ఈ. పూజ్య మేఘన ఆధ్వర్యంలో ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కుటుంబ సంక్షేమ శాఖ ద్వారా రెండు వారాలపాటు స్త్రీల ఆరోగ్యం పెంపొందించే లక్ష్యంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఆయుష్ వైద్యాధికారిణి గ్రీష్మ మాట్లాడుతూ మహిళలు కిశోర బాలికల ఆరోగ్యాన్ని పరిశీలించి గుండె జబ్బులు, మధుమేహం, నోటి క్యాన్సర్, గర్భాశయ క్యాన్సర్, రొమ్ము క్యాన్సర్ వంటి సమస్యలకు వైద్య సలహాలతో పాటు చికిత్స అందించారు. రక్త పరీక్షలు చేసి మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో 164 మంది మహిళలు వైద్య పరీక్షలు చేయించుకున్నారు. ఈ వైద్య శిబిరంలో సర్పంచులు, సిహెచ్ఓ ఎం. ఆనంద్, హెల్త్ సూపర్వైజర్ జి. కె పుష్పరాజ్, ఎంఎల్ హెచ్ పి లు, ఏఎన్ఎంలు, ఆశ కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయ నిర్మాణానికి విరాళాలు ఇచ్చిన టిడిపి నేతలు

**రావికమతం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో తట్టబంద పంచాయితీ శివారు బూరుగు పాలెంలో నిర్మాణంలో ఉన్న గంగమ్మ తల్లి ఆలయానికి పంచాయతీకి చెందిన పలువురు టిడిపి నేతలు శుక్రవారం 60వేలు విరాళం అందించారు. ఎంపీటీసీ శేషు, మాజీ సర్పంచ్ నాయుడు, దేవర అప్పలనాయుడు తదితరులు విరాళాలు అందించారు.



## కార్గిల్ పార్క్‌ను సుందరీకరిస్తాం : కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు

**- పార్క్ పరిసరాలను పరిశీలించిన కేంద్ర మంత్రి**

**- పదిహేను రోజుల్లోగా డిజైన్లు పూర్తి చెయ్యాలని ఆదేశాలు**

**- ఈలోగా మట్టి లోడింగ్, డ్రైనేజి సమస్యలు పూర్తి చెయ్యాలని స్పష్టం చేసిన కేంద్రమంత్రి**

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం నగరంలోని ఎపిహెచ్బి కాలనీ కార్గీల్ పార్క్ ను శుక్రవారం నాడు కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. జెడ్పి సమావేశ మందిరంలో స్వాభిమాన్ గ్రీవెన్స్ కార్యక్రమం నుండి నేరుగా పార్క్ ను సందర్శించిన మంత్రి.. క్షేత్ర స్థాయి పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా స్థానికులు అక్కడి ఇబ్బందులను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. పార్క్ నిర్వహణ సక్రమంగా లేదని, పార్క్ లో ఏర్పాటు చేసిన చిల్డ్రన్ పార్క్ రీడింగ్ రూమ్, వాకింగ్ ట్రాక్ పూర్తిగా నిరుపయోగంగా మారాయని, డ్రైనేజి వ్యవస్థ సరిగ్గా లేకపోవడంతో పార్క్ లో నీరు నిలిచి ఇబ్బందులు పడుతున్నామని తెలిపారు. కనీసం చిన్నారులు ఆడుకోవడానికి కూడా అనువుగా లేదని, వర్షాకాలంలో ఇబ్బందులు మరింత రెట్టింపు అవుతాయని అక్కడి పరిస్థితులను మంత్రికి వివరించారు. స్థానికుల వాదనను విన్న మంత్రి.. పార్క్ సుందరీకరణకు హామీ ఇచ్చారు. అక్కడే ఉన్న కలెక్టర్, జాయింట్ కలెక్టర్ తో మాట్లాడి అభివృద్ధి చెయ్యాలని కోరారు. సుడా నుండి నిధులు తీసుకుని బ్యుటిఫికేషన్, చిల్డ్రన్ పార్క్, రీడింగ్ రూమ్, కార్గిల్ థీమ్ తో, జవాన్ బొమ్మలతో కూడిన విగ్రహాలను నెలకొల్పాలని



ఆదేశించారు. పదిహేను రోజుల్లోగా ఈ సుందరీకరణకు సంబంధించి డిజైన్లు పూర్తి చెయ్యాలని కోరారు. ఈలోగా డ్రైనేజి సమస్యలు, పార్క్ లో నీరు నిలుస్తున్న చోట మట్టిని నింపే కార్యక్రమాలు చెయ్యాలని ఆదేశించారు. కేంద్ర మంత్రి సూచనలను నమోదు చేసుకున్న మున్సిపల్, హార్టికల్చర్, సుడా అధికారులు అందుకు తగిన చర్యలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మాన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృధ్వీ రాజ్ కుమార్, తెలుగుదేశం పార్టీ నాయకులు అరవల రవీంద్ర, కొర్ను నాగార్జున ప్రతాప్, దుంగ భాస్కర్, బస్వా నానీ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలనుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలి

**: జిల్లా ఎస్పీ మహేశ్వర రెడ్డి**



**పలాస, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్:** ప్రజలనుంచి వచ్చిన అర్జీలను సత్వరమే పరిష్కరించాలని జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి సంభందిత శాఖ అధికారులను ఆదేశించారు.కాశీబుగ్గ పోలీసు స్టేషన్ ఆవరణంలో నిర్వహించిన ప్రజా గ్రీవెన్స్ లో వివిధ సమస్యలపై ప్రజలు నుంచి జిల్లా ఎస్పీ కె.వి.మహేశ్వర రెడ్డి ఐపీఎస్.అర్జీలు స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ ప్రజల నుంచి వచ్చిన అర్జీలను సత్వర పరిష్కారానికి పోలీసు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలోని కాశీబుగ్గ,టెక్కలి సబ్ డివిజన్ పరిధిలో వివిధ ప్రాంతాల నుంచి ప్రతి శు క్రవారం కాశీబుగ్గ పోలీసు స్టేషన్ లో ప్రత్యేకంగా నిర్వహిస్తున్న పబ్లిక్ గ్రీవెన్స్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు నిర్వహించిన ప్రజా పిర్యాదులు కార్యక్రమంలో ఆయా పరిసర ప్రాంతాల నుంచి వచ్చిన పలువురు పిర్యాదు దారులు తమ వినతి పత్రాలను అందజేశారు.అర్జీలు స్వీకరించిన వినతులను జిల్లా ఎస్పి స్వయంగా పరిశీలించి సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని అక్కడికక్కడే ఆదేశించారు. ఈ ప్రజా పిర్యాదులల్లో పౌర సంబంధాలు,కుటుంబ,ఆస్తి గొడవలు, మోస పూరితమైనవి ఇతరత్రా అంశాలపై పలు ఫిర్యాదులు ప్రజల వద్ద నుంచి జిల్లా ఎస్పీ కెవి మహేశ్వర రెడ్డి స్వీకరించారు.

## పెండింగ్‌లో ఉన్న ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలి

**- జీవో నెంబర్ 77 రద్దు చేయాలి**

**- విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో కూటమి ప్రభుత్వం విఫలం**




**పలాస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం పెండింగ్ లో ఉన్న 6 వేల 4 వందలు కోట్ల రూపాయల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని, జీవో నెంబర్ 77ను రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు కే.సాయికుమార్ డిమాండ్ చేశారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి పిలుపులో భాగంగా శుక్రవారం కాశీబుగ్గ గాంధీ విగ్రహం వద్ద ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయికుమార్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జిఓ నెంబర్ 77 ను వెంటనే రద్దు చేయాలని, పి పి విధానంలో 10 మెడికల్ కాలేజీలు కార్పొరేట్ వ్యక్తులకు లీజుకి ఇవ్వడాన్ని తక్షణమే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే పెండింగ్ లో ఉన్న 6400 కోట్ల ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు విడుదల చేయాలని, 2020-21,22,23 విద్య సంవత్సరంలో పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు కళాశాల యాజమాన్యం ఇవ్వకుండా కుంటి సాకులు చెబుతున్నారని అన్నారు. కళాశాలలకు ప్రభుత్వం నుంచి ఫీజు రీయింబర్స్మెంట్ డబ్బులు పడలేదని, అవి పడితేనే విద్యార్థులకు సర్టిఫికెట్లు అందజేస్తామని కళాశాల యాజమాన్యాలు తెలియజేస్తున్నారని పేర్కొన్నారు. కళాశాలలు నడుపుకోవాలన్నా కూడా పాఠాలు చెప్పే అధ్యాపకులకు జీతాలు ఇవ్వాలని.. అలా ఉన్న సందర్భంలో రాష్ట్ర ప్రభుత్వం నుంచి కళాశాలకు విద్యార్థులకు రావాల్సిన బకాయిలు 6400 కోట్లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.పేద విద్యార్థులకు ఉన్నత చదువులు దూరం చేసే జీవో నెంబర్ 77 రద్దు చేయాలని,విద్యార్థులందరికీ ఫీజు రీయింబర్స్మెంట్ అందక 77 జీవో ఉండడం వల్ల యూనివర్సిటీ కేంద్రాల్లో ఉన్నత విద్యకు విద్యార్థులు రాష్ట్రంలో దూరమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ యువగళం పాదయాత్రలో ఇచ్చిన హామీలకు 2 సంవత్సరాలు గడువవుతున్నదని తక్షణమే విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఫీజు రీయింబర్స్మెంట్ వెంటనే బకాయిలను విడుదల చేసి డిగ్రీ మరియు ఇంజనీరింగ్ కళాశాలలు మరియు విద్యార్థుల భవిష్యత్తు కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ నాయకులు సోమేశ్, రవికుమార్, కిరణ్ రాజు తదితరులు పాల్గొన్నారు.

**జిల్లా వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శి**

## జామి వెంకట్రావుకు సన్మానం..



**నరసన్నపేట, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:** జిల్లా కళింగ వైశ్య సంఘ ప్రధాన కార్యదర్శిగా ఇటీవల ఎన్నుకోబడ్డ జామి వెంకటరావును మబగాం, కిల్లం వైశ్య సంఘ అధ్యక్షులు, ప్రతినిధులు శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైశ్య సంఘ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించాలని, జిల్లా ప్రధాన కార్యదర్శిగా ఉత్తమ సేవలందిస్తూ వైశ్య కుల అభివృద్ధికి దోహదపడాలని విజ్ఞప్తి చేశారు. జామి వెంకట్రావు సామర్థ్యంలో వైశ్య కుల పేదలకు పెద్ద ఎత్తున సహాయ సహకారాలు అందించాలని విజ్ఞప్తి చేశారు. తనకు సన్మానించిన కిల్లాం మబగాం వైశ్య సంఘ పెద్దలకు జామి వెంకట్రావు కృతజ్ఞతలు తెలియజేశారు. తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ సంఘ అభివృద్ధికి ఉంటాయని అన్నారు..

## మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశ అభివృద్ధికి సాధ్యం

**సిడిపిఒ వంశీ ప్రియ**




**సారవకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం చీడిపూడి గ్రామ అంగన్వాడీ కేంద్రం వద్ద ఎనిమిదవ జాతీయ పోషణ మాసోత్సవాలను పురస్కరించుకొని దీనిలో భాగంగా ఈ కార్యక్రమం నిర్వహించగా అంగన్వాడి సిహెచ్ వంశీ ప్రియ పాల్గొని ఆరోగ్యవంతమైన మహిళ అభివృద్ధి చెందిన భారతదేశానికి పునాది అని మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే దేశ అభివృద్ధికి సాధ్యమని మరియు శక్తివంతమైన మహిళ ఆరోగ్యవంతమైన కుటుంబం అవుతుందన్నారు పోషణ మాసోత్సవాలు కార్యక్రమాల ముఖ్య ఉద్దేశం గురించి ఆహారపు అలవాట్లుపౌష్టికాహారం ఆకుకూరలు కాయగూరలు మునగ కూర చిరుధాన్యాలు రుణ ధాన్యాలు ఆహారంగా వినియోగించుకోవాలని గర్భిణీ స్త్రీలు బాలింతలు గురించి తీసుకోవలసిన ఆహారం జాగ్రత్తలు గురించి మరియు ఏ వయసులో ఎంత పరిమాణం ఆహారం తీసుకోవాలని చక్కెర ఉప్పు నూనె తగ్గించుకోవాలని ప్రస్తుతం అందరూ బయట వంటకాలు ఆయిల్ తో కూడిన వంటకాలు బిర్యానిలు స్నాక్స్ ఫాస్ట్ ఫుడ్స్ తినడం తగ్గించుకోవాలని ఆరోగ్యం కోసం మరికొన్ని విషయాలను తెలియజేశారు ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ నిక్కు వెంకట కృష్ణారావు జనసేన నాయకులు కొరదు రామసేకర్ రావు అంగన్వాడి సిబ్బంది పాల్గొన్నారు ఈనెల 17వ తేదీ నుండి అక్టోబర్ 16 వరకు పోషణ మాసోత్సవాలు కార్యక్రమాలు కొనసాగుతుందని తెలిపారు.

## రోడ్డెక్కిన మురుగు నీరు...



**నరసన్నపేట, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని మారుతి నగర్ శివారు లక్ష్మీ నగర్ లో మురుగు కాలువ నీరు రోడ్డు మీదకు వచ్చి చేరింది. మురుగుకాలువ నీరు రోడ్డు మీదకు చేరడంతో దుర్గంధముతో పాటు బురద వల్ల స్థానిక వీధివాసులు ఇబ్బందులకు గురవుతున్నారు. మురుగు నీరు పారుదల కాలువలు ఆక్రమణల వల్ల తమకు ఇటువంటి పరిస్థితి దాపురించిందని సోషల్ మీడియా గ్రూపులలో ఆవేదన వెళ్ళగక్కుతున్నారు. గ్రామ పంచాయతీ అధికారులు కనీస సదుపాయాలు కల్పించడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మురుగునీటి కాలువను ఆక్రమించుకున్న వారిపై అధికారులు ఎటువంటి చర్యలు చేపట్టడం లేదని మురుగు నీరు వెళ్లేందుకు మార్గము లేక రోడ్డుపైకి చేరుతుందని, తమ సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. అధికారులు స్పందించాలని వేడుకుంటున్నారు..

## విశ్వకర్మ పూజలో టిడిపి నాయకులు..



**నరసన్నపేట, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట పట్టణంలోని విశ్వకర్మ జయంతోత్సవం సందర్భంగా నిర్వహించిన పూజా కార్యక్రమంలో నరసన్నపేట టిడిపి నాయకులు గొద్దు చిట్టిబాబు, బోయిన సతీష్, తాళాభక్తుల గోవిందరావు, శుక్రవారం పాల్గొన్నారు.

## పంచాయితీలపై యువతకు అవగాహన



**పాతపట్నం, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:** గిరిజన యువతకు పంచాయతీల పై అవగాహన కల్పిస్తున్నట్టు కొత్తూరు వెలుగు ఏరియా కోఆర్డినేటర్ నాగరాజ్ తెలిపారు. శుక్రవారం మెలియాపుట్టి మండలం లోని ఇల్లాయి పురం పంచాయతీ పరిధిలోని అంపురం, గొట్టిపల్లి, కేరాసింగి ఇల్లాయిపురం గ్రామాల గిరిజన యువతకు గ్రామ పంచాయతీ,వార్డు మెంబర్లు విధులపై అవగాహన కల్పించారు. అలాగే 73 వ రాజ్యాంగం ప్రకారం గ్రామ పంచాయతీ చేయు అభివృద్ధి కార్యక్రమాలు ,గ్రామ సభ యొక్క విశిష్టత పంచాయతీ సమావేశాలు, కమిటీలు వాటి తాలూకా ప్రాముఖ్యతను గూర్చి తెలిపారు.గ్రామ పంచాయతీలలో చర్చించవలసిన అంశాలు పంచాయతీలు 29 అభివృద్ధి కార్యక్రమాల గురించి,సర్పంచ్, వార్డు మెంబర్ల యొక్క విధులు,భాద్యతలు గూర్చి తెలిపారు. ఈ కార్యక్రమంలో రిసోర్స్ పర్సన్ దాసునాయుడు కమ్యూనిటీ కోఆర్డినేటర్ రంగారావు , మొబలైజర్లు హరిశ్చంద్రుడు, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

# మెడికల్ క్యాంప్‌లో 100 మందికి మందులు పంపిణీ



**అచ్యుతాపురం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** చీమలపల్లి గ్రామంలో స్వస్థ నారి స్వశక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది గ్రామ జనసేన అధ్యక్షులు సియాద్రి రవి, పేయ్యల గిరి గుర్రాల శివ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మరియు గ్రామం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి మహిళ విలేజ్ హెల్త్ క్లినిక్ సేవలు వినియోగించుకోవాలని దాని ద్వారా క్యాన్సర్ వ్యాధి లక్షణాలను వైద్య సిబ్బంది కనిపెట్టి క్యాన్సర్ వ్యాధిని ఆరంభంలోనే అరికట్టవచ్చు అని తెలిపారు ఈ మెడికల్ క్యాంపులో సుమారుగా 100 మంది వైద్య పరీక్షలు చేయించు కున్నారు వారికి అవసరమైన మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పేయ్యల గిరి, సియాద్రి రవి , గుర్రాల శివ గ్రామ సచివాలయ సిబ్బంది కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్ స్థల సమస్యకు పరిష్కారం చూపండి



**రావికమతం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండల కేంద్రం దీర్ఘకాలంగా ఎదుర్కొంటున్న డంపింగ్ యార్డ్ స్థల సమస్యకు పరిష్కార మార్గం చూపాలని కూటమి నాయకులు తాసిల్దార్, ఎండిఓ లకు శుక్రవారం వినతి పత్రాలు అందించారు. దిన దిన అభివృద్ధి చెందుతున్న మండల కేంద్రానికి డంపింగ్ యార్డ్ కు స్థలం లేక గ్రామంలో సేకరించిన చెత్తను తాసిల్దార్ ఆఫీస్ పక్కన పోగులుగా వేస్తున్నారు. దీనివలన ఈ కార్యాలయంతో పాటు సమీపంలో ఉన్న హైస్కూల్ విద్యార్థులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ విషయాన్ని గతంలో తాసిల్దార్ దృష్టికి తీసుకురాగా రెండు మూడు ప్రాంతాల్లో ప్రభుత్వ స్థలాన్ని కేటాయించారు. ఇక్కడ చెత్త వేయడానికి పలు అడ్డంకులు ఎదురయ్యాయి. రోజులు గడుస్తున్న దీనికి పరిష్కార మార్గం లేకపోవడంతో పంచాయతీ సర్పంచ్ పై ఒత్తిడి పెరుగుతుంది. డంపింగ్ యార్డ్ స్థల సమస్య పరిష్కారం చేయాలని ఇరువురు అధికారులను కూటమి నాయకులు కోరారు. రాజీమార్గం ద్వారా నే ఈ సమస్యకు చెక్ పెట్టవచ్చునని అధికారులు సూచించారు.

# మెడికల్ కళాశాల వద్ద ధర్నా నిర్వహించిన వైసీపీ నాయకులు

**నర్సీపట్నం, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:** ప్రభుత్వ మెడికల్ కళాశాలు ప్రైవేటీకరణ చేయవద్దంటూ మాకవరపాలెం మెడికల్ కళాశాల ప్రాంతంలో శుక్రవారం వైసీపీ శ్రేణులు నిరసన చేపట్టారు. మెడికల్ కళాశాల పీపీపీ విధానాన్ని రద్దు చేయాలని, ప్రైవేటుపరం చేయవద్దంటూ మెడికల్ కళాశాల నిర్మాణం వద్ద నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నర్సీపట్నం మాజీ ఎమ్మెల్యే పెట్ల ఉమాశంకర్ గణేష్ మాట్లాడుతూ ఏదైతే మెడికల్ కళాశాలలను పీపీపీ విధానంలో ప్రైవేటీకరణ చేసే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. 2019 నాటికి రాష్ట్రంలో కేవలం 12 మెడికల్ కళాశాలలు మాత్రమే ఉన్నాయన్నారు. మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి సీఎం అయిన తర్వాత రాష్ట్రంలో 17 మెడికల్ కళాశాలలు మంజూరయ్యాయని, అందులో నర్సీపట్నం ఒకటన్నారు. ఇప్పటికే 60 శాతం పనులు పూర్తయిన మెడికల్ కళాశాల కూటమి నాయకుల కంటికి కనిపించకపోవడం విచిత్రంగా ఉందని ఎద్దేవా చేశారు. తమ స్వార్థ ప్రయోజనాల కార్పొరేట్ లకు అందగా నిలుస్తూ జీవోలు తేవడం అన్యాయం అన్నారు. పేదలకు అందవలసిన వైద్య విద్య, వైద్యంపై కక్షగట్టి పెత్తందారులకు అప్పచెపుతుందని దుయ్యబట్టారు.. పేదవాడికి



అందుబాటులో వైద్యం దక్కాలని అలాగే వైద్య వృత్తిని చదవాల్సిన విద్యార్థులకు మేలు కలిగించాలని ఉద్దేశంతో ఆనాటి ముఖ్యమంత్రి వైయస్. జగన్మోహన్ రెడ్డి రాష్ట్రంలో 17 కళాశాలలను ఏర్పాటు చేస్తే ప్రస్తుత ప్రభుత్వ అవి ప్రైవేటుపరం చేయాలనుకోవడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా ఈ నిర్ణయాన్ని విరమించుకోవాలన్నారు. లేదంటే ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం నుంచే కాకుండా జిల్లా నలుమూలలు నుంచి వచ్చిన నాయకులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# వాహన మిత్ర దరఖాస్తు సమయం పెంచాలి

**కొయ్యూరు, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** కొయ్యూరు టిడిపి ఎస్టి సెల్ మండల ప్రధాన కార్యదర్శి జంపా వెంకటరమణ విజ్ఞప్తి ప్రభుత్వం వాహన మిత్రకు సమయం కేటాయించినప్పటికీ. కొన్ని సచివాలయాల్లో సాంకేతిక సమస్యలు కారణంగా సైట్ ఓపెన్ అవ్వక అనేక రకాల సాంకేతిక సమస్యల వల్ల దరఖాస్తులు ఆన్లైన్ చేయడం ఆలస్యం అవుతుందని ఆయన కోరారు. ప్రభుత్వ అధికారులు ఆటో డ్రైవర్ల పై మానవత దృక్పథంతో వాహన మిత్రకు దరఖాస్తు చేసుకోవడానికి గడువు పెంచాలని జంప వెంకటరమణ పత్రికాప్రకటన ద్వారా కోరారు.



# మూలపేటలో అభివృద్ధి పనులు



**మునగపాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలో మూల పేట గ్రామములో పంచాయతీ 15వ ఆర్థిక సంఘం నిధులతో ఆంజనేయస్వామి గుడి నుండి కోయిలాడ లక్ష్మీబాయి ఇంటి వరకు మరల అక్కడ నుండి బీసెట్టి మురళి ఇంటి వరకు ఆ వీధి మొత్తం కొళాయి పైప్ లైన్ లేక చాలా ఇబ్బందులు పడేవారు ఈరోజు కొత్తగా పైప్ లైన్ వేయుటకు సర్పంచ్ బీసెట్టి గంగ అప్పలనాయుడు మరియు పంచాయతీ పాలకవర్గ%శీ% ఆధ్వర్యంలో భూమి పూజ చేయడం జరిగింది ఈ కార్యక్రమములో పంచాయతీ సెక్రటరీ మొల్లేటి గంగాధర్ వార్డు మెంబర్లు ఎల్లపు హైమవతి నాయుడు బీసెట్టి నారాయణమూర్తి ఆదారి సత్యనారాయణ ఆదారి సన్యాసినాయుడు మొల్లేటి గోవిందరావు కుటమి నాయకులు ఎల్లపు రాజేశ్వరరావు బి శెట్టి నాగేశ్వరరావు సరగడం నాగేశ్వరరావు ఆదారి కాశీ రావు గ్రామ పెద్దలు కోయిలాడ లక్ష్మీబాయి కాంగ్రేగుల నాగేశ్వరరావు ఆదారి జగన్నాధరావు ఎల్లపు నాగేశ్వరరావు సరగడం ఉమా బి శెట్టి మురళి కోయిలాడ చిన్నప్పలనాయుడు బిశెట్టి పైడికొండ దొడ్డి శ్రీను సరగడం భాస్కరరావు బీసెట్టి వీరు నాయుడు ఆదారి శివ బీసెట్టి బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నరసయ్యపేట గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ఉపాధ్యాయులు

## - తులసి సుబ్బారావు పదవీ విరమణ అభినందన సభ



**వి మాడుగుల, సెప్టెంబరు 19, మేజర్‌న్యూస్:** ఎల్ పొన్నవోలు పంచాయతీ నరసయ్య పేట ఆశ్రమ పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయులుగా తులసి సుబ్బారావు పనిచేస్తూ ఈనెల 30 వ తారీఖున పదవి విరమణ సందర్భంగా ఈరోజు ఆయనకు ప్రధానోపాధ్యాయులు బాపిరాజు ఆధ్వర్యంలో పదవి విరమణ అభినందన సభ ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో అల్లూరు జిల్లా అనకాపల్లి జిల్లాల నుండి గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు బంధువులు ఆయన అభిమానులు సాలువాలు బొకేలు తో ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో డి ఎస్ టి డబ్ల్యూ ఈ ఓ జి మంగవేణి తాటిపర్తి రమ కోణం హెచ్‌ఎం రమణమూర్తి రామన్నపాలెం హెచ్‌ఎం ఆంజనేయులు స్టేట్ ప్రెసిడెంట్ రేగం సూర్యనారాయణ ఏపీ టీ డబ్ల్యూ టీచర్స్ యూనియన్ నాయకులు కృష్ణారావు బాణం శ్రీనివాస దొర జి గంగన్న పడాలు లక్ష్మణరావు రమణమూర్తి డిలియన్ జాన్ చిన్నారావు హరి గోపాల్ మరియు హెచ్ ఎం లు ఉపాధ్యాయులు నరసయ్యపేట నాయకులు టిడిపి గ్రామ శాఖ అధ్యక్షులు సత్య రావు శ్రీను పవన్ అప్పారావు తదితరులు పాల్గొన్నారు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బావ రాజు మాట్లాడుతూ గత 34 సంవత్సరాల నుండి ఎంతో మంది గిరిజన విద్యార్థుల జీవితాలలో విద్యా వెలుగును నింపి మంచి ఉపాధ్యాయులుగా ఎనలేని సేవల్ని అందించిన బాషా పండితులు విదేశీల మృదువు వాలి మన తులసి సుబ్బారావు అని అన్నారు.

## కొత్తమ్మతల్లి ఉత్సవాలకు అందరూ సన్నద్ధం కావాలి

- ఎక్కడా ఏ లోపం తలెత్తకూడదు
- పారిశుద్ధ్య పనులకు ప్రాధాన్యం ఇవ్వాలి
- భక్తుల కోసం హెలి కాప్టర్ రైడ్, లేజర్ షో
- లక్షలాదిగా భక్తులు వచ్చే అవకాశం..బందోబస్సు కట్టుదిట్టం చేయాలి
- రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు
- జిల్లా అధికారులకు మంత్రి మార్గనిర్ధేశం



**కోటబొమ్మాళి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఉత్తరాంధ్రుల ఇలవేల్పు కొత్తమ్మతల్లి ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వ పండుగగా నిర్వహించేందుకు వరుసగా రెండో ఏడాది సన్నద్ధం అవుతున్న వేళ సంబంధిత అధికారులను అప్రమత్తం చేస్తూ, ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా ఉండేందుకు వ్యవసాయ శాఖామాత్యులు కింజరాపు అచ్చెన్నాయుడు తనదైన మార్గ నిర్దేశం చేశారు. అమరావతిలోని వెలగపూడిలో సచివాలయం నుంచి జిల్లా అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ఆలయ ఉత్సవాలకు వందేళ్లు పూర్తి అవుతుండడంతో అంగరంగ వైభవంగా ఈ సంబరాన్ని నిర్వహించాలని అన్నారు. చుట్టు పక్కల ప్రాంతాలకు చెందిన భక్తులతో పాటు పొరుగున ఉన్న ఒడిశా, ఛత్తీస్ గఢ్ నుంచి కూడా భక్తులు వచ్చే అవకాశాలు ఉన్నాయని ఇందుకు అనుగుణంగా క్యూలైన్ల ఏర్పాటు ఉండాలని తెలిపారు. ముఖ్యంగా రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పండుగ కావడంతో ఎక్కడా ఎటువంటి లోపాలూ తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. కొత్తమ్మ తల్లి ఆలయ వేడుకలు అత్యంత ప్రతిష్టాత్మకంగా ఉత్తరాంధ్రుల ఆత్మ గౌరవ ప్రతీకగా నిలిచే విధంగా ఉండాలని, ఎక్కడా అధికారులు అలసత్వం వహించవద్దని, ఉత్సవ నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తే ప్రభుత్వం తరఫున కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. కలెక్టర్, ఎస్పీ లాంటి ఉన్నత స్థాయి వ్యక్తులతో తాను ఎప్పటికప్పుడు మాట్లాడుతున్నానని, ఈ ప్రాంత ఖ్యాతిని పెంచే విధంగా ఈ సారి హెలి కాప్టర్ రైడ్ (కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు చొరవతో), అలానే లేజర్ షో లు నిర్వహిస్తున్నామని, భారీ సంఖ్యలో ప్రజలు వచ్చే అవకాశం ఉన్నందున తొక్కిసలాటకు తావు లేకుండా పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ప్రజలకు అసౌకర్యం కలగకుండా సమర్ధవంతంగా పనిచేయాలి

కొత్తమ్మ తల్లి ఉత్సవాలకు ఎటువంటి నిధుల సమస్య లేదని, ముఖ్యంగా క్షేత్ర స్థాయిలో పారిశుద్ధ్య పనులు, తాగునీటి ఏర్పాటు, అత్యవసర సేవలకు సంబంధించి అంబులెన్స్ సర్వీసులు, ఫైరింజన్ సర్వీసులు ఉంచాలని అన్నారు. స్వచ్ఛంద సేవా సంస్థల సహకారంతో తాగునీరు పంపిణీకి ఏర్పాటు చేయాలని, క్యూ లైన్ల క్రమబద్దీకరణకు కూడా స్వచ్ఛంద సేవా సంస్థల కార్యకర్తలను పోలీసు వర్గాలకు అనుసంధానంగా ఉంచి, భక్తులకు ఇబ్బంది రాకుండా పోలీసు యంత్రాంగం పనిచేయాలని ఆదేశాలు ఇచ్చారు.

### సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు అధిక ప్రాధాన్యత

ఉత్సవాలలో భాగంగా మన సంస్కృతినీ, కళా వైభవాన్నీ చాటే విధంగా శోభాయాత్రను నిర్వహిద్దామని అన్నారు. వీటితోపాటు సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణ, గ్రామీణ క్రీడా పోటీల నిర్వహణ కు సంబంధించి అన్ని ఏర్పాట్లూ చేయాలని, సంబంధిత సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు వివిధ సామాజిక మాధ్యమాల ద్వారా చేరవేసి ఇంకోసారి చరిత్రలో నిలిచిపోయే విధంగా ఉండాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు. అలానే ఎక్కడికక్కడ వైద్య బృందాలు ఏర్పాటు చేయాలని, వృద్ధులకూ, వికలాంగులకూ, చిన్నారులకూ, గర్భిణులకూ ఏ ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టి, వివిధ విభాగాల అధికారుల పరస్పర సమన్వంతో పనిచేయాలని పిలుపు ఇచ్చారు.

## జిల్లాలో బీజేపీ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరాలు



**కొత్తూరు, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ జన్మదినసేవా పక్షోత్సవాలు జిల్లా బీజేపీ అధ్యక్షులు సిరిపురం తేజేశ్వరరావు ఆధ్వర్యంలో జిల్లా బీజేపీ శ్రేణులు జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఎన్నడూ ఎప్పుడూ లేనివిధంగా సిరిపురం సారథ్యంలో పక్షోత్సవాలు నిర్వహిస్తున్నారు. మొదటి రోజున చేపట్టిన స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగం గా జిల్లా కేంద్రంలో దేవాలయం పరిసరాలు పరిశుభ్రం చేశారు. అలా జిల్లా వ్యాప్తంగా ఆ కార్యక్రమం పై కొంత మేర చైతన్యం చేశారు. ఆతర్వాత జిల్లాలో రక్తదాన శిభిరాలు ఏర్పాటు చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపు నిచ్చారు. ఇందులో భాగంగా పాతపట్నం నియోజకవర్గ కేంద్రం లో మెగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేసి సుమారు వంద యూనిట్లు రక్తం దాతలు నుండి సేకరించారు. ఇది కాకుండా శ్రీకాకుళం రూరల్ మండలం లో శిబిరం ఏర్పాటు చేశారు.

మోడీ పాలనపై జిల్లా కేంద్రం మేధావులు, రాజకీయ నేతలతో చర్చా వేదిక ఏర్పాటు చేయడానికి జిల్లా పార్టీ సన్నద్ధమౌతోంది. ఈ వేదిక లో వారి అభిప్రాయాలు ప్రజలకు ప్రచార మాధ్యమాల ద్వారా తెలియజేసేందుకు జిల్లా పార్టీ శ్రేణులు ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ సేవా పక్షోత్సవాలలో పాఠశాలల్లో చిత్రాలేఖనం, పెయింటింగ్ పోటీలు నిర్వహించనున్నారు. సేవా పక్షోత్సవాలు నిర్వహించి జిల్లా లో పార్టీ తన గ్రాఫిక్ పెంచుకోడానికి చర్యలు చేపట్టింది.

సిరిపురం జిల్లా బీజేపీ పగ్గాలు చేపట్టిన తర్వాత పార్టీ సంస్థాగతం గా పునర్ వ్యవస్తీకరణ చేసి పార్టీ కార్యక్రమాలు ముమ్మరంగా చేపడుతున్నారు. ప్రస్తుతం జిల్లాలో నిర్వహించే పంచాయితీ ఎన్నికల లో పోటీ చేసేందుకు సిద్దమౌతోంది.

## శక్తి యాప్ అవగాహన కార్యక్రమం...



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం పట్టణంలోని న్యూ సెంట్రల్ స్కూల్ నందు శుక్రవారం శక్తి టీం ఏఎస్ఐ అరుణ కుమారి ఆధ్వర్యంలో శక్తి యాప్ అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు శక్తి ఉపయోగాలు, పని చేయు విధానము వివరించారు. శక్తి యాప్ లోని టోల్ ఫ్రీ నెంబర్ల పనితీరు, టోల్ ఫ్రీ నెంబర్లు వివరాలు తెలియజేశారు. ఇటీవల జరుగుతున్న ఆన్లైన్ మోసాలు, సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. పోక్సో చట్టం, ట్రాఫిక్ నిబంధనలు, బాలికా మహిళా సంరక్షణ చట్టాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. శక్తి యాప్ తో మహిళలకు సంపూర్ణ రక్షణ లభిస్తుందని, ప్రతి మహిళా తమ చరవాణిలో శక్తి యాప్ కలిగి ఉండాలని ఏఎస్ఐ అరుణ కుమారి సూచించారు. పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయుల బృందం శక్తి టీం పాల్గొన్నారు. శ్రీ విరాట్ విశ్వకర్మ స్వామివారికి ఘనంగా ఊరేగింపు:సారవకోట సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ సారవకోట మండలంలో బొంతు కూడలి వద్ద మరియు సారవకోట గ్రామంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలలో భాగంగా స్వామివారికి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం మేల తాళ మంగళ వాయిద్యాలతో ఘనంగా నిర్వహించి మధ్యాహ్నం భారీఅన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమాలు బొంతు లో ఏర్పాటుచేసినసంఘ అధ్యక్షులు రాయల జగదీశ్వరరావు కార్యదర్శి ఆలజంగి వెంకటరావు ఉపాధ్యక్షులు నడిపల్లి గోవిందరావు సంఘ సభ్యులు పి హేమ సుందర్ రావు జితేజేశ్వరరావు సింహాద్రి మోహన్ రావు తెంబూరు పెంటయ్య ఎస్ నందీశ్వర రావు ఎస్ జీవరత్నం ఆధ్వర్యంలో నిర్వహించగా సారవకోటలో లక్కోజు రామారావు పొట్నూరు భాస్కరరావు కరిమెళ్ళ సూర్యనారాయణ మరియు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## నేడు విద్యుత్ సరఫరా నిలుపుదల..

**నరసన్నపేట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** నరసన్నపేట విద్యుత్ సబ్టేషన్ పరిధిలో గల గ్రామాలకు నేడు( శనివారం) విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని టెక్కలి ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఈ. నరసింహ కుమార్ తెలియజేశారు. 33/11 కేవీ నరసన్నపేట విద్యుత్ ఉపకేంద్రంలో విద్యుత్ లైన్లు మరమ్మత్తులు కారణంగా సబ్ స్టేషన్ పరిధిలో నరసన్నపేట, సత్యవరం, బొరిగివలస, చిన్న బొరిగివలస ,జమ్ము, తామరపల్లి, గొట్టిపల్లి, కరగాం, కంబకాయ, దూకలపాడు, చల్లబంద, జిల్లేడువలస, జాడూరు గ్రామాలకు ఉదయం 07:00 గంటల నుండి మధ్యాహ్నం .02:00 ల గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును అని తెలియజేశారు. ప్రజలందరూ సహకరించవలసిందిగా విజ్ఞప్తి చేశారు..

## హై వే పెట్రోలింగ్ వాహనాలు తనిఖీ, సిబ్బంది పనితీరుపై ఎస్పీ ఆరా



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** జాతీయ రహదారి మార్గంలో 24 గం.లు అప్రమత్తంగా ఉంటూ, పకడ్బందీగా హై వే పెట్రోలింగ్ గస్తీ విధులు నిర్వర్తించాలని హై వే పెట్రోలింగ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ కె.వి మహేశ్వర రెడ్డి ఐపిఎస్ వారు పలు సూచనలు చేశాను. శ్రీకాకుళం నుంచి కాశీబుగ్గ వరకు జాతీయ రహదారి 16, మార్గమధ్యలో ఉన్న హైవే పెట్రోలింగ్ వాహనాలను శుక్రవారం జిల్లా ఎస్పీ తనిఖీ చేసి సిబ్బంది యొక్క విధి విధానాలపై ఆరా తీశారు. ఈ క్రమంలో సిబ్బందితో మాట్లాడుతూ నిరంతరం వాహన తనిఖీలు చేస్తూ, అనుమానిత వ్యక్తులను ప్రశ్నిస్తూ ఉండాలన్నారు. హై వేల పై వేగంగా నడిపే వాహనాలు, అనుమానాస్పద వాహనాలు, మద్యం సేవించి డ్రైవింగ్ చేసే వారు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించే వారిపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. గంజాయి,పశువుల అక్రమ అక్రమ రవాణా చేసే వాహనాలు గుర్తించి సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు సమాచారం అందివ్వాలని సూచించారు. ప్రమాదాలు జరిగేందుకు అవకాశం ఉన్న బ్లాక్ స్పాట్ ప్రాంతాల్లో పగటి, రాత్రి పూట విజిబుల్ గా వేగ నియంత్రణ,ప్రమాద నియంత్రణ చర్యలు చేపట్టాలన్నారు. రోడ్డుకు ఇరు వైపల లారీలు, ఇతర భారీ వాహనాలు పార్కింగ్ లేకుండా చూడాలని,కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లో వాహనాలు పార్కింగ్ చేసేలా చూడాలన్నారు. సర్వీస్ రోడ్డు మార్గంలో వాహనాలు వ్యతిరేక దిశలో (రాంగ్ రూట్ ) వచ్చే వాహనాలు నియంత్రించాలని తెలిపారు. వేకువజామున సమయంలో టోల్ ప్లాజ్,చెక్ పోస్టులు వద్ద వాహన చోదకులకు నిరంతరం ఫేష్ వాష్ కార్యక్రమం జరిపించాలని పేర్కొన్నారు. ప్రమాద నివారణ, సహాయక చర్యల్లో భాగంగా ప్రమాద హెచ్చరిక,మలుపు,అతి వేగ నియంత్రణ సూచిక బోర్డులు,స్టాపర్స్ సోలార్ బ్లింకర్స్ నిర్వహణ సక్రమంగా ఉండేలా హైవే అథారిటీ వారి సమన్వయంతో చర్యలు తీసుకోవాలని పలు అంశాలు హై వే పెట్రోలింగ్ సిబ్బందికి జిల్లా ఎస్పీ దిశ నిర్దేశించినను.

# పునరావాస కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పిస్తాం

## పెదబోదుగల్లం నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ చర్చ



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** నక్కపల్లి మండలంలోని పెదబోదుగల్లం నిర్వాసిత కాలనీ లకు సంబంధించిన నిర్వాసితులతో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ భవిష్యత్తులో జరగాల్సిన అభివృద్ధి కార్యక్రమాలు విషయమై చర్చించారు. శుక్రవారం సాయంత్రం నక్కపల్లి తాసిల్దార్ కార్యాలయానికి వచ్చిన ఆమె ముందుగా లబ్ధిదారుల వివరాలను ఆర్డిఓ వివి రమణ, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి, ఏపీఐఐసీ జడ్ ఎం లను అడిగి తెలుసుకున్నారు. అనంతరం లబ్ధిదారులతో కలెక్టర్ నిర్వాసితులతో చర్చించారు. కాలనీ విషయమై లబ్ధిదారులతో నాయకులతో ఆమె మాట్లాడారు. ఇక్కడ కాలనీకి రావడానికి అందరూ సిద్ధంగా ఉన్నట్లు తెలుసుకున్నారు. వీరికి కావలసిన మౌలిక సదుపాయాలు కల్పిస్తామని ఆమె ఈ సందర్భంగా చెప్పారు. తాగునీరు, విద్యుత్తు, మిగతా మౌలిక వసతులు కల్పనకు కల్పించే విషయమై ముందుకొస్తున్నామని చెప్పారు.

ఇల్లు కట్టుకోవడానికి అవసరమైన ఇంజనీరింగ్ డిజైన్ చేసిన ప్లాను ఆధారంగా కట్టుకోవచ్చని, అందుకు అవసరమైన సిమెంటు ఐరన్ ఇసుక సబ్సిడీపై తక్కువ ధరకు ఇస్తామని కలెక్టర్ నిర్వాసితులకు తెలిపారు. స్పందించిన నిర్వాసితులు, నాయకులు ఇస్తే సంతోషమని చెప్పడంతో జిల్లా కలెక్టర్ అది సాధ్యం కాదని, అవకాశం ఉన్న మేరకు సబ్సిడీ పైన ఇచ్చేందుకు మాట్లాడుతానని చెప్పారు. గృహ నిర్మాణాల విషయమై కలెక్టర్ అవకాశం మేరకు నిర్వాసితులకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. పెళ్లయిన ఆడపిల్లలకు పరిహారం పరిహార సమస్యల పైన కలెక్టర్ దృష్టికి తీసుకురాగా భూ పరిహార సమస్యలు పరిశీలిస్తామని, మిగిలిన విషయం ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. గృహాలు నిర్మించుకునేందుకు కేటాయించిన పట్టాలు సిద్ధం చేస్తున్నామని ఆ మేరకే మీకు పట్టాలు అందజేయడం జరుగుతుందని మంచి రోజులు చూసుకొని మీరు మొదలెట్టినందుకు సిద్ధమైతే అన్ని అందజేయడానికి సిద్ధంగా ఉన్నామని కలెక్టర్ వారికి వివరించారు. ఇదే కాకుండా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు ప్రయత్నాలు ప్రారంభించామని, నిర్వాసితుల కుటుంబాలకు సంబంధించి ఎవరెవరు ఎటువంటి విద్యలో అనుభవం ఉంది ఏ రంగానికి చెందినవారు అనేది తెలియచేయాలని సూచించారు ఎవరు ప్లాట్లు వారికి క్యాటగించేందుకు అంత సిద్ధం చేశామని, రహదారులు అన్ని పూర్తవుతున్నాయని చెప్పారు.

ఈ కార్యక్రమంలొ నర్సీపట్నం ఆర్డిఓ వివి రమణ, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్ నరసింహం, తాసిల్దార్ ఆర్. నరసింహమూర్తి,సర్పంచులు కాళ్లశ్రీనివాసరావు, పెదపూడి శంకర్రావు, తెలుగు దేశం పార్టీ మండల అధ్యక్షులు గింజల లక్ష్మణరావు ,సొరకాసుల పెద్ద గోవిందు, చందనాడ, బుచ్చిరాజుపేట, అమలాపురం, గ్రామాలకు చెందిన పలువురు నిర్వాసితులు, నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గౌరీ పరమేశ్వర ఉంజల్ సేవ



**అనకాపల్లి ప్రతినిధి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** గౌరీ పంచాయతన దేవస్థానం నందు శ్రీ గౌరీ పరమేశ్వరుల శుక్రవారం208వ ఉంజల్ సేవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమములో దేవాలయ అర్చకులు. వేద పండితులు అంపోలు గోపాల కృష్ణ శర్మ ,శేషు శరగడం మా హ లక్ష్మి నాయుడు ఉమాలక్ష్మి దంపతులు, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## స్వస్థ నారి ససక్తే పరివార్ అభియాన్ కార్యక్రమం



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** దోసూరు గ్రామంలో స్వస్థ నారి స్వసక్తి పరివార్ అభియాన్ కార్యక్రమం జరిగింది గ్రామ సర్పంచ్ శ్రీమతి నర్మల సుజాత రామకృష్ణ మాట్లాడుతూ మహిళల ఆరోగ్యంగా ఉంటే కుటుంబం మరియు గ్రామం ఆరోగ్యంగా ఉంటుందని ప్రతి మహిళ విలేజ్ హెల్త్ క్లినిక్ సేవలు వినియోగించుకోవాలని దాని ద్వారా క్యాన్సర్ వ్యాధి లక్షణాలను వైద్య సిబ్బంది కనిపెట్టి క్యాన్సర్ వ్యాధిని ఆరంభంలోనే అరికట్టవచ్చు అని తెలిపారు ఈ కార్యక్రమంలో డాక్టర్ ఐ లిఖిత విహెచ్ఈ హెల్త్ ఆఫీసర్ ఎం వరలక్ష్మి పిహెచ్ఎన్ వరలక్ష్మి హెచ్ వి రాజేశ్వరి ఏఎన్ఎం బి శ్రీలక్ష్మి ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకు వెళ్లండి

### బి జే పి జిల్లా అధ్యక్షురాలు శాంతకుమారి



**చింతపల్లి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** కూటమి ప్రభుత్వం అమలుపరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు కృషి చేయా లని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షురాలు, మఠం పంచాయతీ సర్పంచ్ మఠం శాంత కుమారి అన్నారు. శుక్రవారం తాజంగి విచ్చేసిన ఆమె బిజెపి మండల అధ్యక్షు డు సాగిన బాలకృష్ణ ఆధ్వర్యం లో నిర్వహించిన మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా స్థానిక పాఠశాలలో ఆ పార్టీ నాయకులతో కలసి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మ దినోత్సవాన్ని పురస్క రించు కొని ఈనెల 17 నుండి అక్టోబర్ రెండు వరకు నిర్వహించ తల పెట్టిన సేవా పక్వాడ్ కార్య క్రమంలో భాగంగా పలు సేవా కార్య క్రమాలు నిర్వహిస్తున్నా మన్నారు. కేంద్ర రాష్ట్రాలలో కూటమి ప్రభుత్వం అమలు పరుస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలని పార్టీ శ్రేణులకు ఆమె సూచించారు. రాబోవు స్థానిక సంస్థ ల ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని మన్య ప్రాంతంలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేసేందు కు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఆమె పిలుపు నిచ్చారు. ఈ కార్య క్రమంలో సేవా పక్వాడ్ జిల్లా ఇన్చార్జి పెనుమాక రవికుమార్, రాష్ట్ర గిరి జన మోర్చా ఎస్ టి సెల్ కార్య వర్గ సభ్యులు బోనంగి బాలయ్య పడాల్, కదుళ్ళ శ్రీనివాసరావు, బిజేపి ఎస్ టి సెల్ ఉత్తరాంధ్ర జోనల్ ఇన్చా ర్జి లకే భాస్కర్ రావు, జిల్లా ఐ. టి . కన్వీనర్ పండా ఈశ్వర రావు, పీసా కమిటీ ఉపాధ్య క్షుడు చల్లా రామకృష్ణ, బి జే పి మండల నాయకులు వంతల మహేష్, పాంగి సుబ్బారావు, మర్రి సాంబ, మర్రి శ్రీను,జనసేన నాయ కులు బొర్రా నూకరాజు, తాజంగి ప్రభుత్వ పాఠశాల ప్రధానో పాధ్యా యుడు బి పడాల్ దాస్, పాఠశాల విద్యా కమిటీ అధ్యక్షుడు చెట్టి మోహన్, తదితరులు పాల్గొన్నారు..

## సహాయం అందించిన సిపిఎం సర్పంచ్ దంపతులు



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల తల్లిని కోల్పోయిన 4నెలల పసి బాబుకు మండలంలోని గసబ పంచాయతీ సిపిఎం సర్పంచ్ దంపతులు.పాంగి సునీత, సురేష్ కుమార్ శుక్రవారం పాల డబ్బాలను సహాయము అందించారు గసబ గ్రామ పంచాయతీ, మొర్రిగూడ గ్రామానికి చెందిన పాంగి. బుచ్చలమ్మ ( 25)సంవత్సరం, రెండు వారాల క్రితం ఆనారోగ్యంతో బాదపడుతూ మృతి చెందిన విషయం విదితమే. ఈ విషయం తెలుసుకున్న సర్పంచ్ దంపతులు కొంత సహాయం అందించి మానవత్వాన్ని చాటుకున్నారు. చాలా మంది ఆర్థిక సహాయాన్ని కూడా అందించి మానవత్వం చాటారు. పసి బాబుకి కావాల్సిన పాల డబ్బాలు నిమిత్తం స్నేహితులు, మానవత్వ వాదులు ఇచ్చిన ఆర్థిక సహాయం నగదు రూపంలో రూ 5000లు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆర్థిక సహాయాన్ని అందించిన మానవత్వ వాదులందరికి కృతజ్ఞతలు చెప్పారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నాయకులు పాంగి. దొరబాబు,రాజ్ కుమార్, సుబ్బారావు, పి కొత్తు, గ్రామ పెద్దలు పాంగి. అగడ, కందపూల్,వి నకుల్, బిమో తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ కాలేజ్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా అచ్యుతాపురం వైసిపి నాయకులు నిరాశన



**అచ్చుతాపురం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఎలమంచిలి నియోజవర్గం నుండి వైయస్సార్ పార్టీ అధ్యక్షులు మాజీ సీఎం వైయస్ జగన్మోహన్ రెడ్డి గారి పిలుపుమేరకు కో జడ్పిటిసి నార్మల్ కుమార్ వైయస్సార్ పార్టీ నియోజకవర్గ విభజన విభాగం అధ్యక్షుడు సియాద్రి బుజ్జి ఆధ్వర్యంలో 17 మెడికల్ కాలేజీలు ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ అందులో భాగంగా నర్సీపట్నం మెడికల్ కాలేజీని ప్రైవేటీకరణ వ్యతిరేకిస్తూ నిరసన కార్యక్రమం కు మద్దతుగా పది కారులో బయలుదేరడం జరిగింది ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం ప్రధాన కార్యదర్శి రవీంద్ర రాజు ఎలమంచిలి నియోజకవర్గ యువజన అధ్యక్షులు సియుద్రి బుజ్జి మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు రావి శోభన్ బాబు అధ్యక్షులు యూత్ అధ్యక్షులు కారుకుండి గంగోలి దూళి వెంకీ లిల్లీ రాజన్న నాయుడు బాబు రాజు కాశి పాలెం నాగేంద్ర చందక శ్రీను బాజా తులసి సోషల్ మీడియా కన్వీనర్ మాచవరం శివఇంకా యువజన విభాగం నడిపింటి శేఖర్ బండార రమణ వైయస్సార్ పార్టీ అభిమానులు నాయకులు బయలుదేరారు.

## విశ్వకర్మ స్వామివారికి ఘనంగా ఊరేగింపు



**సారవకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో బొంతు కూడలి వద్ద మరియు సారవకోట గ్రామంలో శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకలలో భాగంగా స్వామివారికి ఊరేగింపు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమం మేల తాళ మంగళ వాయిద్యాలతో ఘనంగా నిర్వహించి మధ్యాహ్నం భారీఅన్నసంతర్పణ కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమాలు బొంతు లో ఏర్పాటుచేసినసంఘ అధ్యక్షులు రాయల జగదీశ్వరరావు కార్యదర్శి ఆలజంగి వెంకటరావు ఉపాధ్యక్షులు నడిపల్లి గోవిందరావు సంఘ సభ్యులు పి హేమ సుందర్ రావు జితేజేశ్వరరావు సింహాద్రి మోహన్ రావు తెంబూరు పెంటయ్య ఎస్ నందీశ్వర రావు ఎస్ జీవరత్నం ఆధ్వర్యంలో నిర్వహించగా సారవకోటలో లక్కోజు రామారావు పొట్నూరు భాస్కరరావు కరిమెళ్ళ సూర్యనారాయణ మరియు సంఘ సభ్యులు ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు నిర్వహించారు.

## పురుగులు మందు తాగి ఆత్మహత్య



**సారవకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలం నవతల గ్రామానికి చెందిన వాడారి అప్పన్న (49) తండ్రి లేటు సుందరి నారాయణ శుక్రవారం మధ్యాహ్నం పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఎస్సై బి అనిల్ కుమార్ తెలియజేశారు భార్య వ్యవసాయ పనులు కోసం పొలం కు వెళ్లి ఇంటికి వచ్చే సమయంలో పురుగుమందు సేవించి ఉండగా 108 వాహనంకి సమాచారం అందించి పాతపట్నం ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించగావైద్యం చేస్తూ మృతి చెందినట్లు తెలియజేశారువివరాలలోకి వెళితే మృతుడు సొంత ఇల్లు నిర్మాణం కోసం కొంత డబ్బులు ఖర్చు చేయించారని మరియు భూమి కొనుగోలు చేశారని ఇద్దరు కుమారుల కోసం చదువులు నిమిత్తం ఖర్చులు చేస్తూ ఏడు లక్షలు రూపాయల వరకు అప్పులు అయినట్లు ఈయన నిత్యం మద్యం సేవించే అలవాట్లు ఉన్నట్లు అప్పులు కారణంగా మనస్థాపానికి గురై పురుగులు మందు తాగి ఉండొచ్చని భార్య అన్నపూర్ణ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై బి అనిల్ కుమార్ తెలిపారు

## రామ్మోహన్ నాయుడును అభినందించిన నారా లోకేష్..

**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** శుక్రవారం నాడు శ్రీకాకుళం నగరంలోని ఎన్టిఆర్ మున్సిపల్ హైస్కూల్ ను కేంద్ర పౌర విమానయాన శాఖామంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు ఆకస్మిక తనిఖీ చేసిన సంగతి తెలిసిందే.. దశాబ్దాల చరిత్ర కలిగిన ఈ పాఠశాలలో క్షేత్ర స్థాయి పరిస్థితులను పరిశీలించిన రామ్మోహన్ నాయుడు.. అక్కడ ఉన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విధ్యార్ధులతో, ఉపాధ్యాయులతో, పూర్వ విధ్యార్ధులతో ముఖాముఖీ అయ్యారు. ఘన చరిత్ర గల పాఠశాలను తాను దత్తత తీసుకుంటున్నాను అని ప్రకటించిన రామ్మోహన్ నాయుడు.. అన్ని విధాలుగా అభివృద్ధి చేసే భాద్యత తనది అంటూ హామీ ఇచ్చారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ నాయుడు.. పాఠశాలను దత్తత తీసుకున్న అంశం వైరల్ గా మారడంతో రాష్ట్ర విద్యా శాఖామంత్రి నారా లోకేష్ కూడా దీనిపై స్పందించారు. ముందుగా ఇలాంటి గొప్ప నిర్ణయం తీసుకున్న రామ్మోహన్ నాయుడు కు అభినందనలు తెలిపిన నారా లోకేష్.. అందరు నేతలు కూడా రామ్మోహన్ నాయుడు లా పాఠశాలలను దత్తత తీసుకుని అభివృద్ధి చేసే చర్యలు చేపట్టాలని, ప్రభుత్వం కూడా పూర్తి తోడ్పాటు అందిస్తుందని తెలిపారు.

# దివ్యాంగుల గ్రీవెన్స్ స్వీకరించిన కేంద్ర మంత్రి



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** శ్రీకాకుళం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో ప్రతీ నెల మూడవ శుక్రవారం జరిగే దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ కార్యక్రమంలో కేంద్ర పౌర విమానయాన శాఖ మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు పాల్గొని వినతులు స్వీకరించారు. గతంలో దివ్యాంగులు.. వారి సమస్యల పరిష్కారానికి పడుతున్న కష్టాలను చూసి చలించిపోయిన రామ్మోహన్ నాయుడు.. 2024, ఆగస్టు నెలలోని మూడవ శుక్రవారం రోజున దివ్యాంగుల ప్రత్యేక గ్రీవెన్స్ స్వాభిమాన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. అప్పటి నుండి అప్రతిహతంగా కొనసాగుతున్న ఈ కార్యక్రమం దివ్యాంగుల కష్టాలను ఒడ్డుకు చేరుస్తోంది. తాజాగా శుక్రవారం జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న రామ్మోహన్ నాయుడు దివ్యాంగుల వినతులను నేరుగా స్వీకరించారు. వారితో మాట్లాడి ఇబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులకు పరిష్కారానికి సంబంధించి ఆదేశాలు జారీ చేశారు. మొత్తంగా నలభై వినతులు రాగా... వాటన్నింటి తీసుకున్న రామ్మోహన్ నాయుడు అధికారులతో వాటి పరిష్కారం కోసం మాట్లాడారు. ఇద్దరు దివ్యాంగులకు ట్రై సైకిళ్ళు, అవసరమైన వారికి హ్యాండ్ స్టిక్కులు, వినికిడి యంత్రాలను అందజేశారు. కేంద్ర మంత్రికి తమ సమస్యల పట్ల వినతిపత్రం అందించిన దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేశారు.. తమకోసం ప్రత్యేక గ్రీవెన్స్ ఏర్పాటు చేసిన రామ్మోహన్ నాయుడు.. వాటి పరిష్కారం కోసం కూడా తీవ్రంగా కృషి చేస్తున్నారని, తమకోసం ఇంతగా తోడ్పాటు అందిస్తుండటం పట్ల ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్, సంయుక్త కలెక్టర్ ఫర్మన్ అహ్మద్ ఖాన్, ట్రైనీ కలెక్టర్ పృథ్వీ రాజ్ కుమార్, జెడ్పీ సి.ఈ.ఓ, దివ్యాంగులు, విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ఇంచార్జ్ ఏ.డి. శ్రీధర్ రాజా, జిల్లా స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# అసంఘటిత రంగ కార్మికులకు చట్టపరమైన సేవలు



**శ్రీకాకుళం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** అసంఘటిత రంగ కార్మికులకు అందుబాటులో ఉన్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడం అత్యంత అవసరమని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి కె.హరిబాబు పేర్కొన్నారు. స్థానిక న్యాయ సేవా సదన్‌లో శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, భవన, ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ సెస్ చట్టం 1996 కింద అనేక రాష్ట్రాలు సెస్ వసూలు చేస్తున్నప్పటికీ, కార్మికుల ప్రయోజనం కోసం వినియోగం చాలా తక్కువగా జరుగుతోందని తెలిపారు. కార్మికుల నమోదు తక్కువగా ఉండటం, ఇప్పటికే నమోదైన వారికి కూడా ప్రయోజనాలు అందకపోవడం దీనికి ప్రధాన కారణమని వివరించారు. అసంఘటిత రంగంలోని కార్మికులు చదువురానివారు, యూనియన్లలో లేనివారు కావడంతో వారికి పథకాలపై అవగాహన తక్కువగా ఉందని ఆయన పేర్కొన్నారు. అధికారులు–లబ్ధిదారుల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గించడంలో న్యాయ సేవా సంస్థలు కీలక పాత్ర పోషించగలవని అభిప్రాయపడ్డారు. నేషనల్ లీగల్ సర్వీసెస్ అథారిటీ 2010లో రూపొందించిన అసంఘటిత రంగ కార్మికులకు చట్టపరమైన సేవలు స్కీమ్ ద్వారా న్యాయం అందించడానికి కృషి చేస్తున్నట్లు హరిబాబు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఇందిరా ప్రసాద్ అడ్వకేట్, తాపీ మేస్త్రి సంఘం అధ్యక్షుడు, కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# అరకులోయలో ఆదివాసీల ఆందోళన

### - హైడ్రో పవర్ ప్రాజెక్టుకు వ్యతిరేకంగా భారీ ర్యాలీ
### - నినాదాల హోరు-జనసంద్రంగా అరకులోయ



**అరకులోయ, సెప్టెంబర్19, మేజర్‌న్యూస్:** అరకులోయ నియోజకవర్గ కేంద్రంలో ఆదివాసీలు మునుపెన్నడూ లేని విధంగా శుక్రవారం పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ కు వ్యతిరేకంగా కనివిని ఎరుగని రీతిలో వేలాదిమంది గిరిజనులు భారీ ర్యాలీ నిర్వహించారు. ఆదివాసీలు సంఘటితంగా నినాదాలు చేస్తూ ఊరేగింపుగా మండల రెవెన్యూ కార్యాలయానికి చేరుకున్నారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ,ఆదివాసీ గిరిజన సంఘం ఆధ్వర్యంలో గిరిజనులంతా కలిసికట్టుగా తహసిల్దార్ కార్యాలయాన్ని ముట్టడించి ఆకార్యాలయం ముంగిట బైఠాయించారు. హైడ్రో పవర్ ప్రాజెక్టుల ప్రభావిత గ్రామాల గిరిజనులు భారీ ర్యాలీ,రెవెన్యూ కార్యాలయం ముట్టడి,నినాదాలతో కూడిన నిరసన తదితర వంటి కార్యక్రమాలు చేపట్టి హైడ్రో పవర్ ప్రాజెక్టుల నిర్మాణాలపై బహిరంగంగా తమ వ్యతిరేకతను వ్యక్తం చేశారు. గిరిజన మహిళలు విల్లంబులను చేతపట్టుకొని ముక్తకంఠంతో నినాదాలు చేయడంతో అరకులోయ నియోజకవర్గ కేంద్రం ఒక్కసారిగా హోరెత్తింది. ఊహించని విధంగా స్వగ్రామాల నుంచి గిరిజనులు భార్యాబిడ్డలతో కలిసి తరలి రావడంతో ఈ ప్రాంతమంతా జన సంద్రంగా మారింది. ఈ సందర్భంగా ఆదివాసీ గిరిజన సంఘం జాతీయ కార్యవర్గ సభ్యుడు పాచిపెంట. అప్పలనరస,ఆదివాసీ గిరిజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కిల్లో.సురేంద్ర, అల్లూరి జిల్లా ఆదివాసీ గిరిజన సంఘం ప్రధాన కార్యదర్శి పొద్దు.బాలదేవ్,అనంతగిరి జెడ్పీటీసీ దీసరి.గంగరాజు మాట్లాడుతూ ఆదివాసులను జల సమాధి చేసే హైడ్రోపవర్ ప్రాజెక్ట్ నిర్మాణ అనుమతులను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణానికి ప్రభుత్వం విడుదల చేసిన జీవో 51ను రద్దు చేయడంతో పాటు భవిష్యత్తులో గిరిజన గ్రామాల్లో ఈ ప్రాజెక్టుల నిర్మాణం చేపట్టబోమంటూ వెంటనే ప్రకటించాలని వారన్నారు. రాష్ట్ర అసెంబ్లీ సమావేశాలు జరుగుతున్న నేపథ్యంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు సంబంధించి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి కొణిదెల.పవన్ కళ్యాణ్ స్పష్టమైన ప్రకటన చేసి హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల గిరిజనులకు ఊరట కలిగించాలని వారు విజ్ఞప్తి చేశారు. గిరిజన హక్కులను కాలరాసి,చట్టాలను ఉల్లంఘించి,గిరిజనుల మనోభావాలను పరిగణలోకి తీసుకోకుండా హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలు చేపడితే సహించేది లేదని వారు హెచ్చరించారు. గిరిజన గ్రామాల్లో నవయుగ,అధాని కార్పొరేట్ కంపెనీల అనుచరులు అడుగుపెడితే తరిమి తరిమి కొడతామని వారు స్పష్టం చేశారు. హైడ్రో పవర్ ప్రాజెక్ట్ నిర్మాణాలకు వ్యతిరేకంగా పోరాటం చేస్తున్న గిరిజనులకు,హైడ్రో పవర్ ప్రాజెక్ట్ ప్రభావిత గ్రామాల గిరిజనులకు పోలీసులు భయభ్రాంతులకు గురి చేసి డ్రోన్లతో సర్వేలు నిర్వహిస్తున్నారని వారు ఆరోపించారు. పోలీసుల బెదిరింపులకు భయపడేది లేదని,రాబోయే రోజుల్లో మళ్లీ పోలీసులు భయపెట్టే పనులకు పూనుకుంటే తీవ్ర పరిణామాలకు గురికావలసి ఉంటుందని పాచిపెంట. అప్పలనరస,కిల్లో.సురేంద్ర, పొద్దు.బాలదేవ్,దీసరి. గంగరాజు హెచ్చరించారు. అసెంబ్లీ సమావేశాల్లో గిరిజన శాసనసభ్యులు హైడ్రో పవర్ ప్రాజెక్టు నిర్మాణాల అంశంపై ప్రస్తావించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో హైడ్రో పవర్ ప్రాజెక్ట్ వ్యతిరేక పోరాట కమిటీ,ఆదివాసీ గిరిజన సంఘం నాయకులు, ఎంపీటీసీలు,పంచాయతీ సర్పంచులు,వార్డు మెంబర్లు,పెసా కమిటీ ప్రతినిధులు వి. ఉమామహేశ్వరరావు,ఎస్. హైమావతి,బురిడి.దశరథ్, రామన్న,పాడి.రమేష్,జి. చినబాబు,మొత్తి, సోమేల.స్వామి,మగ్గన్న,బుజ్జి బాబు,మజ్జి.సురేష్,రమేష్, మజ్జి.హరి, పాంగి.బుజ్జిబాబు, సివేరి.కొండలరావు,నాగరాజు, హైడ్రో పవర్ ప్రాజెక్టు ప్రభావిత గ్రామాల గిరిజనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రాజ్ కుమార్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుంది

**బీజేపీ అల్లూరి జిల్లా అధ్యక్షురాలు శాంత కుమారి**



**చింతపల్లి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ద్విచక్ర వాహన ప్రమాదం లో మృతి చెందిన వాడకాని రాజ్ కుమార్ (చిన్న) కుటుంబానికి భారతీ య జనతా పార్టీ అండగా ఉంటుం దని ఆ పార్టీ అల్లూరి జిల్లా అధ్యక్షు రాలు, మఠం పంచాయతీ సర్పంచ్, మఠం శాంత కుమారి అన్నారు. చింతపల్లి – నర్సీపట్నం ప్రధాన రహదారిలోని లమ్మసింగి కొండ (ఘాటి) రహదారిలో రెండు ద్విచక్ర వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్న సంఘటనలో దుర్మరణం పాలైన బీజేపీ సీనియర్ కార్యకర్త, లంబసింగి పంచాయతీ ప్రస్తుత వార్డ్ సభ్యుడు వాడకాని రాజు కుమార్ (చిన్ని) గురువారం ప్రమాదానికి గురై మరణించిన విషయం పాఠకులకు తెలిసిం దే. ఈ విషయం తెలుసు కున్న ఆమె పార్టీ శ్రేణులతో కలిసి శుక్రవారం లంబసింగి చేరుకుని ఆయన పార్థివదేహానికి నివాళులు అర్పించారు. ఈ క్రమం లో కుటుంబ సభ్యులను ఓదార్చి, రాజ్ కుమార్ అంతిమ సంస్కారాల నిమిత్తం పార్టీ నుండి పదివేల రూపా యలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాజ్ కుమార్ కుటుంబానికి పార్టీ అండగా ఉంటుం దన్నారు. కార్య కర్తలే పార్టీకి పునాది వంటివా రన్నారు. రాజ్ కుమార్ లేని లోటు పూడ్చ లేనిదన్నారు. పార్టీ కోసం చేసిన కృషిని ఎల్లప్పుడూ మరువ లేమన్నారు. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి కలగాలని, కుటుంబ సభ్యు లు ధైర్యంగా ఉండాలని మనో నిబ్బరాన్ని కలిగించారు. ఈ కార్య క్రమంలో ఆ పార్టీ నాయకులు రామ కృష్ణ, పెనుమాక రవి కుమార్, లకే భాస్కర్ రావు, కేంద్ర కాఫీ బోర్డు సభ్యుడు జైతి ప్రభాకర్, జిల్లా ఐ టి కన్వీనర్ పందా ఈశ్వర రావు, రాష్ట్ర గిరిజన మోర్చా కార్యవర్గ సభ్యులు కదుళ్ల శ్రీనివాస్, బీజేపీ సీనియర్ నాయకులు, నీటి సంఘం అధ్య క్షులు బోనంగి బాలయ్య పడాల్, పార్టీ మండల అధ్యక్షులు సాగిన బాల కృష్ణ, ప్రధాన కార్యదర్శి మహేష్, సీనియర్ నాయకులు వసుపరి శ్రీనివాస్, దేపూరి సోమ లింగం, మర్రి సాంబ, మర్రి శ్రీను, కిముడు రాంబా బు కార్యకర్తలు రాజ్ కుమార్ పార్థివ దేహానికి నివాళులర్పించారు..

## స్వస్త్ నారి సశక్త్ పరివార్ అభియాన్ వార్సికోత్సవం



**అనంతగిరి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** అనంతగిరి మండలం లోని గుమ్మ పంచాయతీలో 8వ రాష్ట్రీయ పోషణ మాసోత్సవ కార్యక్రమంలో భాగంగా లొంగుపర్తి పిహెచ్సి మంజు భార్గవి, రాకేష్ కుమార్ ఆధ్వర్యంలో గ్రామస్తులకు అవగాహన సదస్సు ఏర్పాటు చేసి సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 16 వ తేదీ వరకు అంగన్వాడి కేంద్రాల పరిధిలో 8వ రాష్ట్రీయ పోషణ మహోత్సవాలు నిర్వహించడం గూర్చి మరియు స్థూలకాయ చక్కెర , నూనెల వినియోగం తగ్గించి స్థూలకాయ నివారణ గూర్చి,ఆరోగ్య కరమైన ఆహారపు అలవాట్లను ప్రోత్సహించడం బాల్య బాల్యరంభ దశలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గూర్చి గ్రామస్తులుకు అవగాహన కలిగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది మరియుమెడికల్ డిపార్ట్మెంట్ అంగన్వాడి కార్యకర్తలు, ఏఎన్ఎం, ఆశకార్యకర్తలు పాల్గొనడం జరిగినది.

## లోతుగెడ్డ నుండి రాళ్లగెడ్డ కొత్తూరు వరకు రహదారికి మరమ్మత్తులు నిర్వహించండి

**- మూడు పంచాయతీల గ్రామాల ప్రజల రహదారి సమస్యకు పరిష్కారం చూపండి - స్పందన కార్యక్రమంలో పాడేరు ఐటిడిఏ పిఓ కు వినతిపత్రం సమర్పిస్తున్న బలపం సర్పంచ్ రమేష్ నాయుడు**



**చింతపల్లి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని లోతుగెడ్డ గ్రామ సమీప వంతెన నుంచి రాళ్ల గెడ్డ కొత్తూరు వరకు గల ప్రధాన రహదారి మరమ్మత్తులకు గురి కావ డం తో ఆ రహదారి గుండా రాకపోక లు సాగించే 3 పంచాయతీల ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా రని బలపం సర్పంచ్ కొర్ర రమేష్ నాయుడు అన్నారు. ఈ విషయమై శుక్రవారం అల్లూరి జిల్లా పాడేరు లో నిర్వహిస్తున్న స్పందన కార్య క్రమంలో రహదారి సమస్యపై పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారిణి శ్రీ పూజ కు వినతి పత్రం సమర్పిం చారు. ఈ విషయమై ఆయన మాట్లాడుతూ మారుమూల పంచా యతీ అయిన బలపం పంచాయ తీలో 33 గ్రామాలు ఉన్నాయన్నారు. అదేవిధంగా ఆ పంచాయతీని అనుకొని మరో రెండు పంచాయతీల గ్రామాల ప్రజలు, అదేవిధంగా ఒడిస్సా రాష్ట్రానికి చెందిన కొన్ని గ్రామాలు ఈ రహదారి గుండా రాకపోకలు సాగిస్తున్నారన్నారు. అటువంటి ఈ రహదారి ఈ మధ్య కాలంలో కురిసిన వర్షాల కారణంగా



మరమ్మత్తులకు గురై గుంతల మయంగా తయారయింది అన్నారు. ఈ సమస్యపై పలుమార్లు అధికా రులకు ఫిర్యాదు చేయడం జరిగిం దన్నారు. అదే క్రమంలో నేడు పాడేరు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారికి స్పందన కార్యక్రమంలో లిఖిత పూర్వకంగా వినతి పత్రం సమర్పిం చడం జరిగిందన్నారు. ప్రజల ఇబ్బందిని దృష్టిలో ఉంచుకొని త్వరగా ఈ రహదారిని తారు రోడ్డు గా నిర్మాణం పూర్తి చేయాలని ఈ సందర్భంగా ఆమెను కోరినట్లు ఆయన తెలిపారు. ఆ పంచాయతీ ఎంపీటీసీ సభ్యురాలు బచ్చలి మచ్చమ్మ, వైకాపా నాయకుడు బచ్చలి బాబురావు, పంచాయతీ ప్రజలతో కలసి వినతి పత్రం సమర్పించినట్లు ఆయన తెలిపారు.

## బదిలీ వైద్య సిబ్బందికి సన్మానం



**డుంబ్రిగుడ, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మండలంలోని కిల్లోగుడ ప్రాథమిక కేంద్రంలో విధులు నిర్వహిస్తూ ఇటీవల జరిగిన బదిలీల్లో వేరే స్థానంలో వెళ్లిన హెల్త్ అసిస్టెంట్లు, ఏఎన్ఎంలు, పిహెచ్ఎన్, హెల్త్ సూపర్వైజర్లతో పాటు మిగిలిన వైద్య సిబ్బందికి స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మాన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బందికు సాలువలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా వైద్యాధికారులు నజీబ్,కుమార్ రత్న మాట్లాడుతూ ఈ పిహెచ్సిలో ఏ విధంగా విధులు నిర్వహించారో అదేవిధంగా బదిలీపై వెళ్లిన పీహెచ్సీలో కూడా సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఓ సంజీవ్,పి హెచ్ ఎన్ జానకి ,హెచ్ వి పుష్ప,హెల్త్ అసిస్టెంట్లు ఎస్ ప్రభాకర్ ,,వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## తర్లి పాఠశాలకు 70000 విరాళం

**రాష్ట్ర బీసీ సెల్ నాయకులు ధర్మాన తేజ్ కుమార్**





**సారవకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో తల్లి గ్రామం గిరిజన సంక్షేమ ఆశ్రమ బాలుర వసతిగృహం పాఠశాలకు రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి ధర్మాన తేజ్ కుమార్ 70 వేల రూపాయలు విరాళంగా ఇచ్చారు పాఠశాల మైదానంలో వర్షం కురిసే సమయంలో నీరు నిల్వ ఉండిపోయి దుర్వాసనబురదమయం దోమలు కాటుకు గురై పలు రకాల ఇబ్బందులకు గురయ్యే వాళ్లు ఎక్కడ పరిస్థితిని పాఠశాల సిబ్బంది ధర్మాన తేజ కుమార్ కు వివరించగా వెంటనే స్పందించి మైదానంలో ఎర్రమట్టి కంకర వేయించి యంత్రాలతో చదును పనులు చేయిస్తున్నారు.

## ఆకుకూరలు, చిరుధాన్యాలతోనే పరిపూర్ణ ఆరోగ్యం

**ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి**



**చింతపల్లి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** పాతకాలపు ఆహారపు అలవాట్లు, ఆకు కూరలు, చిరు ధాన్యాల తోనే పరిపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసిడిఎస్ సిడిపిఓ శ్రీదేవి అన్నారు. శుక్రవారం భౌర్తి, పశు వుల బంధ ,డైరీ నగర్ కాలనీల లోని అంగన్వాడి కేంద్రాలలో నిర్వహిస్తున్న పోషణ మహా కార్య క్రమాలకు ఆమె ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భ వతులు, బాలింతలు, చిన్న పిల్లల తల్లి దండ్రు లు, ఇతర కుటుంబ సభ్యులకు, కిషోర్ బాలికలు తీసుకోవాల్సిన పౌష్టికాహారం గురించి వివరించారు. ముఖ్యంగా పాత కాలం ఆహారపు అలవాట్లు చేసు కోవాలన్నారు. ప్రతిరోజు ఆకుకూరలు, చిరు ధాన్యా లు తీసుకోవాలని, ముఖ్యంగా ఉప్పు, పంచదార, నూనెల వాడ కాన్ని తగ్గించాలన్నారు. వాటి వలన అనేక అనారోగ్య సమస్యలు తలెత్తు తున్నాయని, ముఖ్యంగా ఉప్పు, చక్కెర, నూనెలు అవసరమైన దాని కన్నా ఎక్కువ ఉపయోగించ డం వలన రక్తపోటు, గుండెకి సంబంధిం చిన అనారోగ్యాలు, మధుమేహం, మూత్రపిండాల కు (కిడ్నీలకు) సంబంధించిన వ్యాధులు రావడానికి అవకాశం ఉందని, కాబట్టి వాటి వినియోగం విషయంలో ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని లబ్ధిదారు లకు ఆమె సూచించారు. ఈ కార్య క్రమం లో సెక్టార్ సూపర్వైజర్లు గౌరీ, జయ భారతి, అంగన్వాడీ కార్య కర్తలు, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

## విశ్వకర్మ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎంపీపీ



**సారవకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలంలో సారవకోట మరియు బొంతు జంక్షన్ వద్ద ఏర్పాటుచేసిన శ్రీ విరాట్ విశ్వకర్మ జయంతి వేడుకల్లో శుక్రవారం ఎంపీపీ చిన్నాల కూర్మినాయుడు పూజల్లో పాల్గొని తీర్థప్రసాదాలు స్వీకరించారు ఈయనతో పాటు టిడిపి పార్టీ నాయకులు ఇప్పిలి ఆంజనేయ ప్రసాద రావు వైస్ ఎంపీపీ ప్రతినిధి శోభనాపురం మురళిసర్పంచులు పోలాకి చిన్నబాబు గుంటి లక్ష్మణ రావు మాజీ సర్పంచ్ భద్ర లక్ష్మీనారాయణ ఈట్రాదుల వెంకటరమణ మెదిలి జగదీశ్వరరావు పార్టీ నాయకులు ఈ రెండు చోట్ల ఏర్పాటు చేసిన విరాట్ విశ్వకర్మ పంచ వృత్తుల సంఘ నాయకులు పాల్గొన్నారు

## ఎంపీడీవో కలిసిన బిజెపి నాయకులు



**టెక్కలి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఇటీవల టెక్కలి ఎంపీడీవో బాధ్యతలు స్వీకరించిన రేణుక ను టెక్కలి బిజెపి నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. ముందుగా దుస్సాలువతో సత్కరించి భగవద్గీత ను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.కూటమి ప్రభుత్వం లో ప్రజలకు సంక్షేమ పథకాలు సక్రమంగా అమలు అయ్యేలా కృషి చేయాలని కోరారు. మండలం లో అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలు గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టెక్కలి మండల అధ్యక్షులు జర్జాన రాంజీ(మార్కెట్ కమిటీ డైరెక్టర్), జిల్లా ఉపాధ్యక్షులు నడుపురి లక్ష్మీనారాయణ, యువ మోర్చా రాష్ట్ర ఎగ్జిక్యూటివ్ మెంబర్ ధూపాన రాజ కుమార్ రెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ జన్ని పరమేశ్వరరావు, జిల్లా స్వచ్ఛభారత్ కన్వీనర్ లింగరాజ్, ప్రధాన కార్యదర్శి నీతింటి రాజారావు,శాసన పూరి శ్రీను,చింతాడ శ్రీను,ఉపాధ్యక్షులు ఒడిస్సా బాబురావు(ఆర్మీ), తదితరులు పాల్గొన్నారు.

## ప్రధానమంత్రికి జన్మదిన వేడుకలు



**సారవకోట, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** సారవకోట మండలానికి చెందిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రబిజెపి కౌన్సిల్ మెంబర్ కొనతుల మణమ్మ ఆధ్వర్యంలో సారవకోట గ్రామంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి జన్మదిన వేడుకలు శుక్రవారం మోడీ ఆకృత రూపంలో మాస్కులుధరించి నిర్వహించారు నారి ఆత్మ నిర్భర్ భారత్ మహిళలు మోడీ జన్మదిన వేడుకలలో భాగంగా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు కేంద్ర ప్రభుత్వం చే గుర్తింపు పొందిన ప్రతి కార్యక్రమము రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ అయిన కొనతుల మనమ్మ నిర్వహిస్తున్నారు.

### మృదువైన, శక్తివంతమైన పని తీరుతో..

# ఒప్పో ఇండియా ఎఫ్ 31 5జీ సిరీస్ ఆవిష్కరణ

**విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మృదువైన, శక్తివంతమైన, మన్నికైన పనితీరుతో ఒప్పో ఇండియా ఎఫ్31 5జి సిరీస్‌ను ఆవిష్కరించింది. ఇది భారతదేశంలో మన్నిక, సున్నితమైన పనితీరు అవసరాన్ని తీర్చడానికి రూపొందించబడింది. ఈ కొత్త సిరీస్ మూడు మోడల్స్‌లో అందుబాటులో కలవు. ఎఫ31 ప్రొం, ఎఫ్31ప్రో, ఎఫ్31. దీర్ఘకాలిక బ్యాటరీ, మెరుగైన వేడి నిర్వహణ, అధునాతన కనెక్టివిటీతో ఇవి రూపొందాయి. ఈ అప్‌గ్రేడ్‌లతో ఎఫ్31 5జీ సిరీస్ భారతదేశంలో రూ.35,000 లోపు అత్యంత సున్నితమైన, అత్యంత మన్నికైన స్మార్ట్‌ఫోన్ శ్రేణిగా నిలిచింది. వినియోగదారులు తమ ఫోన్‌లను తరచుగా పడవేస్తున్నట్లు అంగీకరించారు. ఎఫ్31 5జీ సిరీస్ దీనిని నేరుగా పరిష్కరిస్తుంది. ఈ వరుసలో 360ౕ కవచం ఉంటుంది, ఇది బహుళ-పొరల గాలి సంచి నిర్మాణంతో ఉంటుంది, అంతర్గత. భాగాలను బాహ్య ప్రభావం నుంచి కాపాడుతుంది. బయట దూళి నుంచి, నీటిలో మునిగినప్పుడు, 80ౕసెంటీగ్రెడ్ వరకు ఉష్ణోగ్రతలలో ఉన్న అధిక పీడన నీటిజెట్లను కూడా సమర్ధవంతంగా నిరోధిస్తాయి. దుకాణదారుడు జిడ్డుగల వేళ్లతో ఫోన్‌ను ఉపయోగిస్తున్నప్పుడు లేదా రద్దీగా ఉండే మార్కెట్‌లో దూరిపోయే వ్యాపారి ఫోన్ పని చేస్తుందని ఆశించవచ్చు. ఎఫ్31 టీ, కాఫీ, పాలు, డిటర్జెంట్ తో సహా 18 రోజు వారీ ద్రవాలను కూడా తట్టుకుంటుంది. సాఫ్ట్‌వేర్ స్థాయిలో ఒప్పో రెండు ఇంజిన్ మృదుత్వ వ్యవస్థ, మూడు భాగాల ఇంజిన్, ప్రకాశించే ప్రదర్శన యంత్రం కలయికతో యాప్‌ల స్విచ్ వేయడాన్ని సాఫీగా ఉంచుతుంది. ఇది ఆరు సంవత్సరాల పాటు స్థిరంగా పని తీరు అందించాలనే హామీ ఇస్తుంది. మూడు మోడల్స్ అన్నీ కలర్ ఒఎస్15తో వస్తాయి. ఇందులో రెండు ఇంజన్ల మృదుత్వ వ్యవస్థ. ఉంటుంది. మూడు భాగాల ఇంజిన్ సిపియు జ్ఞాపక శక్తి నిల్వ, గణన పద్ధతులను సమర్థంగా నియంత్రించి అవసరం లేని పెరుగుదలను తగ్గిస్తుంది. దీని వల్ల మొత్తం మృదుత్వం 22 శాతం పెరుగుతుంది. మ్యాప్స్, వాట్సాప్, యూట్యూబ్, కెమెరా వంటి అనేక యాప్స్‌ను వేగంగా మార్చుకొని ఉపయోగించే వినియోగదారులు సాఫీగా పని చేస్తున్నట్లు గమనిస్తారు. నేవిగేషన్, ఫుడ్ డెలివరీ యాప్ ఇన్‌స్టాగ్రామ్ వంటి అనేక యాప్స్ బ్యాక్ గ్రౌండ్‌లో



తెరిచి ఉన్నప్పుడు, వాటిలో ఏదీ అనుకోకుండా మూసివేయబడదు. దీనిలోని అనుకూల ఉష్ణ నియంత్రణ విధానం ద్వారా అధిక వేడి పరిమితిని 42 డిగ్రీల సెల్సియస్ నుండి 45 డిగ్రీల సెల్సియస్ వరకు పెంచడం జరిగింది. ఎఫ్29 యాంత్రిక నిర్మాణం ఆధారంగా, ఎఫ్31 లో హంటర్ యాంటినా ఆర్కిటెక్చర్ 2.0 91.6 శాతం ఫ్రేమ్ వ్యాప్తితో వస్తుంది, సాధారణంగా స్మార్ట్‌ఫోన్‌లలో 50 నుంచి 70 శాతం మాత్రమే. జియో కూడా ఎఫ్31 5జి సిరీస్ ను రూ.35,000 లోకెల్లా ఉత్తమ నెట్‌వర్క్ ఫోన్‌గా పరీక్షించింది. దీని వల్ల కాల్స్, యూపీఐ చెల్లింపులు, ప్రత్యక్ష మార్గదర్శనం నిరంతరం సాఫీగా సాగుతాయి.

## 15 వేల లోపు టాబ్లెట్ విభాగాన్ని సరికొత్త moto pad 60 NEOతో విస్తరిస్తున్న మోటరోలా

### ఈ సెగ్మెంట్ అత్యంత సన్నని, తేలికైన 5G-రెడీ టాబ్లెట్, సెగ్మెంట్ ఏకైక 11" 2.5K 90Hz డిస్ప్లే మోటో పెన్, పాంటోన్ - క్యూరేటెడ్ డిజైన్, మీడియాటెక్ D6300 ద్వారా శక్తిని కలిగి ఉంది - అన్నీ కేవలం 12,999 ధరకే

**విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** మొబైల్ టెక్నాలజీలో ప్రపంచ అగ్రగామి, భారతదేశ ప్రముఖ స్మార్ట్‌ఫోన్ బ్రాండ్ అయిన మోటరోలా, భారతదేశంలో తన ఎకోసిస్టమ్ పోర్ట్‌ఫోలియోను మరింత విస్తరించేందుకు, ఈరోజు సరికొత్త moto pad 60 NEOను విడుదల చేస్తున్నట్లు ప్రకటించింది. వినోదం, సృజనాత్మకత, ఉత్పాదకతను సజావుగా మిళితం చేయడానికి రూపొందించబడిన ఈ టాబ్లెట్, 90Hz రిఫ్రెష్ రేట్‌తో కూడిన ఏకైక 11" 2.5K డిస్ప్లేతో తన విభాగంలో కొత్త ప్రమాణాలను నెలకొల్పుతుంది. రాయడం, స్కెచింగ్, తక్షణ శోధన కోసం బాక్స్ లోపల moto penతో బండిల్ చేయబడింది. కేవలం 490 గ్రా. బరువు, 6.9 మి.మీ. సన్నని కొలతలు కలిగిన మోటో ప్యాడ్ 60 NEO తన తరగతిలో అత్యంత తేలికైన, సన్నని 5G-రెడీ టాబ్లెట్. ఇది ప్రయాణంలో ఉపయోగించడానికి అనువు గా ఉంటుంది. సులభమైన ఫైల్ బదిలీ, స్క్రీన్ షేరింగ్, క్రాస్ డివైస్ కంట్రోల్ కోసం అధునాతన స్మార్ట్ కనెక్ట్ ఫీచర్ ద్వారా శక్తివంతం. మీడియాటెక్ డైమెన్సిటీ 6300 5G ప్రాసెసర్‌తో వస్తుంది. ఇది మల్టీ టాస్కింగ్, స్ట్రీమింగ్, గేమింగ్, మరిన్నింటికి సున్నితమైన పనితీరును అందిస్తుంది. అన్నీ ప్రీమియం పాంటోన్-క్యూరేటెడ్ బ్రాంజ్ గ్రీన్ డిజైన్‌లో చుట్టబడి ఉంటాయి. moto pad 60 NEO ఈ విభాగంలో కొత్త ప్రమాణాన్ని నెలకొల్పింది. ఈ విభాగంలో ఒకేఒక్క 11-అంగుళాల 2.5K డిస్ప్లేగా పరిశ్రమలో అగ్రగామిగా ఉన్న 90Hz రిఫ్రెష్ రేట్‌ను కలిగి ఉంది. ఇది చదువు, స్ట్రీమింగ్, గేమింగ్‌ను గతం లో కంటే మరింతగా లీనమయ్యేలా చేస్తుంది. లెక్చర్స్ లోని స్ఫుటమైన వివరాలు, సినిమాల్లోని శక్తివంతమైన విజువల్స్ మొదలుకొని వేగవంతమైన గేమ్‌లలో ఫ్లూయిడ్ మోషన్ వరకు, డిస్ప్లే ప్రతి కార్యాచరణను సజావు గా, ఆకర్షణీయంగా అనిపించేలా చేస్తుంది. మోటో పెన్‌తో వినియోగదారులు తక్షణమే శోధించడానికి సులభంగా రాయవచ్చు. స్కెచ్ చేయవచ్చు లేదా సర్కిల్ చేయవచ్చు. ఇది ఉత్పాదకత, సృజనాత్మకత రెండింటినీ పెంచు తుంది. కేవలం 490 గ్రా., 6.9 మిమీ సన్నని, moto pad 60 NEO ఈ విభాగంలో అత్యంత తేలికైన, సన్నని 5G-రెడీ టాబ్లెట్. ఇది రాజీ లేకుండా పోర్టబిలిటీని పునర్నిర్వచించింది. దీని సొగసైన ప్రొఫైల్ బ్యాగ్‌లోకి జారుకోవడం లేదా ఒక చేతిలో హాయిగా తీసుకెళ్లడాన్ని సులభం చేస్తుంది. అంతేగాకుండా, ఈ విభాగంలో చాలా అరుదుగా ఉండే అంతర్నిర్మిత 5G కనెక్టివిటీ, ప్రయాణంలో ఉత్పాదకత, వినోదాన్ని అంతరాయం లేకుండా ఉంచుతుంది. తన స్లిమ్ ఫామ్ ఫ్యాక్టర్‌కు అనుబంధంగా డాల్బీ అట్మోస్‌తో ట్యూన్ చేయబడిన లీనమయ్యే క్వాడ్-స్పీకర్ సిస్టమ్ ఉంది. ఇది ప్రతి తరగతి, సినిమా లేదా ప్లేజాబితాలో మిమ్మల్ని చుట్టుముట్టే శక్తివంతమైన, సినిమాటిక్ ధ్వనిని అందిస్తుంది. మోటరోలా స్మార్ట్ కనెక్ట్ ఇంటిగ్రేషన్ moto pad 60 NEOని ఏవైనా స్మార్ట్‌ఫోన్లు, పీసీలతో ఏకీకృతం చేస్తుంది. ఇది సులభమైన క్రాస్-డివైజ్ వర్క్‌ఫ్లోలను అనుమతిస్తుంది, ఉత్పాదకతను పెంచుతుంది. క్రాస్ కంట్రోల్‌తో, వినియోగదారులు తమ ఫోన్, పీసీ, టాబ్లెట్‌ను ఒకే కీబోర్డ్, మౌస్‌ని ఉపయోగించి ఆపరేట్ చేయవచ్చు. తద్వారా యాప్ కంటిన్యుటీ అనేది యాప్‌లు స్క్రీన్‌లలో అంతరాయం లేకుండా సజావుగా తిరిగి ప్రారంభమయ్యేందుకు వీలు కల్పిస్తుంది. స్మార్ట్ క్లిప్‌బోర్డ్, ఫైల్ ట్రాన్స్‌ఫర్ వంటి ఫీచర్లు పరికరాల మధ్య డ్రాగ్, డ్రాప్, కాపీ, పేస్ట్‌ను సుల భంగా చేస్తాయి. స్వైప్ టు స్ట్రీమ్ అనేది యాప్‌లు లేదా మీడియాను టాబ్లెట్ నుండి పీసీ లేదా ఫోన్‌కు తక్షణమే తరలించడానికి వీలు కల్పిస్తుంది. అదనపు బహుముఖ ప్రజ్ఞ కోసం, ప్రో వెబ్‌క్యామ్ మోడ్ అనేది టాబ్లెట్ లేదా ఫోన్‌ను పీసీల కోసం అధిక-నాణ్యత వెబ్‌క్యామ్‌గా మారుస్తుంది. స్మార్ట్, మరింత కనెక్ట్ చేయబడిన అనుభవా లను అందిస్తుంది.

## ఈ పండుగ సీజన్‌లో మెన్ ఆఫ్ ప్లాటినం ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్ కోసం

**విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ప్లాటినం గిల్డ్ ఇంటర్నేషనల్ (పీజీఐ) ఇండియా అందించే మెన్ ఆఫ్ ప్లాటినం బ్రాండ్ ఈ పండుగ సీజన్‌లో ఎంఎస్ ధోని సిగ్నేచర్ ఎడిషన్‌తో తిరిగి వచ్చింది - ఇది ఆధునిక ఐకాన్ శాశ్వత వార సత్వాన్ని ప్రతిబింబించే ఆభరణాల శ్రేణి. విలువైన ఆభరణాలలో స్వచ్ఛత అత్యున్నత ప్రమాణాలలో ఒకటైన 95% స్వచ్ఛమైన ప్లాటినంతో రూపొందించబడిన ప్లాటినం సహజంగా తెల్లగా ఉంటుంది. ఇది ఎప్పుడూ వెలిసి పోదు లేదా మసకబారదు. ప్రతి పీస్ కూడా శాశ్వతంగా ఉండేలా రూపొందించబడింది - అది సూచించే విలువల మాదిరిగానే. బలమైన, అరుదైన, శాశ్వతమైన, ప్లాటినం ఎంఎస్ ధోని కెరీర్‌ను నిర్వచించిన లక్షణా లను ప్రతిబింబిస్తుంది: కోలుకునే తత్వం, ప్రశాంతత, నిశ్శబ్ద విశ్వాసం.

## హెండ్స్ 2హెల్ప్ సేవలకు మేము సైతం

### – గాయత్రి కాలేజ్ విద్యార్థులు



**మధురవాడ, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** జీవీఎంసీ జోన్ 1 పరిధి మధురవాడ,కొమ్మాది గాయత్రి విద్యా పరిషత్ ఇంజినీరింగ్ కాలేజీ MCA (2004–26) సంవత్సరం విద్యార్థులు హెండ్స్2 హెల్ప్ (9000064322) ద్వారా చేస్తున్న కార్యక్రమాలకు ప్రోత్సహిస్తూ "మేము సైతం" అంటూ మధురవాడలోని వైజాగ్ వృద్ధుల ఆశ్రమంలోని వారికి మధ్యాహ్నం భోజనంతో పాటు పండ్లు అందజేశారు. కార్యక్రమంలో గాయత్రి విద్యా పరిషత్ MCA డిపార్ట్మెంట్ అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా హెండ్స్2 హెల్ప్ వ్యవస్థాపక అధ్యక్షులు వెంకట్ చిన్ని మాట్లాడుతూ విద్యార్థులు ఇటువంటి కార్యక్రమాలు చేయడం Lgra సంతోషకరమని యువత సహాయ సహకారాలు తమ సంస్థకు ఎంతో అవసరమని కొనియాడారు.కార్యక్రమంలో పాల్గొన్న వారికి, వారి కుటుంబ సభ్యులకు, కాలేజీ యజమాన్యనికి మరియు సిబ్బందికి తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## తెలుగు జర్నలిస్ట్ ఫోరం సభ్యత నమోదు చేసుకోండి

### జర్నలిస్టులకు తోడుగా టీజేఎఫ్



**విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** తెలుగు జర్నలిస్ట్ ఫోరం ప్రతి ఏడాది నిర్వహించే విధంగానే ఈ ఏడాది కూడా దసరా పండుగ సంబరాలకు సిద్ధమవుతోంది. ఈ నేపథ్యంలో సభ్యులందరూ తమ సభ్యత్వాన్ని రెన్యువల్ చేసుకోవాలని తెలుగుజర్నలిస్టు ఫోరం ఫౌండర్, టీజేఎఫ్ ప్రెసిడెంట్ ఈశ్వర చౌదరి తెలిపారు. ఈ సభ్యత్వ రెన్యూవల్స్ కార్యక్రమం సెప్టెంబర్ 17నుండి 21 వరకు జరుగుతుందని తెలియజేశారు. రెన్యువల్ చేసుకున్న సభ్యులకు మాత్రమే దసరా కిట్ అందజేయబడుతుంది. త్వరలో దసరా సంబరాల తేదీ, కార్యక్రమ వివరాలను తెలియజేస్తామని టీజేఎఫ్ ప్రెసిడెంట్ ఈశ్వరచౌదరి తెలియజేశారు. గాంధీనగర్, సీతమ్మధారలోని సునీత నర్సింగ్ హోమ్ దగ్గర ఉన్న ఫోరం కార్యాలయంలో ఈ రెన్యువల్ చేయించుకోవాలని ఆయన తెలిపారు. ఫోరం ఫౌండర్, ప్రెసిడెంట్ ఈశ్వర్ చౌదరి సభ్యులందరూ రెన్యువల్ చేసుకుని కార్యక్రమంలో పాల్గొని ప్రతీ ఏడాది లాగానే ఈ ఏడాది కూడా దసరా సంబరాలను అంబరాన్ని తాకించి, విజయవంతం చేయాలని పత్రికాముఖంగా కోరారు.

## జిల్లా స్థాయిలో బేస్ బాల్ సెలక్షన్స్



**భీమిలి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** భీమునిపట్నం లో ఫుట్ బాల్ గ్రౌండ్లో కేథరిన్ స్కూల్ వారి ఆధ్వర్యంలో జిల్లా స్థాయిలో బేస్ బాల్ సెలక్షన్స్ నిర్వహించడం జరిగినది.ఈ యొక్క కార్యక్రమానికి ముఖ్య అతిథిగా 2వ వార్డు కార్పొరేటర్ శ్రీమతి గాడు చిన్నికుమారిలక్ష్మి నాయుడు హాజరై సెలెక్షన్స్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ మాట్లాడుతూ యువతకు క్రీడలనేవి, మానసిక ప్రశాంతతను, దేహదారుడ్యాన్నీ,ఆరోగ్యాన్ని కలుగజేస్తాయని మరియు క్రీడలపట్ల రాష్ట్ర ప్రభుత్వం మనకు ప్రోత్సాహాన్ని స్తుంది.కనుక ప్రతి ఒక్కరూ ఈ యొక్క అవకాశాన్ని వినియోగించు కోవాలని ప్రసంగించారు.ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన కేథరిన్ స్కూల్ వారిని అభినందించారు.

## మెయిన్ రోడ్డు షాప్స్ ముందు ఉన్న షెల్టర్‌ను తొలగించడంపై సిపిఐ సమావేశం




**తగరపువలస, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** తగరపువలస సిపిఐ కార్యాలయం సమావేశం లో జరిగినది నిన్న జీవీఎంసీ తగరపువలస ఏరియా మెయిన్ రోడ్ లోని షాపులు ముందు ఎండకు వేసుకునే షెల్టర్లు తొలగించి ముందస్తు సమాచారం లేకుండా రోడ్డు మార్జిన్ దుకాణదారులను కూడా జీవీఎంసీ వారు హెచ్చరికలు వారి జీవన విధానం మీద బ్రతుకుతెరువు ఇబ్బంది కలిగించే విధానంగా చేచియున్నారు మరి వీళ్ళకి ఎక్కడో ప్రత్యన్న మార్గం చూపించవలసిందిగా భారత్ కమ్యూనిస్టు పార్టీ సిపిఐ కోరుతూ ఉన్నది మరి వీరిని ఎలాగా ఇబ్బంది పెట్టడం కరెక్ట్ కాదని సిపిఐ తగరపువలస సమావేశంలో విచారం వ్యక్తిని చేసింది సదరు దుకాదను దారులు అందరినీ పిలిపించి వారిని తగిన సూచనలు అడిగి మీదట ఇలాంటి కార్యక్రమాలు చేయాలని మా యొక్క అభిప్రాయం వాళ్ల జీవన విధానం మీద దెబ్బ కొట్టొద్దు అని మా యొక్క చూసిన కావున మరొకసారి కొను పరిశీలన చేయాలని కోరుచున్నాం ఈ సమావేశంలో ఏరియా కార్యదర్శి కానూరు రాంబాబు సహాయ కార్యదర్శి మోర్ అప్పలరాజు వీర్రాజు ఆదినారాయణ అప్పారావు ముత్యాలరావు మొదలగు కార్యకర్తలు పాల్గొన్నారు.

## గ్రీన్ ఏపీ కోసం అందరూ మొక్కలు నాటాలి



**విశాఖ సిటి, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** గ్రీన్ ఏపీ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటించి పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. స్వచ్ఛాంధ్ర – స్వర్ణాంధ్ర కార్యక్రమాలను ఉధృతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. సెప్టెంబర్ మూడో శనివారం జిల్లాలో చేపట్టా ల్సిన కార్యక్రమాల షెడ్యూల్ పై కలెక్టరేట్ మీటింగు హాలులో శుక్రవారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాలు ఉత్సాహంగా చేపట్టాలని, అందరూ భాగస్వా మ్యం కావాలని సూచించారు. అన్ని కార్యాలయాల పరిధిలో ఖాళీ స్థలా ల్లో మొక్కలు నాటాలని, పచ్చదనాన్ని పెంపొందించేందుకు చర్యలు తీసుకో వాలని చెప్పారు.అటవీ శాఖ అధికారులు మొక్కలు అందజేయాలని ఆదేశించారు.

## స్వచ్ఛోత్సవ్ పోస్టర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్




**విశాఖ సిటీ, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** 2025 స్వచ్ఛోత్సవ్ కార్యక్రమాల్లో భాగంగా రూపొందించిన పోస్టర్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ శుక్రవారం కలెక్టరేట్ మీటింగు హాలులో ఆవిష్కరించారు. ఈ నెల 17 నుంచి మొదలైన స్వచ్ఛోత్సవ్ కార్యక్రమాలు అక్టోబర్ 02వ వరకు కొనసాగుతాయని కలక్టర్ ఏం ఎన్ హరింద్రప్రసాద్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీఆర్వో భవానీ శంకర్, జడ్పీ సీఈవో నారాయణమూర్తి డీపీవో శ్రీనివాసరావు ఇతర అధికారులు పాల్గొన్నారు.

### ఉత్తరాంధ్ర కన్వీనర్ షేక్ ఇస్మాయిల్ ఆధ్వర్యంలో

## నూర్ భాషా దూదేకుల సంఘం సమావేశం

**గాజువాక, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** అక్కయ్య పాలెం మోలానా అబ్దుల్ కలాం షాదీఖానా లో ఉత్తరాంధ్ర కన్వీనర్ షేక్ ఇస్మాయిల్ ఆద్వర్యంలో ఉమ్మడి విశాఖ జిల్లా నూర్ భాషా దూదేకుల సంఘం సమావేశం జరిగింది, ఈ సమావేశం ముఖ్య ఉద్దేశ్యం విశాఖ జిల్లాలో ఉన్న ఏడు నియోజకవర్గాల నూర్ బాషా దూదేకుల కమిటీలు ఏర్పాటు చేయటం, గాజువాక, భీమిలి, పెందుర్తి, విశాఖ తూర్పు, విశాఖ పశ్చిమ, విశాఖ ఉత్తరం, విశాఖ దక్షిణ నియోజకవర్గ కమిటీలు, మరియు విశాఖ జిల్లా కమిటీ, విశాఖ జిల్లా మహిళా కమిటీ వేయటం జరిగింది,ఈ సమావేశానికి సుమారు 200 మంది సోదరులు 50 మంది మహిళలు హాజరు అయ్యారు, ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసిన వారు వేపగుంట బాబ్జి, సరిపల్లి ఖాన్, పెందుర్తి షాహుల్, అక్కయ్య పాలెం భాషా, కైలాస పురం నూర్, మర్రి పాలెం యాసీన్, అల్లి పురం మహమ్మద్, లక్ష్మి టాకీస్ మదీనా, కైలాస పురం రహీం.



ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన సోదరులు అందరికి మరియు ఏర్పాటు చేసిన సిటీ సోదరులు కి కన్వీనర్ షేక్ ఇస్మాయిల్, అబ్దుల్లా మాష్టారు, గాజువాక రెహమాన్, గాజువాక ఖాదర్,లేమర్తి రెహమాన్ , అనకాపల్లి సమ్సుద్దీన్, కొండా సాహెబ్,అన్సర్, అభినందనలు తెలియజేశారు

### అక్రమంగా మద్యం అమ్ముతున్న షాపులపై

## పోలీసులు మెరుపు దాడి




**అనందపురం, సెప్టెంబర్ 19, మేజర్‌న్యూస్:** ఆనందపురం పోలీస్ స్టేషన్ పరిధిలో అక్రమంగా మద్యం అమ్ముతున్నట్లు వచ్చిన సమాచారం మేరకు సిఐ వాసునాయుడు ఆధ్వర్యంలో ఎస్సై జి సంతోష్ వారి సిబ్బందితో కలిసి నీల కుండీలు జంక్షన్ లో మాటూర్ సత్యారావు( 60)పాన్ షాప్ లో సుమారు 21 మద్యం బాటిల్ స్వాధీనం చేసుకున్నారు అలాగే దుక్క రమణ(61) పాన్ షాప్ లో ఆరు మద్యం బాటిల్ స్వాధీనం చేసుకొని ఇరువురుపై కేసు నమోదు చేశారు

# నవరాత్రి ఉత్సవాల మండపాలకు అనుమతి తప్పనిసరి

- నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలి
- నిబంధనలు ఉల్లంఘిస్తే చర్యలు
- నిర్దేశిత ప్రాంతాలలో మండపాలు ఏర్పాటు చేయాలి
- ఎలాంటి అపశృతులు, అవాంఛనీయ ఘటనలు జరగకుండా జాగ్రత్తపడాలి
- నిర్దేశిత ప్రాంతాలలో విగ్రహ నిమజ్జనం చేయాలి
- విశాఖ సీపీ శంఖబ్రత బాగ్చీ



మేజర్ న్యూస్ : క్రైం బ్యూరో

విజయ దశమి పర్వదినాన్ని పురస్కరించుకుని నగరంలో పందిళ్ళు,మండపాలు ఏర్పాటు చేసి దుర్గ దేవి విగ్రహాలు ప్రతిష్టించి నవరాత్రి ఉత్సవాలు నిర్వహించదలచిన నిర్వాహకులు తప్పనిసరిగా అనుమతులు తీసుకోవాలని విశాఖ పోలీసులు తెలియజేస్తున్నారు.పోలీస్,జీవీఎంసీ, పబ్లిక్ హెల్త్,టౌన్ ప్లానింగ్, ఫైర్ డిపార్ట్మెంట్, ఎలక్ట్రిసిటీ డిపార్ట్మెంట్ సంబందిత డిపార్ట్మెంట్స్ సమన్వయంతో ప్రారంబించిన సింగల్ విండో వెబ్ పోర్టల్ ద్వారా అనుమతి తీసుకోవాలని వెల్లడించారు.మండపాల నిర్వాహకుల తప్పనసరిగా వారి మొబైల్ ఫోన్ తో లాగిన్ అయ్యి మండపాల వివరాలు నమోదు చేయవలసి ఉంటుందన్నారు. అనంతరం మీ మండపం వివరాలు వెరిఫై చేసి సంబందిత డిపార్ట్మెంట్స్ క్లియరెన్స్ ఇవ్వగా, దాని తరువాత జీవీఎంసీ అధికారులు ఫైనల్ అప్రూవల్ ఇవ్వడం జరుగుతుందన్నారు. తదుపరి అప్లై చేసుకున్న వారికీ క్యూ ఆర్ కోడ్ ఇవ్వడం జరుగుతుందన్నారు. దానిని మండప నిర్వాహకదారులు డౌన్లోడ్ చేసుకోవలెనని చెప్పారు డౌన్లోడ్ చేసుకున్న క్యూ ఆర్ కోడ్ ను మండపం దగ్గర కనిపించే విధంగా డిస్ప్లే చేయాలని సూచించారు.పండాల్ నిర్వాహకులు విద్యుత్ పనులు ప్రారంభించే ముందు, పండాల్ లోపల , బయట పవర్ లైన్ పరిసరాలను శ్రద్ధగా పరిశీలించాలని పేర్కొన్నారు. విద్యుత్ తీగలు పండాల్‌కు తాకకుండా చూడాలన్నారు. మండపాలలో ఏర్పాటు చేసిన విద్యుత్ తీగలను ఎవరూ అనవసరంగా తాకరాదన్నారు. షార్ట్ సర్క్యూట్ నివారణ కోసం అధిక వేడి ఉత్పత్తి చేసే బల్బులు, కవర్ లేని హాలోజన్ లాంపులు వాడకూడదని చెప్పారు.చిన్న పిల్లలను విద్యుత్ తీగల సమీపానికి అనుమతించరాదన్నారు. విద్యుత్ తీగలు తెగినపుడు లేదా మరమ్మత్తుల అవసరమున్నపుడు,విద్యుత్ శాఖ సిబ్బందిని సంప్రదించాలన్నారు.కేవలం 3-పిన్ ప్లగ్‌లు , ఎం సి బి మాత్రమే వాడాలన్నారు. ఓవర్‌లోడ్ కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.విద్యుత్ పనులు సర్టిఫైడ్ ఎలక్ట్రికల్ ఇంజినీర్లచే మాత్రమే నిర్వహించాలన్నారు.ఊరేగింపులు, నిమజ్జన స్థలాల్లో సరైన బారికేడింగ్, లైటింగ్, పబ్లిక్ అడ్రస్ సిస్టమ్, సీసీ కెమెరాలు, జనరేటర్లు ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు.కుక్కలు, పందులు వంటి జంతువులు మండపాల దగ్గరికి రాకుండా నివారించాలని చెప్పారు. మండప వేదిక వద్ద మట్టి దిగబడకుండా కప్పాలని తెలిపారు.విగ్రహాల నిమజ్జనం అధికారికంగా గుర్తించిన ప్రదేశాల్లో మాత్రమే జరగాలన్నారు.మండపాల్లో పేలుడు పదార్థాలు ఉంచకూడదని, నూనె దీపాలు వెలిగించేటప్పుడు అత్యంత జాగ్రత్త అవసరమని అన్నారు. మండపాన్ని ప్రతి రోజు మూసివేసే ముందు దీపాలు పూర్తిగా ఆర్పాలన్నారు.మండపాల సమీపంలో అగ్నికి గురి చేసే పదార్థాలు ఉంచరాదని, నీరు, ఇసుక తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలన్నారు. అగ్నిప్రమాదాల నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. అత్యవసర పరిస్థితుల్లో 101 ఫైర్ స్టేషన్‌కు కాల్ చేయాలని సూచించారు.నిమజ్జన ఊరేగింపుల్లో పటాసులు వాడకూడదని, లౌడ్‌స్పీకర్లు, మైకుల వినియోగంపై పరిమితులు ఉండాలని, పిసిబి నిర్ణయించిన డెసిబెల్ పరిమితిని అతిక్రమించకూడదన్నారు.రాత్రి 10 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు మైకులు నిషేధించడం జరిగిందన్నారు.ఊరేగింపు మార్గాల్లో ప్రజలు రంగులు వేయకూడదన్నారు.మట్టి విగ్రహాలను ప్రోత్సహించాలని వెల్లడించారు. నిమజ్జన ప్రాంతాల్లో తగినంత ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలన్నారు. మండపాల్లో కనీసం 3 వాలంటీర్లు 24/7 అందుబాటులో ఉండాలని, వారి కాంటాక్ట్ నంబర్లు స్థానిక పోలీస్ స్టేషన్‌కు ఇవ్వాలని, మండపాల కార్యకలాపాలు ప్రజలకు అసౌకర్యం కలిగించకుండా చూడాలని చెప్పారు.సరైన క్యూలైన్లు, మల్టిపుల్ గ్యాంగ్వేస్ ఏర్పాటు చేయాలన్నారు.అనుమానాస్పద వస్తువులు కనబడితే వెంటనే పోలీసులకు తెలియజేయాలన్నారు. భక్తులు తెచ్చే పెద్ద బ్యాగులు, సూట్‌కేసులు, పార్సెల్స్ అనుమతించరాదని చెప్పారు.మండపం రోడ్డులో ఒక వైపు మాత్రమే ఉండాలని, ట్రాఫిక్‌కు అడ్డంకి కాకూడదన్నారు.మండపాల వద్ద వాహనాలు పార్క్ చేయకూడదన్నారు. అనుమానాస్పదంగా ఉంటే వెంటనే పోలీసులకు తెలియజేయాలని తెలిపారు.చెడు ఉద్దేశాలున్న వ్యక్తులు మండపాల వద్ద సమస్యలు సృష్టించే అవకాశముందని, వారు కనిపిస్తే పోలీసులకు తెలియజేయాలని చెప్పారు.డీజే సిస్టమ్‌లు మండపాల్లో , ఊరేగింపుల్లో అనుమతించబడవాని చెప్పారు.మండపాల్లో జూదం, మత్తు పదార్థాల వినియోగం పూర్తిగా నిషిద్ధమని తెలిపారు. కమిటీ సభ్యులు దీనిపై బాధ్యత వహించాలన్నారు.మండపాల్లో సీసీటీవీలు ఏర్పాటు చేసి, 24/7 ఫుటేజ్ రికార్డ్ చేసి మానిటర్ చేయాలని పేర్కొన్నారు.సోషల్ మీడియా, వాట్సాప్ ద్వారా వచ్చే పుకార్లను నమ్మకూడదని, ఫార్వర్డ్ చేయకూడదని, పుకార్లు వచ్చినచోట వెంటనే పోలీసులకు తెలియజేయాలని చెప్పారు. వాట్సాప్ నంబర్ 7995095799, లేదా 100 / 112 కు కాల్ చేయాలని సూచించారు.బలవంతంగా డొనేషన్లు వసూలు చేయకూడదని, లక్కీ డిప్స్, లాటరీలు నిర్వహించకూడదని హెచ్చరించారు.ఒకటవ, రెండవ, మూడవ, నాలుగవ, ఐదవ పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో గల మూడు అడుగులు ఎత్తుకంటే తక్కువ ఉన్న విగ్రహాలు అన్నింటిని గోకుల్ పార్కు బీచ్ లో నిమజ్జనం చేయవలెనని అన్నారు. మూడు నుండి ఐదు అడుగులు ఎత్తుగల విగ్రహాలు అన్నింటిని నేవెల్ కోస్టల్ బ్యాటరీ జంక్షన్ వద్ద గల బీచ్ లో నిమజ్జనం చేయవలెనని తెలిపారు. ఐదు అడుగులు అంతకన్నా ఎక్కువ ఎత్తుగల విగ్రహాల అన్నింటిని జోడుగుళ్ళుపాలెం జంక్షన్ వద్ద లేదా సాగర్ నగర్ బీచ్ లో నిమజ్జనం చేయవలెనని పేర్కొన్నారు.ఎంవిపి, ద్వారక ఆరిలోవ, పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను జోడుగుళ్ళుపాలెం జంక్షన్ వద్ద లేదా సాగర్ నగర్ జంక్షన్ వద్ద గల బీచ్ లో నిమజ్జనం చేయవలెనని అన్నారు. పీఎం పాలెం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను ఐటి సేజ్ జంక్షన్ లో గల బీచ్ నందు నిమజ్జనం చేయవలెనని వెల్లడించారు. భీమిలి, ఆనందపురం, పద్మనాభం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను, విజియనగరం జిల్లా నుండి వచ్చు విగ్రహాలను వారికి అందుబాటులో గల భీమిలి బీచ్ నందు గాని, మంగమారి పేట బీచ్ నందు గాని, అన్నవరం బీచ్ నందు గాని, గోస్తని నది నందు గాని నిమజ్జనం చేయవలెనని సూచించారు.ఎయిర్పోర్ట్ న్యూపోర్ట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను వారికి అందుబాటులో గల యారాడ బీచ్ నందు గాని, అప్పికొండ బీచ్ నందు గాని, నిమజ్జనం చేయవలెనని అన్నారు. మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను వారికి అందుబాటులో గల యారాడ బీచ్ నందుగాని, అప్పికొండ బీచ్ నందు గాని లేదా ఏటికొప్పాక నదిలో గాని నిమజ్జనం చేయవలెనని తెలిపారు. దువ్వాడ, స్టీల్ ప్లాంట్ పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను అప్పికొండ బీచ్ నందు నిమజ్జనం చేయవలెనన్నారు.గాజువాక పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను వారికి అందుబాటులో గల అప్పికొండ బీచ్ నందు గాని లేదా ఏటికొప్పాక (అనకాపల్లి జిల్లా) నదిలో గాని నిమజ్జనం చేయవలెనని చెప్పారు. పెందుర్తి, గోపాలపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో గల అన్ని విగ్రహాలను వారికి అందుబాటులో గల పెందుర్తి ఏరియాలో ఉన్నటువంటి పినగాడి చెరువులో గాని, శివాలయం చెరువు లో(సరిపల్లి) గాని, పెందుర్తి చెరువులో గాని నిమజ్జనం చేయవలెనని పేర్కొన్నారు.పై నిబంధనలన్ని పాటించి, దుర్గాదేవి అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమాల్ని సక్రమంగా నిర్వహించుకొని, పోలీసు వారికి సహకరించాలని కోరారు.

### నేడు 3, 4 జోన్లులో

## తాగునీటికి అంతరాయం

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ : మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ దొండపర్తి 33/11 కెవి, టి .ఎస్ .ఆర్ సబ్ స్టేషన్ నిర్వహణ కారణంగా నేడు అనగా సెప్టెంబర్ 20, 2025 న శనివారం ఉదయం గం. 6:30 నుండి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అందువలన జోన్ 3, 4 పరిధిలో పలు ప్రాంతాలకు తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని జీవీఎంసీ మంచినీటి సరఫరా నిర్వహణ విభాగం కార్యనిర్వాహక ఇంజనీరు మురళీకృష్ణ పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.జోన్-3 పరిధిలో గల వార్డు 19 లోని లాసన్స్ బే కాలనీ,, పెద్ద జాలారిపేట. వార్డు 21 లో చిన్న వాల్తేరు, పెద్ద వాల్తేరు. వార్డు 22 లోని పిఠాపురం కాలనీ, పీతలవానిపాలెం, శివాజీ పాలెం. వార్డు 23 లో కె.ఆర్.ఎం. కాలనీ, మద్దిలపాలెం, చైతన్య నగర్, కృష్ణ కాలేజీ రోడ్డు, వార్డు 25 లోని సీతమ్మ పేట ఏరియాస్, వార్డు 27 లోని శ్రీనగర్, ద్వారకా నగర్, రామాటాకిష్ తదితర ప్రాంతాలు, జోన్-4 పరిధిలో గల వార్డు 28 లోని రామ్ నగర్, నెహ్రూనగర్, పితాని దెబ్బ, భానోజి నగర్, వార్డు 29 లోని ప్రకాష్ రావు పేట, వెంకటేశ్వరనగర్, కృష్ణ నగర్. వార్డు 30 లోని జలారిపేట, సాలిపేట, తాడివీధి, కుమ్మర వీధి, కోడిపందాల వీధి. వార్డు 31 లోని గొల్లల పాలెం, డాబాగార్డెన్స్ ఎస్.బి.ఐ. కాలనీ, జగదాంబ జంక్షన్ రోడ్, కనకల దిబ్బ తదితర ప్రాంతాలలో తాగునీటికి అంతరాయం ఏర్పడుతుందని తెలిపారు. కావున ప్రజలకు త్రాగునీటికి కలుగు అసౌకర్యానికి చింతిస్తూ మంచినీటి సరఫరా విభాగము, జి.వి.ఎం.సి. వారికి నగర ప్రజలు సహకరించవలసినదిగా కమీషనరు వారి తరపున కోరుచున్నామని ,అత్యవసరం అయిన ప్రదేశములలో, నీటి ట్యాంకర్లు ద్వారా నీటిసరఫరా చేయడం జరుగుతుందని, సెప్టెంబర్ 21 ఆదివారం నుండి యధాతదంగా నీటిసరఫరా జరుగుతుందని కార్యనిర్వాహకి ఇంజనీరు తెలియజేశారు.

## అవంతి కాలేజీ పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రెషర్స్ డే






**తగరపువలస సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకోవాలి.పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రెషర్స్ డే వేడుకలు సందర్భంగా అవంతి ఇంజనీరింగ్ కళాశాలలో ఉప్పొంగిన ఉత్సాహం, తగరపువలస అవంతి ఇంజనీరింగ్ కాలేజీలో పాలిటెక్నిక్ విద్యార్థులు ప్రెషర్స్ డే వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా అవంతి కళాశాలల చైర్మన్, మాజీ మంత్రివర్యులు ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి టెక్నికల్ స్కిల్స్, సాఫ్ట్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్, ప్రాక్టికల్ నాలెడ్జ్ పై దృష్టి పెట్టాలని, చెడు వ్యసనాలకు దూరంగా, మంచి భవిష్యత్తును ఏర్పాటు చేసుకొని ఎంతో మందికి ఆదర్శంగా ఉండాలని అలాగే కష్టపడేతత్వం ఉండాలని అభిప్రాయ పడ్డారు. మరో అతిథిగా డాక్టర్ సిహెచ్. మురళీకృష్ణ ప్రిన్సిపాల్, అవంతి పాలిటెక్నిక్ కాలేజ్ ఫర్ ఉమెన్, భీమునిపట్నం, విశాఖపట్నం. మాట్లాడుతూ పాలిటెక్నిక్ స్టూడెంట్స్ కి చాలా ఎక్కువ ఉద్యోగావాకాశములు కలిగి ఉన్నాయి. ప్రస్తుతం ప్రపంచంతో పోటీ పడి నైపుణ్యం సాధించే విధంగా కోర్సులు నేర్చుకోవాలి. మీరు చదువుతోపాటు విలువలు కూడా నేర్చుకోవాలి ఇప్పుడే సమాజంలో మీకు మంచి గౌరవం కలుగుతుందని కొనియాడారు. విద్యార్థులను ఉద్దేశించి కృషి, పట్టుదల ఉంటే ఉన్నత శిఖరాలను అందుకోగలమని, అలాగే ప్రతి విద్యార్థి ఒక లక్ష్యం ఏర్పాటు చేసుకొని భవిష్యత్తును నిర్మించుకోవాలని సూచించారు. ప్రత్యేక అతిథిగా వి. రవికుమార్, సర్కిల్ ఇన్స్పెక్టర్, ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ డిపార్ట్మెంట్, భోగాపురం, విజయనగరం మాట్లాడుతూ మంచి మంచి ఆలోచనలు కలిగి ఉండాలి. చెడు అలవాట్లకు బానిస కావొద్దు. మీకు మీరే మార్గదర్శకులు కావాలి, మీ జీవితం సన్మార్గంలో నడిచి, మంచి భవిష్యత్తును నిర్మించుకోవాలని హితవు పలికారు. మాదక ద్రవ్యాలు జోలికి మీ యువత వెళ్ళవద్దు, మీ జీవితాలకి బంగారు బాట వేసుకోని విజయ తీరాలను అందుకోవాలి. మీ తల్లిదండ్రులు పడే కష్టాన్ని మీరు గుర్తించాలి, వాళ్లకి సమాజంలో మంచి పేరు ప్రఖ్యాతలు మీరే తీసుకురావాలి అని అభిప్రాయు వ్యక్తం చేశారు. అవంతి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డా. బి. మురళీకృష్ణ మాట్లాడుతూ మీరు ఈ వయసులో కష్టపడి చదవకపోతే జీవితాంతం ఇబ్బందులు పడవలసి వస్తుంది. పేదరికంగా పుట్టడం తప్పు కాదు పేదరికంగా చనిపోవడం అనేది తప్పు. మాజీ రాష్ట్రపతి డాక్టర్ అబ్దుల్ కలాం కూడా చిన్నప్పట్నుంచి ఎన్నో కష్టాలు పడి, ఉన్నత చదువులు చదివి మనందరికీ మార్గదర్శకులుగా నిలిచారు. ప్రతి ఒక్కరు పుట్టుకతోనే గొప్పవారు కాదు, ఎన్నో ఓటములను ఎదుర్కొని, కష్టపడి విజయాలు సాధించారు. మీరు కూడా బాగా కష్టపడి చదువుకొని మీరే పదిమందికి ఉద్యోగాలు ఇచ్చే స్థాయికి ఎదగాలని నా అభిప్రాయం. మీరు టీమ్ బిల్డింగ్ స్కిల్స్, లీడర్షిప్ స్కిల్స్, కమ్యూనికేషన్ స్కిల్స్ తో పాటు మీరు చదువుకున్న సంస్థలో ఉన్నత స్థానాన్ని సంపాదించాలని నా అభిప్రాయం. అవంతి కళాశాల డైరెక్టర్ డా. ఏ. చంద్రశేఖర్ మాట్లాడుతూ మన అవంతి కళాశాలలో జాయిన్ అయిన ప్రతీ విద్యార్థి ఉద్యోగమైనా సాధించాలి లేదా ఉన్నత చదువులైనా చదువుకోవాలి అదే మా దృక్పథం, మీరందరూ బాగా కష్టపడి, మంచి నైపుణ్యత సాధించే విధంగా చదువుకోవాలని అలాగే మీరు కష్టపడి, మంచిగా చదువుకొని ఉజ్వల భవిష్యత్తును కలిగి ఉండాలని, కొత్త కొత్త అలోచనలు కలిగి నూతన ప్రాజెక్టులు తయారు చేసే విధంగా మీ భవిష్యత్తును నిర్మించుకోవాలని కోరారు. ఈ కార్యక్రమములో విద్యార్థులు చేసిన నృత్యాలను, కేరింతలును చూసి సంతోషం వ్యక్తం చేసారు. విద్యార్థులుకు వివిధ రకాలైన ఆటల పోటీలు నిర్వహించినారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహుమతులను, షీల్డులను, ప్రశంసా పత్రాలను అందచేశారు ఈ కార్యక్రమములో ఇంచార్జ్ ప్రిన్సిపాల్ బి. జగదీశ్వర్రావు , విభాగాధిపతి శేష అమిటి , అధ్యాపకులు, భోదన మరియు బోధనేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సుకు పక్కా ఏర్పాట్లు



## జిల్లా అధికారులతో కలెక్టర్ హరేంధిర ప్రసాద్ సమీక్ష

**విశాఖ సిటీ, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్ :** విశాఖపట్టణం వేదికగా ఈ నెల 22, 23వ తేదీల్లో జరగనున్న 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సుకు పక్కా ఏర్పాట్లు చేయాలని అధికారులను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేంధిర ప్రసాద్ ఆదేశించారు. కలెక్టరేట్ మీటింగు హాలులో అధికారులతో సమీక్ష జరిపారు. జిల్లా అధికారులకు కలక్టర్ పలు అంశాలపై దిశానిర్దేశం చేశారు. వికసిత్ భారత్, సివిల్ సర్వీస్, డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్ పేరిట రెండు రోజుల పాటు స్థానిక నోవాటెల్ హోటల్లో నిర్వహించే ఈ సదస్సులో ఆరు ప్లీనరీ, ఆరు బ్రేక్ అవుట్ సెషన్లు జరగనున్నాయని తెలిపారు. దేశం నలుమూలల నుంచి వెయ్యి మంది వరకు అతిథులు, ఐటీ రంగ నిపుణులు, ఏపీ సీఎంతో పాటు కేంద్ర, రాష్ట్రాల ఐటీ శాఖ మంత్రులు భాగస్వామ్యం అవున్నట్లు చెప్పారు. సంబంధిత ఏర్పాట్లు ముందుగానే ఒకటికి రెండుసార్లు చెక్ చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. సదస్సు నేపథ్యంలో జిల్లాలోని వివిధ విభాగాల అధికారులతో కూడిన 13 ప్రధాన కమిటీలు, మరొక 10 ఉప కమిటీలు వేయగా ఆయా కమిటీలు నిర్వర్తించాల్సిన బాధ్యతలను గుర్తు చేశారు. అధికారులు, ప్రయివేటు ఏజెన్సీలు సమన్వయంతో పని చేయాలని, సదస్సును విజయవంతం చేయడానికి అవిశ్రాంతంగా కృషి చెయ్యాలని నిర్దేశించారు. ఆర్గనైజింగ్ కమిటీకి జిల్లా జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్ నేతృత్వం వహిస్తున్నారని, భద్రతా కమిటీకి పోలీస్ కమిషనర్ శంఖబ్రత బాగ్చీ నేతృత్వం వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ ప్రతినిధులు కూడా కమిటీల్లో ఉంటారని, వారితో సమన్వయం చేసుకోవాలని సూచించారు. నగర సుందరీకరణకు ప్రాధాన్యత ఇవ్వాలని, శానిటేషన్ చర్యలు చేపట్టాలని, సదస్సుకు సంబంధించిన హోర్డింగులు విరివిగా పెట్టాలన్నారు. ఎయిర్ పోర్టు, రైల్వే స్టేషన్, పబ్లిక్ ప్లేసుల్లో హోర్డింగ్లు, ఫ్లెక్సీలు ఉంచి సదస్సుకు విస్తృత ప్రచారం కల్పించాలన్నారు. విమానాశ్రయం, రైల్వే స్టేషన్, హోటళ్ల వద్ద ప్రత్యేక హెల్ప్ డెస్కులు ఏర్పాటు చేయాలని, వైద్య బృందాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. పబ్లిక్ అడ్రస్ సిస్టం, ఫైర్ సేఫ్టీ, ఎలక్ట్రికల్ సేఫ్టీల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వైద్య బందాలు అందుబాటులో ఉండటంతో పాటు, ఆధునిక సదుపాయాలు కలిగిన అంబులెన్స్ ను వేదిక వద్ద అందుబాటులో ఉంచాలని చెప్పారు. నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని, పవర్ బ్యాకప్ పెట్టుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణలో, డిన్నర్ ఏర్పాట్లలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. లైజన్ ఆఫీసర్లు అప్రమత్తంగా ఉండాలని, లోపాలు తలెత్తకుండా జాగ్రత్త వహించాలని కలెక్టర్ సూచించారు. సమీక్షలో వీఎంఆర్డీఏ కమిషనర్ కె.ఎస్. విశ్వనాథన్, జాయింట్ కలెక్టర్ కె. మయూర్ అశోక్, జీవీఎంసీ కమిషనర్ కేతన్ గార్గ్, డీసీపీ అడ్మిన్ కృష్ణకాంత్ పాటిల్, డీఆర్వో భవానీ శంకర్, భీమిలి ఆర్డీవో సంగీత మాధుర్, పలువురు డిప్యూటీ కలెక్టర్లు, జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

# భరత్ నగర్ సచివాలయం పరిధిలో భారీ అక్రమ నిర్మాణం...?

**●తెర వెనక విలేఖరి లీలలు ● భారీ మొత్తంలో సొమ్ము వసూలు! ●జీవీఎంసీ ఆదాయానికి గండి..! ● ఏసీపీ చేతివాటం**



గాజువాక, సెప్టెంబర్19. గాజువాక జోన్ 86వ వార్డు భరత్ నగర్ సచివాలయం పరిధిలో పట్టణ ప్రణాళిక నిబంధనలకు తూట్లు పొడుస్తూ భారీ అక్రమ నిర్మాణం జోరుగా సాగుతున్నది . గాజువాక జోన్-6 భరత్ నగర్ సచివాలయం-1 (1086406)పరిధిలో ఎం వి వి బహుళ అంతస్తుల సమీపంలో క్రిస్టియన్ చర్చ్ వెనుక ఈ అక్రమ నిర్మాణం ఎటువంటి అనుమతులు లేకుండా నిర్మాణ దారుడు సుమారు 2000 గజాలల్లో భారీ నిర్మాణం చేసేసాడు. పట్టణ ప్రణాళిక అనుమతులు లేకుండా, జీవీఎంసీ ఆదాయానికి గండి కొట్టి చేపట్టిన నిర్మాణానికి సచివాలయం ప్లానింగ్ సెక్రటరీలు పూర్తి సహకారం అందించినట్లు తెలిసింది. ఈ నిర్మాణం వెనుక ఒక విలేకరి చక్రం తిప్పుతున్నాడని తెలియ వచ్చింది. నిర్మాణదారుడు నుంచి పెద్ద మొత్తంలో సొమ్ములు వసూలు చేసినట్లు సమాచారం. ఎవరైనా వస్తే తాను మేనేజ్ చేస్తానని అధికారులైన లేక విలేకరులైన తాను చెప్పిందే వేదమని సదరు విలేకరి లీలలు వివరించడం విశేషం . పేద వాడు 10అడుగుల స్థలంలో ఇల్లు కట్టుకుంటే గెద్దలా వాలిపోయే పట్టణ ప్రణాళిక అధికారులు ఇంత పెద్ద నిర్మాణం జరిగినా అటుగా చూడకపోవడం వెనుక భారీ ఎత్తున సొమ్ములు చేతులు మారినట్లు ప్రచారం జరుగుతున్నాది. దీనిలో టీపీఓ,ఏసీపీ చేతివాటం ప్రదర్శించినట్లు గుసగుసలు వినబడుతున్నాయి. ఈ అక్రమ నిర్మాణంపై ఏసీపీ వెంకటరావు చర్యలు తీసుకోకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఏసీపీ మౌనం వెనుక ఎవరు ఉన్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. గాజువాకలో ఈ భారీ అక్రమ నిర్మాణం విషయం పట్టణ ముఖ్య ప్రణాళిక అధికారికి తెలిసిందా, తెలిస్తే చోద్యం చూస్తున్నారా అని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. ఈ విషయమై సంబంధిత ప్లానింగ్ సెక్రటరీలను అడగగా తమ పరిధి కాదని,తమకు సంబంధం లేదని ఏదైనా ఉంటే ఏసీపీ తో మాట్లాడుకోండి అని సమాధానం చెప్పడం కొస మెరుపు. వార్డులో ఇంత జరుగుతున్నా కార్పొరేటర్ పట్టించుకోకపోవడం పట్ల అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. టౌన్ ప్లానింగ్ అధికారులు తక్షణమే నిర్మాణం పై చర్యలు తీసుకోవాలని లేకపోతే ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని స్థానికులు చెబుతున్నారు.

# “ స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్



**భీమిలి సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్:** భీమునిపట్నం సామాజిక ఆరోగ్య కేంద్రం నందు, “ స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ “ కార్యక్రమం లో భాగంగా మెడికల్ క్యాంపు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం లో DCHS Drశంకర్ ప్రసాద్ , RDD (Ayush) Dr శ్రీనివాస్ రావు ముఖ్య అతిధులు గా ఫల్గొన్నారు.ఈ క్యాంపు లో 240 మంది కి వైద్యమ్ అందించి వున్నాము. ఇందులో సుమారు 150 మంది స్త్రీలు వున్నారు. వారి అందరికి బీపీ, షుగర్, పరీక్షలు అవసరం అయిన వారికీ నోటి, రొమ్ము, గర్భసయ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు నిర్వహించడం, గర్భిణీ స్త్రీ, బాలింతలు తీసుకో వలసిన ఆహారం గురించి తెలియచేయడం, కిశోర బాలికలకు ఆరోగ్య సూచనలు సలహాలు ఇవ్వడం, క్షయ వ్యాధి స్క్రీనింగ్ మొదలుగు కార్యక్రమములు నిర్వ హించడం జరిగింది. “ఆరోగ్యా కరమయిన మహిళలు బలమైన కుటుంబం “. ఏర్పడుతుంది అన్నారు.

# భీమిలిలో మహిళా ప్రత్యేక సెజ్

## -అసెంబ్లీలో ప్రభుత్వాన్ని కోరిన గంటా

విశాఖపట్నం, సెప్టెంబర్ 19, మేజర్ న్యూస్: గ్రామీణ మహిళలకు ఉపాధి కల్పించేలా భీమిలి నియోజకవర్గంలో మహిళ స్పెషల్ ఎకనామిక్ జోన్ (సెజ్) ఏర్పాటు చేయాలని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు ప్రభుత్వాన్ని కోరారు. శుక్రవారం అసెంబ్లీలో మాట్లాడుతూ 2014 - 19 లో టీడీపీ అధికారంలో ఉండగా ఆనందపురం మండలం గిడిజాల గ్రామంలో మహిళ సెజ్ కోసం 50 ఎకరాలను గుర్తించడం జరిగిందని, ఆ తర్వాత అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం ఆ భూమిలో జగనన్న కాలనీ నిర్మించిందని వివరించారు. మహిళ పారిశ్రామికవేత్తల అసోసియేషన్ (ఎ.ఎల్.ఇ.ఎ.పి.) తెలంగాణ రాష్ట్రంలోని గాజుల రామారం.. విజయవాడ సమీపంలోని సూరంపల్లి ప్రాంతాల్లో ఈ అసోసియేషన్ ఇప్పటికే ప్రత్యేక మహిళ పారిశ్రామికవాడలను నిర్వహిస్తోందని తెలిపారు. భీమిలి గ్రామీణ ప్రాంతంలో మహిళలు ఉదయాన్నే 6 గంటలకు నిద్ర లేచి కనీస వేతనాల కంటే తక్కువగా రూ. 10 వేల నుంచి రూ. 12 వేల జీతం కోసం సుదూర ప్రాంతాలకు వెళున్నారన్నారు. విశాఖ నుంచి అత్యధికంగా మహిళ పారిశ్రామికవేత్తలు ఉన్నారని.. మహిళ భద్రతలో దేశంలోనే విశాఖ ప్రధమ స్థానంలో ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రశంసించారని గుర్తు చేశారు. టెక్స్ టైల్, ఫ్యాషన్, జ్యువెలరీ, ఆరోగ్య రంగాల్లో మహిళలు విశేష ప్రతిభ కనబరుస్తున్నారని పేర్కొన్నారు. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న విశాఖలో ఐటీ, టూరిజం ప్రాజెక్టులు వస్తున్నప్పటికీ.. గ్రామీణ మహిళల ఉపాధి కోసం ప్రత్యేక మహిళ సెజ్ మంజూరు చేయాలన్నారు. ప్రస్తుతం సెజ్ లు మంజూరు చేయడం లేదని మంత్రి చెప్పారని.. మహిళ పారిశ్రామిక వాడ పేరుతోనో, వేరే పేరుతోనో ప్రాజెక్టు ఇవ్వాలని సూచించారు.

# దస్తావేజు లేఖర్ల నిరసన కార్యక్రమం



ఆనందపురం సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ : ఆనందపురం సబ్ రిజిస్ట్రేషన్ పరిధిలో దస్తావేజు లేఖర్లు నిరసన కార్యక్రమం మొదటిరోజు విజయవంతంగా నిర్వహించామని లేఖర్లు తెలిపారు.రిజిస్ట్రేషన్ శాఖలో ఇటీవల ప్రవేశపెట్టిన ఆధార్ ఓటిపి, స్థానిక సంస్థల డేటాబేస్ ఆధారంగా ఆస్తుల రిజిస్ట్రేషన్లు, అలాగే కార్డు ప్రైమ్ సాఫ్ట్వేర్ లోని సాంకేతిక లోపాల వలన దస్తావేజుల తయారీ ఆలస్యం అవుతుందని ఈ కారణంగా ప్రజలు విలువైన సమయాన్ని వృథా చేసుకోవాల్సి వస్తుందని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ఈ సమస్యల పరిష్కారానికై దస్తావేజు లేఖరులు రాష్ట్రవ్యాప్తంగా రెండు రోజులపాటు పెన్డౌన్ కార్యక్రమం చేపట్టారు. 19న మొదలైన ఈ ఆందోళన విజయవంతంగా సాగింది. 20వ తేదీన కూడా ఇదే విధంగా కొనసాగుతుందని తెలిపారు.ప్రభుత్వం కొత్త విధానాలను పునఃసమీక్షించి, సాంకేతిక లోపాలను తొలగించాలని డిమాండ్ చేస్తున్నారు. లేకపోతే తమ ఆందోళనను మరింత తీవ్రతరం చేస్తామని దస్తావేజు లేఖరులు ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# విశాఖపట్నం యువతీ యువకులకు ఉపాధి ఆధారిత కోర్సుల్లో ఉచిత శిక్షణ

**విశాఖ సిటీ, సెప్టెంబ□19, మేజర్ న్యూస్:** సౌత్ ఏషియా ఎల్పిజి కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో విశాఖపట్నం పరిధిలోని నిరుద్యోగ యువతి యువకులకు ఉపాధి ఆధారిత కోర్సుల్లో ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు ప్రకటించింది.మారిటైమ్ అండ్ షిప్ బిల్డింగ్ అనుబంధ ఇండస్ట్రీస్లో మానవ వనరుల శిక్షణ,సాంకేతిక అభివృద్ధి మరియు అకాడమిక్ సేవలకు సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఇన్ మారిటైమ్ %ఽ% షిప్బెల్డింగ్ సౌత్ ఏషియా ఎల్పిజి కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ కార్పొరేట్ సంస్థ అంకితమై ఉందన్నారు. సామాజిక బాధ్యత నిధుల సహకారంతో 24 సంవత్సరాల లోపు వయస్సు కలిగిన బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ విద్యార్థులకు అవకాశం కల్పిస్తున్నట్లు తెలిపారు. 2023, 2024, 2025 ఏడాదిలో బి.టెక్ మెకానికల్ ఇంజనీరింగ్ పూర్తిచేసి కనీసం 6.5 సీజీపీఎ తో ఉత్తీర్ణత సాధించి ఉండాలన్నారు. ఏ విధమైన బ్యాక్లాగ్లు లేకుండా, ఎటువంటి అకాడమిక్ గ్యాప్ లేకుండా ఉండరాదు. విశాఖపట్నం పరిధిలోని నిరుద్యోగ యువతి యువకులకు ప్రోడక్ట్ డిజైన్ ఇంజనీరింగ్ కోర్సులో 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఇచ్చి శిక్షణ అనంతరం ఉపాధి సహకారం ఇవ్వబడుతుందని సంస్థ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కలిగిన విశాఖపట్నం ప్రాంతాల్లోని తెల్ల రేషన్ కార్డు కలిగిన నిరుద్యోగ అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. దరఖాస్తు కొరకు విశాఖపట్నం సింధియా జంక్షన్లో

# రెండో రోజు బడ్డీలు తొలగించిన జీవీఎంసీ అధికారులు



**●సూర్య పత్రిక వార్తకు స్పందించిన జీవీఎంసీ అధికారులు ● రహదారిలో ఉన్న మద్యం దుకాణం బోర్డును తొలగించిన జీవీఎంసీ అధికారులు**

**మధురవాడ, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** మధురవాడ మిదిలాపురి ఉడాకాలనీ గురువారం నుండి పాదచారుల రహదారుల్లో బడ్డీలు తొలగింపు కార్యక్రమం జీవీఎంసీ అధికారులు నిర్వహిస్తున్నారు. గురువారం సూర్య దిన పత్రికలో చిరు వ్యాపారులు బడ్డీలు తొలగించిన అధికారులకు మద్యం దుకాణం బోర్డు కనపడలేదా? అనే శీర్షిక పై జీవీఎంసీ అధికారులు శు క్రవారం స్పందించి రహదారిలో ఏర్పాటు చేసిన బోర్డును తొలగించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ జోన్ 2 పట్టణ ప్రణాళిక విభాగ అధికారిని శ్రీ లక్ష్మి మాట్లాడుతూ గురువారం సూర్య దిన పత్రికలో వచ్చిన వార్తపై జోన్2 కమీషనర్ కే కనకమహాలక్ష్మి శుక్రవారం ఉదయం బడ్డీలు తొలగించిన ప్రాంతం పరిశీలించారు. అనంతరం మొత్తం రహదారులలో బడ్డీలు ఎటువంటి బోర్డులు ఉంచవద్దని అధికారులకు ఆదేశాలు ఇవ్వటంతో రెండో రోజు శుక్రవారం ఉదయం జీవీఎంసీ అధికారులు బడ్డీలు తొలగింపు నిర్వహించారు. ఈ తొలగింపు చర్యలు జోన్2 పట్టణ ప్రణాళిక విభాగ అధికారి శ్రీ లక్ష్మి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు. సచివాలయం పట్టణ ప్రణాళిక సిబ్బంది, జీవీఎంసీ సిబ్బంది పోలీసుల సహకారంతో నిర్వహిస్తున్నారు. కార్ షెడ్ జంక్షన్ నుండి రెవెన్యూ లే అవుట్ గాంధీ విగ్రహం వరకు ఈ తొలగింపు చర్యలు చేపడుతున్నట్లు పట్టణ ప్రణాళిక విభాగం అధికారి శ్రీ లక్ష్మి తెలిపారు.



# సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటును వ్యతిరేకిద్దాం



**బిబి. సిపిఐ నిరసన ప్రదర్శన**

**పెద గంట్యాడ ,సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ :** గంగవరం పోర్టు యాజమాన్యం పెదగంట్యాడ శివారులో సిమెంట్ ఫ్యాక్టరీ సిమెంట్ గ్రైండింగ్ యూనిట్ ) ఏర్పాటు ప్రక్రియ ను తక్షణమే నిలిపి వేయాలని భారత కమ్యూనిస్ట్ పార్టీ ( సిపిఐ) డిమాండ్ చేసింది . శుక్రవారం సిపిఐ ఆధ్వర్యం లో సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు ప్రతిపాదిత ప్రాంతంలో సిపిఐ శ్రేణులు నిరసన కార్యక్రమం చేపట్టారు . ఈ సందర్భంగా సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి కసి రెడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గంగవరం పోర్టు , విశాఖ స్టీల్ ప్లాంట్ వల్ల ఇప్పటికే పెద గంట్యాడ ,గంగవరం , గాజువాక ప్రాంతాలు కాలుష్య బారిన పడ్డాయని, కాలుష్య కారకమైన అదానీ అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటైతే ఈ ప్రాంతాలు పూర్తిగా కాలుష్యం తో నిండిపోతాయి అని అన్నారు. 20 ఎకరాల విస్తీర్ణం తో ఈ ఫ్యాక్టరీ ఏర్పాటవుతుందని , జీవీఎంసీ 7 వార్డుల ప్రజలు తీవ్రంగా అనారోగ్యానికి గురయ్యే అవకాశం ఉందని అన్నారు .తక్షణమే అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు నిర్ణయాన్ని విరమించుకోవాలని , లేని పక్షం లో ఆందోళనకు పూనుకోవలసి వస్తుందని హెచ్చరించారు . ఇంకా ఈ నిరసన కార్యక్రమం లో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యురాలు కె. వనజాక్షి , నాయకులు జి. ఆనంద్ , పల్లేటి పోలయ్య , కె. అచ్యుత రావు , పి. దుర్గా రావు , కె. పోతయ్య , గణేష్ , పిల్లా పద్మ తో పలువురు పాల్గొన్నారు

# 85వ వార్డులో “అనుమతులు లేని నిర్మాణాల” జాతర

**పెద్ద మొత్తంలో సొమ్ము వసూలు చేసిన జోన్ 6 టీపీఓ, ఏసీపీ లు.**



**గాజువాక,సెప్టెంబర్ 18 మేజర్ న్యూస్ :** జీవీఎంసీ 85వ వార్డులో అనుమతి లేని నిర్మాణాల జాతర కొనసాగుతున్నాది. అగనంపూడి కొండయ్య వలస 1086402 సచివాలయం పరిధిలో ప్రతీ వీధిలో అక్రమ నిర్మాణాలు దర్శనమిస్తున్నాయి. పట్టణ ప్రణాళిక నిబంధనలు తుంగలో తొక్కి అక్రమ నిర్మాణాలు చేపట్టిన నిర్మాణ దారులపై చర్యలు తీసుకోవలసిన ప్లానింగ్ సెక్రటరి నిర్మాణ దారులతో కుమ్మక్కయి అందిన కాడికి దోచుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి . ఫిర్యాదులు వచ్చిన పట్టించు కోకపోవడంపై విమర్శలు వినిపిస్తున్నాయి. జోన్-6 టౌన్ ప్లానింగ్ అధికారులు టీపీఓ వరప్రసాద్, ఏసీపీ వెంకటరావు లు అటుగా చూడకపోవడం వెనుక పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. భారీగా సొమ్ములు చేతులు మారినట్లు ప్రచారం సాగుతుంది. జీవీఎంసీ ఆదాయానికి గండి పడుతున్నా ఉన్నతాదికారులు పట్టించుకోకపోవడం పై పలు అనుమానాలు వ్యక్తంమవుతున్నాయి. జీవీఎంసీ కమీషనర్,



పట్టణ ముఖ్య ప్రణాళిక అధికారి అనధికార నిర్మాణాలపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

## జీవీఎం స్టార్ వీధి లో డ్రైనేజీ సమస్య
# పరిష్కరించిన డిప్యూటీ మేయర్




పెద గంట్యాడ, సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ గ్రేటర్ విశాఖ గాజువాక జోన్ గంగవరం గ్రామంలోని జీవీఎం స్టార్ వీధిలో డ్రైనేజీ సమస్య పరిష్కరించాలని ఉమ్మిడి రాజు,గరికిన అమ్మోరు డిప్యూటీ మేయర్ గోవింద్ రెడ్డిని అభ్యర్థిం చారు. ఆయన తక్షణమే స్పందించి డ్రైనేజీ సమస్యను పరిష్కరించారు. మహిళలు 64 వార్డు ప్రెసిడెంట్, విశాఖ జిల్లా మాజీ పార్లమెంటు అధికార ప్రతినిధి చోడి పిల్లి ముసలయ్య సహకారంతో సమస్య పరిష్కారం అయినం దుకు స్థానిక మహిళలు డిప్యూటీ మేయర్ కు కృతజ్ఞతలు తెలిపారు.ఒలిశెట్టి బంగార్రాజు, రాజు, చిన్న, దేవుడు కూటమి నాయకులు పాల్గొన్నారు.

# కురపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం



పద్మనాభం, సెప్టెంబర్ 19,మేజర్ న్యూస్ : పద్మనాభం మండలం పాండ్రంగి పంచాయతీ పరిధిలో కురపల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరాన్ని భారతీయ జనతా పార్టీ ఆంధ్రప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు.రోగికి సకాలంలో వైద్యం అందించి మంచి ఫలితాలు సాధించవచ్చని డాక్టర్ భార్గవ్ తెలిపారు.భారత ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ 76వ జన్మదినం సేవ కార్యక్రమంలో భాగంగా జరిగిన ఉచిత వైద్య శిబిరము పాల్గొన్న భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ వైద్య విభాగ కన్వీనర్ రూపాకుల రవికుమార్ మాట్లాడుతూ వైద్య శిబిరాలను ప్రజలందరూ వినియోగించుకోవాలని కోరారు.ఈ వైద్య శిబిరంలో రక్త పరీక్షలు, బీపీ పరీక్షలు, యూరిన్ టెస్ట్ లు, షుగర్ టెస్ట్ లు జనరల్ హెల్త్ చెకప్ లు నిర్వహించారు. అవసరమగు వారికి మందులు, సిరపులు ,ఆయింట్మెంట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మండల బిజెపి అధ్యక్షురాలు టీ నాగమణి డాక్టర్ శివప్రసాద్, డాక్టర్ సింధు, డాక్టర్ ప్రభు తేజ డాక్టర్ హిమజ, స్టాఫ్ నర్స్ మాధురి, ఫార్మసిస్టులు సోమేశ్, నరసింహారావు మరియు భారతీయ జనతా పార్టీ పద్మనాభం మండల నాయకులు ఉపాధ్యక్షులు పాలూరు కృష్ణారావు, మచ్చ సోమేశ్ ప్రధాన కార్యదర్శి సిరిపురపు వెంకట్రావు, మాజీ అధ్యక్షుడు రెడ్డిపల్లి శ్రీనివాస రావు, ఉపాధ్యక్షుడు హంస మహేష్, కార్యదర్శి మరగడ గౌరీ రెడ్డి, కళింగ పట్టపు అప్పన్న, గౌరీ అప్పారావు, గొర్ల శంకర్రావు , రాజయ్య, నీలం శెట్టి రాజు మొదలగు వారు పాల్గొన్నారు 160 పైగా వైద్య పరీక్షలు నిర్వహించారు.

## ఉపాధ్యాయ విద్యార్థుల సమస్యలను
# వెంటనే పరిష్కరించండి

**యుటిఎఫ్ హెచ్చరిక**

ఆనందపురం సెప్టెంబర్ 19 మేజర్ న్యూస్ ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవడం, ఉపాధ్యాయులు-విద్యార్థుల సమస్యలను పరిష్కరించు కోవడం కోసం యుటిఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా రణభేరి బైక్ జాతా కార్యక్రమాన్ని ప్రారంభించింది. ఈ విషయం పై యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి రెడ్డి మోహన్‌రావు, రాష్ట్ర కార్యదర్శి కిశోర్‌కుమార్ వివరాలు వెల్లడించారు.శు క్రవారం రాష్ట్రవ్యాప్తంగా ఐదు కేంద్రాల్లో రణభేరి ప్రచార జాత మొదలైంది. శ్రీకాకుళం జిల్లా పలాసలో బస్టాండ్ దగ్గర డప్పు మోగిస్తూ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు.ఆనందపురం కూడలిలో ప్రారంభమైన ప్రసార జాత ఆనందపురం హైస్కూల్ వెళ్లి అక్కడినుండి చంద్రంపాలెం వెళ్లారు.ఈ సందర్భంగా యుటిఎఫ్ రాష్ట్ర కోశాధికారి మాట్లాడుతూ, గత ప్రభుత్వం ప్రపంచ బ్యాంకు ఒప్పందంలో భాగంగా అమలు చేసిన సాల్ట్ పథకం పాఠశాల విద్యా వ్యవస్థను దెబ్బతీసిందని, అదే విధానాన్ని ప్రస్తుత ప్రభుత్వం కొనసాగించడం వల్ల విద్యార్థుల ప్రవేశాలు తగ్గుతున్నాయని విమర్శించారు. పాఠశాల సమయాన్ని యాప్ అప్‌లోడ్లతో వృథా చేస్తూ పిల్లలకు నాణ్యమైన విద్య అందకుండా చేస్తున్నారని ఆరోపించారు.